జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# ప్రతిక్రమణ



Telugu

జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# ప్రతిక్రమణ

మూల గుజరాతి సంకలనం - డా.నీరు బెహన్ అమీన్

తెలుగు అనువాదం - మహాత్మగణం

**ప్రకాశకులు** : అజీత్ సి.పటేల్
దాదా భగవాన్ విజ్ఞాన్ ఫౌండేషన్
1, వరుణ్ అపార్ట్‌మెంట్, 37,శ్రీమాలి సొసైటీ
నవరంగ్‌పురా పోలీస్ స్టేషన్ ఎదురుగా,
నవరంగ్‌పురా, అహ్మదాబాద్ - 380009
గుజరాత్, భారత్
**ఫోన్:** + 91 79 3500 2100

© Dada Bhagwan Foundation,
5, Mamta Park Society, B\h. Navgujarat College,
Usmanpura, Ahmedabad -380014, Gujarat, India.
**Email :** info@dadabhagwan.org
**Tel :** + 91 79 3500 2100

**All Rights Reserved. No part of this publication may be shared, copied, translated or reproduced in any form (including electronic storage or audio recording) without written permission from the holder of the copyright. This publication is licensed for your personal use only.**

**First Edition** : **August, 2024 (500 copies)**

**భావ మూల్యం** : 'పరమ వినయం', మరియు "నాకు ఎంతమాత్రం తెలియదు. అదే భావన

**Price** : **Rs. 80**

**ముద్రిక** : అంబా మల్టి ప్రింటింగ్
B−99, ఈల్కెట్రానిక్స్ GIDC
క−6, రోడ్డు సెక్టర్−25
గాంధీనగర్ - 382044
గుజరాత్, India
**ఫోన్:** +91 79 3500 2142

**ISBN/eISBN** : **978-93-91375-96-6**

**Printed in India**

# త్రిమంత్రం

(సర్వ విఘ్న నివారణ చేసే మంత్రం)





నమో అరిహంతాణం

నమో సిద్ధాణం

నమో ఆయరియాణం

నమో ఉవజ్ఝాయాణం

నమో లోయే సవ్వ సాహూణం

ఏసోపంచణమోక్కారో,

సవ్వాపావప్పణాసణో

మంగళా ణం చ సవ్వోసిం,

పడమం హవయీ మంగళం

ఓం నమో భగవతే వాసుదేవాయ

ఓం నమో శివాయ

జై సచ్చిదానంద





# దాదా భగవాన్ ఎవరు?

అది జూన్ 1958 లో ఒక సాయంత్రం సమయం సుమారు 6:00, ప్రదేశం రద్దీగా ఉన్న సూరత్ పట్టణ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫార్మ్ నం. 3.లో బెంచీ మీద కూర్చునివున్న శ్రీ అంబాలాల్ మూల్జీ భాయ్ పటేల్ అనే దేహమందిరంలో, ప్రకృతిపరంగా, అక్రమ రూపంలో, ఎన్నో జన్మలుగా వ్యక్తమయ్యేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్న 'దాదా భగవాన్' పూర్ణ రూపంలో ప్రకటితమయ్యారు, ఆధ్యాత్మిక అద్భుతంలా. ఒక గంట సమయంలోనే ఆయనకు విశ్వ దర్శనం అయింది. "నేనెవరు? భగవంతుడు ఎవరు? విశ్వాన్నంతా ఎవరు నడిపిస్తున్నారు? కర్మ అంటే ఏమిటి? ముక్తి అంటే ఏమిటి?" ఇలాంటి ప్రపంచంలో ఆధ్యాత్మిక ప్రశ్నలన్నిటికీ సమాధానం వచ్చింది.

ఆ విధంగా ఆయనకు కేవలం రెండు గంటలలోనే సిద్ధించిన అద్భుతమైన జ్ఞానాన్ని ఉపయోగించి, ఆయన ఎందరో ముముక్షువులకు ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించారు. దాన్ని ఆయన అక్రమ మార్గం అని అన్నారు. అక్రమ అంటే ఒక క్రమం లేని అర్థం. క్రమం అంటే ఒక మెట్టు పైన మరో మెట్టుని క్రమంగా ఎక్కుతూ వెళ్ళటం. అక్రమ మార్గమంటే షార్ట్‌కట్‌లో లిఫ్ట్ ద్వారా పైకి చేరుకోవటం.

ఆయన "దాదా భగవాన్ ఎవరు" అన్న రహస్యాన్ని స్వయంగా చెప్తూ, "మీ ముందు కనిపిస్తున్న ఈ ఆకారం దాదా భగవాన్ కాదు. ఈయన ఎ.ఎమ్.పటేల్. మేము ఒక జ్ఞానపురుషుడను, లోపల ప్రకటితమైనది దాదా భగవాన్. దాదా భగవాన్, 14 లోకాలకు నాధుడు. ఆయన మీలో కూడా ఉన్నాడు. అందరిలోనూ ఉన్నాడు. మీలో అవ్యక్త రూపంలో ఉన్నాడు, నాలో సంపూర్ణ రూపంలో వ్యక్తమై ఉన్నాడు. ఆ దాదా భగవాన్ గారికి నేను కూడా ప్రణామం చేస్తాను".

# విన్నపం

జ్ఞాని పురుషులు పూజ్య దాదాభగవాన్ శ్రీముఖం నుంచి వెలువడ్డ ఆధ్యాత్మిక, వ్యావహారిక జ్ఞానానికి సంబంధించిన వాణిని రికార్డ్ చేసి, దానిని సంకలన సంపాదకీయాలతో పుస్తక రూపంలో ప్రచురించటం జరుగుతుంది. వివిధ విషయాల మీద వెలువడిన అద్భుతమైన సారస్వత సంకలనాన్ని ఈ పుస్తకాలలో చూస్తారు. అవి కొత్తగా చేరిన పాఠకులకు కూడా ఒక వరంలా పనిచేస్తుంది.

ఈ అనువాదాలలో, స్వయంగా దాదాజీ వాణిలాగానే వినిపించే విధంగా ఉండేందుకు విశేష ప్రయత్నాలు జరిగాయి. ఈ కారణంగా కొన్ని సందర్భాలలో తెలుగు వ్యాకరణానికి భిన్నంగా ఉందనిపించవచ్చు. కానీ, దాని వెనుకనున్న లక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది.

ఈ పుస్తకంలో ఎన్నో చోట్ల నిఘంటువులలోని వాక్యాలు కాక, దాదాశ్రీ ఉపయోగించిన వ్యాక్యాలను ఎక్కువ స్పష్టత రావటం కోసం తీసుకుని రాయటం జరిగింది. అందువలన కొన్ని చోట్ల ఇంగ్లీషు పదాలనే దీనికి మూలమైన హిందీ పుస్తకంలో హిందీ పదాలలా రాయటం జరిగింది. అదే దాదాశ్రీ శ్రీముఖం నుంచి వెలువడిన గుజరాతీ మాటలనైతే యథాతథంగా ఇటాలిక్స్‌లో రాయటం జరిగింది. ఎందుకంటే, వాటికి సమానమైన, వాటి పూర్తి అర్థాన్నిచ్చే హిందీ పదాలు లేవు కనుక. కాకపోతే వాటికి దగ్గర్లో ఉన్న హిందీ పదాలను ఆ పుస్తకాలలో చివర్లో ఇచ్చారు.

ఒక జ్ఞాని వాక్యాలను హిందీలో అనువాదం చేయటానికి వారి వంతు ప్రయత్నం చేసామని చెప్తున్నారు. అదే ప్రయత్నం తెలుగులో కూడా జరిగింది. కాకపోతే దాదాశ్రీ అందించిన ఆత్మజ్ఞానాన్ని యథాతథంగా పొందాలంటే, దాన్ని గుజరాతీలో చదివితేనే  ఆ పని పూర్తిగా జరుగుతుంది. జ్ఞానపు లోతులలోకి వెళ్ళాలంటే, ఆ వాక్యాలలోని మర్మాన్ని పూర్తిగా అవగతం చేసుకోవాలంటే గుజరాతీ భాషను నేర్చుకోమని మేమివ్వగల సలహా.

అనువాదంలోని లోపాలకు మమ్మల్ని క్షమించవలసిందిగా ప్రార్థన.

# సమర్పణ

అతిక్రమణల అనంత తుంపరల
కర్మలతో తయారౌతుంది నిరంతర హారం
మోక్షమేమిటి ధర్మం కూడా నిరాధారమైనపుడు
ఏ మార్గదర్శకుడు నడిపిస్తాడు ఆ మార్గంలో

అక్రమ విజ్ఞాని దాదా రక్షకుడు
ఇచ్చాడు ఒక ప్రతిక్రమణ అనే ఆయుధాన్ని
మోక్షమార్గంలో నమ్మకమైన తోడు
మకుటంగా శోభిల్లుతుంది దాదా దర్బారు

'ప్రతిక్రమణ' సంక్షిప్తమైనది, క్రియాకారి
సమూలంగా పెరికివేస్తుంది అహంకారాన్ని
ప్రతిక్రమణ విజ్ఞానం ఇక్కడ సాకారమైంది
జగత్తుకి సమర్పణ, జయజయధ్వానాలు చేయండి.

**–డా.నీరూ బెహన్ అమీన్**

# సంపాదకీయం

మనస్ఫూర్తిగా మోక్షమార్గం వెళ్ళదలచుకున్నవారు, క్షణక్షణం ఇబ్బంది కలిగించే కషాయాలను అంతం చేసుకునేందుకు, ఆ మార్గం ముందుకు వెళ్ళేందుకు గురితప్పని సాధన ఏదైనా ఉండాలా వద్దా? స్థూలతమం నుంచి సూక్ష్మతమమైన ఎదురుదెబ్బలు తగలకుండా ఎలా నివారించుకోవాలి? మనకి కాని, మన వలన ఇతరులకు కాని బాధ కలిగినట్లయితే దాని నివారణకు ఏం చెయ్యాలి? కషాయాల బాంబుదాడిని అడ్డుకునే, లేక అవి తిరిగి రాకుండా చేసుకునే ఉపాయమేమిటి? ఎంతో ధర్మాన్ని అనుసరించాను, జప తప వ్రత ధ్యాన యోగాలను చేసాను, అయినా మనోవాక్కాయ కర్మల ద్వారా జరిగే దోషాలు నిలువవు ఎందుకని? అంతర్‌శాంతి ఎందుకు లభించదు? ఎప్పుడైనా తన దోషాలు తనకి కనిపిస్తే, ఆ తర్వాత అందుకు ఏం చెయ్యాలి? వాటిని ఎలా తొలగించాలి? మోక్షమార్గంలో ముందుకు సాగే, ప్రాపంచికంలో కూడా సుఖశాంతులు, మాలిన్యాలు తక్కువగా ఉంటూ, ప్రేమ భావంతో జీవితాన్ని సాగించేందుకు ఏదైనా పటిష్ఠమైన సాధనం ఉండాలి కదా? వీతరాగులు ధర్మసారంలో జగత్తుకి ఏం నేర్పారు? వాస్తవానికి ధర్మధ్యానం అంటే ఏమిటి? పాపపు జీవితం నుంచి వెనక్కి రావటానికి ఏమైనా కచ్చితమైన మార్గం ఉందా? ఒకవేళ ఉంటే కనపడదు ఎందుకని?

ధర్మశాస్త్రంలో చదవటానికి ఎంతో ఉంది. అయినా అది జీవితంలో ఆచరణలోకి ఎందుకు రాదు? సాధు, సంత, ఆచార్య, పురాణ పండితులు ఎన్నో ఉపదేశాలు ఇస్తారు. అయినా దాన్ని చరితార్థం చేసేందుకు వాటిలో ఏం లోపం ఉంటున్నది? ప్రతి మతంలోను, ప్రతి ఒక్క సాధు సంతుల ఉపదేశాలలో ఎన్నెన్ని క్రియలు ఉంటున్నాయి? ఎన్ని రకాల వ్రత జప తప నియమాలు ఉంటున్నాయి? అయినా సరైన ఫలితాలను ఎందుకు ఇవ్వటం లేదు? కషాయాలు తగ్గవెందుకు? దోషాల నివారణ ఎందుకు జరగదు? ఆసనం మీద కూర్చునే ఉపదేశకులకు ఆ బాధ్యత లేదా? రాసినవన్నీ, ద్వేష, వైర, భావ రహితంగా ఉండక, కరుణా భావంతో ఉంటాయి కదా? అయినా, వాటిని కడిగేందుకు ఉపాయం ఏమైనా ఉందా, లేదా? అజ్ఞాన దశ నుండి జ్ఞాన దశ, అంతిమ కేవళ జ్ఞాన స్వరూప దశ వరకు చేరుకునేందుకు జ్ఞానులు, తీర్థంకరులు, చేసిన

నిర్దేశాలేమిటి? ఋణానుబంధంలోని వ్యక్తులతో రాగ ద్వేషాల నుండి విముక్తి, వీతరాగత, ఎలా ప్రాప్తిస్తుంది?

మోక్షమార్గం వీరునిది. అది పిరికివాని పని కాదు. కానీ, వీరత్వాన్ని ఎక్కడ ఉపయోగించి త్వరగా మోక్షం వరకు చేరుకోవచ్చు? పిరికితనమని దేన్ని అంటారు? పాపాత్ముడు పుణ్యవంతుడు అవగలుగుతాడా? అది ఎలా?

ఆర్.డి.ఎక్స్. అగ్నిలో జీవితమంతా కాలిపోతోంది. దాన్ని ఎలా ఆర్పాలి? రాత్రింబవళ్ళు భార్య ప్రభావం, కొడుకులు, కూతుళ్ళ తాపం, డబ్బు సంపాదించే ఉత్పాదం, ఈ తాపాలన్నిటి నుంచి ఎలా ఉపశనం పొంది నావను గట్టుకి చేర్చవచ్చు?

గురు శిష్యుల మధ్య, గురుమాత శిష్యుల మధ్య, నిరంతరం కషాయాల వలలో చిక్కుకున్న ఉపదేశకులు వెనక్కి తిరిగి ఎలా వెళ్తారు? *అణ్‌హక్క్* సొమ్ము, *అణ్‌హక్క్* స్త్రీల వెనక మనోవాక్కాయకర్మల, లేక దృష్టితో దోషం ఏర్పడితే, అందుకు తిర్యంచ లేక, నరకగతికి తప్ప వేరే స్థానమేముంటుంది? వాటి నుంచి ముక్తులమెలా అవాలి? అందుకు సచేతనంగా ఉండాలంటే ఎలా ఉండగలం? ఇలాంటి ఎన్నో చిక్కుముడులతో కూడిన సనాతన ప్రశ్నలకు సమాధానమేమిటి?

ప్రతి ఒక్క మనిషి, తన జీవితకాలంలో అప్పుడప్పుడు సంయోగాల వత్తిడిలో, అటువంటి పరిస్థితులలో చిక్కుకుంటాడు. తప్పులు చేయగూడదు కాని, ప్రాపంచిక వ్యవహారాలలో జరిగే తప్పుల నుంచి తప్పించుకోలేకపోతాడు. అటువంటి పరిస్థితులలో మంచి మనసు కలవారు, అలా తప్పులు జరగకుండా కాపాడుకోవటానికి, జీవితాన్ని సాగించటానికి, ఒక మంచి మార్గం దొరకాలనే వ్యథలో ఉంటాడు. దానితో, సుఖశాంతులతో ప్రగతిని సాధించాలని, దాని కోసం ఇంతవరకు ఎన్నడూ లభించని ఆధ్యాత్మిక విజ్ఞానం ఏకైక, కచ్చితమైన ఆలోచన-ప్రతిక్రమణ-ప్రత్యాఖ్యానం అనే ఆయుధాన్ని తీర్థంకరులు, జ్ఞానులు జగత్తుకి అర్పణచేసారు. ఈ ఆయుధంతో వికాసం చెంది, దోషమనే రూపంలో ఉన్న విశాల వృక్షాన్ని సమూలంగా నిర్మూలించి, అనంత జీవ మోక్షలక్ష్మి ప్రాప్తిని పొందవచ్చు. అలాంటి ముక్తిని కలిగించే ప్రతిక్రమణ రూపంలోని విజ్ఞాన యదార్థరూపంతో, ఉన్నది ఉన్నట్లుగా అవతరించిన జ్ఞాని పురుష్ శ్రీ దాదా

భగవాన్, కేవలజ్ఞాన స్వరూపంలో చూసి చెప్పిన వాణి ద్వారా చేసారు. అదంతా ప్రస్తుత గ్రంథంలో సంకలనం చేయటం జరిగింది. ఇందులోని మాటలన్నీ, సుజ్ఞ పాఠకుల అత్యంత కళ్యాణార్థం ఉపయోగసిద్ధమౌతుంది.

జ్ఞాని పురుష్ వాణి, ద్రవ్య–క్షేత్ర–కాల–భావ భిన్న భిన్న నిమిత్తుల ఆధారంగా వెలువడివున్నాయి. ఆ వాణి సంకలనంలో చోటుచేసుకున్న లోపాలను క్షమించి, జ్ఞాని పురుష్ వాణి అంతరాశయాన్ని ప్రాప్తించుకోమని ఇదే నా అభ్యర్థన.

జ్ఞాని పురుష్ నుంచి వెలువడిన వాణి, నైమిత్తికంగా వారి ఎదుటికి వచ్చిన ముముక్షువులు, మహాత్ముల కోసం వెలువడింది. ఆ వాణి గ్రంథ రూపంలో సంకలనం జరిగినపుడు కొన్ని వ్యతిరేకంగా అనిపించవచ్చు. ఉదాహరణకు, ఒక ప్రశ్నకర్త ఉన్న అంతరంగిక దశకి సమాధానంగా జ్ఞాని పురుష్, 'ప్రతిక్రమణ జాగృతి, అతిక్రమణ డిశ్చార్జ్' అని చెప్పివుండవచ్చు. అటువంటి ప్రత్యుత్తరం ఇచ్చివుండవచ్చు. ఇక రెండవ వ్యక్తి, సూక్ష్మ జాగృతి వరకు చేరుకున్న మహాత్మునికి సూక్ష్మంలో చెప్పటం కోసం జ్ఞాని పురుష్ ఇలా వివరించవచ్చు, 'అతి క్రమణ డిశ్చార్జే, ప్రతిక్రమణా డిశ్చార్జే. డిశ్చార్జ్‌ని డిశ్చార్జ్‌తో డివైడ్ (భాగహారం) చెయ్యండి'. ఇలాంటి రెండు వివరణలు నైమిత్తికంగా యాదార్థాలే. కానీ సాపేక్షింగా విరుద్ధంగా కనిపిస్తాయి. ఈ విధంగా, ప్రశ్నకర్తల దశలలో తేడాలు ఉన్న కారణంగా ప్రత్యుత్తరాలలో విరుద్ధత కనిపిస్తుంది. కానీ, సైద్ధాంతికంగా వాటిలో విరుద్ధ భావాలేమీ కనపడవు. సుజ్ఞ పాఠకులకు జ్ఞానవాణి సూక్ష్మతను ఆత్మపరంగా అర్థం చేసుకోవటం కోసమే సాహజిక రూపంలో ఈ సూచనలివ్వటం జరిగింది.

**–డా. నీరూ బెహన్ అమీన్**

**జై సచ్చిదానంద**

# ప్రతిక్రమణ

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | పతిక్రమణ యధార్థ స్వరూపం | 1 |
| 2. | ప్రతి ధర్మంలోను ప్రతిక్రమణ తయారుచేయటం జరిగింది | 6 |
| 3. | కాదిది మహావీర్ చెప్పిన ప్రతిక్రమణ | 11 |
| 4. | అహెూ, అహెూ ఓ జాగృత దాదా | 16 |
| 5. | అక్రమ విజ్ఞాన విధానం | 20 |
| 6. | పువ్వులు మిగిలాయి, ముళ్ళు పోయాయి | 25 |
| 7. | వ్యాపారం శుద్ధిగా సాగుతుంది | 35 |
| 8. | ఋణానుబంధ సంకెళ్ళు 'ఇలా' తెగిపోతాయి | 38 |
| 9. | ఉదాసీనత, అభావం నుంచి ఉరి వరకు | 40 |
| 10. | జగడానికి ప్రతిగా.... | 44 |
| 11. | పురుషార్థం, ప్రాకృతిక దుర్గుణాలకు ప్రతిగా.... | 47 |
| 12. | వ్యసనాలు వదిలిపోతాయి, జ్ఞాని పద్ధతిలో | 50 |
| 13. | ఆర్త, రౌద్ర ధ్యానంతో విముక్తి | 52 |
| 14. | మాలిన్యాల గదిలో నుంచి తొలగించండి | 56 |
| 15. | భావ అహింసా మార్గంలో.... | 60 |
| 16. | దుఖానికి హేతువైన వైరం వసూలు.... | 63 |
| 17. | సంయమనం, మూలకారణం అభిప్రాయం కోసం | 65 |
| 18. | విషయాన్ని జయించినవాడు రాజులకు రాజు | 68 |
| 19. | అబద్ధం మొదలైనవి | 70 |
| 20. | మాట్లాడే సమయంలో జాగృతి.... | 71 |
| 21. | పాకృతిక దోషం ఈ విధంగా వదిలిపోతుంది... | 76 |
| 22. | తీసివేయండి, అంతిమ ఫైళ్ళను | 81 |
| 23. | మనసు రోదిస్తుంటే.... | 85 |
| 24. | జీవితాంతం మునిగిపోతూవుండేవారిని జ్ఞానం గట్టెక్కిస్తుంది | 88 |
| 25. | ప్రతిక్రమణ సైద్ధాంతిక అవగాహన | 102 |

## దాదా భగవాన్ నిర్వచించిన

# ప్రతిక్రమణ

### 1. ప్రతిక్రమణ యధార్థ స్వరూపం

**ప్రశ్నకర్త :** మనిషి ఈ జీవితంలో ముఖ్యంగా ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ :** మనసులో ఉన్నదాన్నే బయటకు పలకాలి, చేసే పనులు కూడా అలాగే ఉండాలి. మనం నోటితో ఏమైనా అనాలంటే, అందుకు మనసులో బాధకలిగినట్లయితే, అందుకు ప్రతిక్రమణ చేయాలి కాని, ఎవరికి చేయాలి ఆ ప్రతిక్రమణ? ఎవరి సాక్షిగా చేయాలి? అలాంటప్పుడు 'దాదా భగవాన్' సాక్షిగా ప్రతిక్రమణ చేయండి. ఇక్కడ కంటికి కనిపిస్తున్నది కాదు దాదా భగవాన్ అంటే. ఇక్కడున్నది భాదరణ పటేల్. ఎ.ఎమ్ పటేల్. లోపల పధ్నాలుగు భువనాల నాథుడు 'దాదా భగవాన్' సాక్షాత్కరించివున్నాడు. అందువలన ఆయన పేరుతోనే ప్రతిక్రమణ చేయండి– "హే దాదా భగవాన్! నా మనసు వికలమైవుంది. దాని వలన క్షమాపణ కోరుకుంటున్నాను. నన్ను క్షమించండి." నేను కూడా ఆయన పేరుతోనే ప్రతిక్రమణ చేస్తాను.

మంచి పనులు చేస్తే దాన్ని ధర్మం అంటారు, చెడ్డ పనులు చేస్తే దాన్ని అధర్మం అంటారు. ధర్మాధర్మాలను దాటివెళ్ళండి. దాన్ని ఆత్మధర్మం అంటారు. మంచి పనులు

చేస్తే క్రెడిట్ ఉత్పన్నమౌతుంది, ఆ క్రెడిట్‌ని భోగించటానికి మళ్ళీ వెళ్ళాల్సివస్తుంది. చెడు పనులు చేస్తే డెబిట్ ఉత్పన్నమౌతుంది, ఆ డెబిట్‌ని అనుభవించటానికీ వెళ్ళాల్సివస్తుంది. ఖాతాలో డెబిట్, క్రెడిట్ అనేవే లేకపోతే, అక్కడ ఆత్మ ప్రాప్తి జరుగుతుంది.

**ప్రశ్నకర్త :** ఈ ప్రపంచంలోకి వచ్చినందుకు కర్మ చేయాలి కదా? తెలిసో తెలియకో తప్పు పని జరిగిపోతే, ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ :** జరిగిపోతే దానికి ఉపాయం ఉంది కదా! ఎప్పుడైనా చెడు కర్మ జరిగితే, వెంటనే దాని గురించి పశ్చాత్తాపం వస్తుంది. నిజంగా హృదయపూర్వకంగా, సిన్సియారిటీతో పశ్చాత్తాపపడాలి. పశ్చాత్తాపపడినప్పటికీ మళ్ళీ అలాగే జరిగితే, దాని గురించి చితించ వద్దు. మళ్ళీ పశ్చాత్తాపపడాలి. దీని వెనుకనున్న విజ్ఞానం ఏమిటో మీకు అర్థం కాలేదు. అందుకే, పశ్చాత్తాప పడినా కూడా అది పోవటం లేదని అనిపిస్తుంది మీకు. ఎందుకు పోవటం లేదు అన్నది విజ్ఞానం. అందువలన మీరు పశ్చాత్తాపమే పడుతూనేవుండాలి. హృదయపూర్వకంగా పశ్చాత్తాపపడినవారి కర్మలన్నీ కడిగినట్లవుతుంది. ఎవరికైనా బాధకలిగితే మీరు పశ్చాత్తాపపడాల్సిందే.

**ప్రశ్నకర్త :** శారీరక ధర్మాన్ని నిర్వర్తిస్తే, దానికి కూడా ప్రాయశ్చిత్తం చేసుకోవాలా?

**దాదాశ్రీ :** అవశ్యం! 'నేను ఆత్మని' అన్న భావన ఎప్పటివరకు రాదో, అప్పటి వరకు ప్రాయశ్చిత్తం జరగకపోతే కర్మలు బాగా అంటుకుంటాయి. ప్రాయశ్చిత్తం చేసుకుంటే కర్మల ముడులు విడిపోతుంటాయి. లేకపోతే ఆ పాప ఫలితం చాల చెడ్డగా ఉంటుంది. మానవజన్మ కూడా పోతుంది. ఒకవేళ మనిషి జన్మ లభించినా, అందులో అన్ని రకాల అవరోధాలు కలుగుతుంటాయి. తినటానికి, తాగటానికి, మానమర్యాదలైతే కానరావు, ఎల్లప్పుడూ అవమానాలే. అందువలనే ఈ ప్రాయశ్చిత్తం, మరి ఇతర క్రియలన్నీ చేయవలసివుంటుంది. దీన్ని పరోక్ష భక్తి అంటారు. ఆత్మజ్ఞానం కలుగనంత వరకు, పరోక్ష భక్తి ఉండటం అవసరం.

మరి ఎవరి ముందు పశ్చాత్తాపం పడాలి? ఎవరిని సాక్షిగా చేయాలి అంటే, ఎవరినైతే నీవు నమ్ముతావో వారిని. కృష్ణ భగవానుని నమ్ముతావో లేక దాదా భగవాన్‌ని నమ్ముతావో. ఎవరిని నమ్మినా, వారి సాక్షిగా చేయాలి. లేదు, ఏ ఉపాయమూ లేదనేది ఈ ప్రపంచం ఉండనేవుండదు. ముందు ఉపాయమే జన్మిస్తుంది, ఆ తర్వాతనే రోగం ఉత్పన్నమౌతుంది.

ఈ ప్రపంచం ఎలా తయారైంది? అతిక్రమణతో. క్రమణంతో ఎవరికీ ఏ బాధా ఉండదు. మీరు హొటల్‌లో ఏమైనా తెప్పించుకుని తింటే, రెండు ప్లేట్లు మీ చేత్తో పగిలిపోతే, అప్పుడు మీరు దాని డబ్బులు చెల్లించే బయటకు పోతే, మీరు అతిక్రమణ చేసినట్లు కాదు. దానికి ప్రతిక్రమణ చేయవలసిన పని లేదు. కాని, ప్లేటు పగలగొట్టి, ఆ తర్వాత, మీ మనిషే పగలగొట్టాడు అన్నట్లయితే మాటామాటా పెరిగిపోతుంది. అతిక్రమణ చేసినట్లయితే ప్రతిక్రమణ చేయవలసివుంటుంది. అతిక్రమణ చేయకుండా ఉండరు కనుక దానికి ప్రతిక్రమణ చేయండి. మిగతా అంతా క్రమణయే కదా! సహజరూపంలో జరిగే మాటలు క్రమణ. అదేం పరవాలేదు. కానీ అతిక్రమణ జరగకుండా ఉండదు కాబట్టి దానికి ప్రతిక్రమణ చెయ్యండి.

**ప్రశ్నకర్త :** అతిక్రమణ జరిగిందని మనకి ఎలా తెలుస్తుంది?

**దాదాశ్రీ :** అది మీకూ తెలుస్తుంది, ఎదుటివారికి కూడా తెలుస్తుంది. అతని ముఖంలో దాని ప్రభావం కనిపిస్తుంది, మీ మీద కూడా ప్రభావం పడుతుంది కనుక మీకూ అర్థమౌతుంది. ఇద్దరి మీదా ప్రభావం పడుతుంది. అందువలన దానికి ప్రతిక్రమణ చేయవలసిందే.

అతిక్రమణ అంటే, క్రోధం, మానం, మాయ, లోభం– ఇవన్నీ అతిక్రమణలే అనబడతాయి. క్రోధం, మానం, మాయ, లోభం పోయేవిధంగా ప్రతిక్రమణ చేయాలి. అతిక్రమణ జరిగింది, ప్రతిక్రమణ చేసారు అంటే, క్రోధం,మానం, మాయ, లోభం పోతాయి. ఈ ప్రపంచం అతిక్రమణతోనే తయారౌతుంది, ప్రతిక్రమణతో నశిస్తుంది.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ అంటే ఏమిటి?

**దాదాశ్రీ :** ప్రతిక్రమణ అంటే, ఎదుటివారు మిమ్మల్ని అవమానపరిచి నట్లయితే, ఈ అవమానానికి అపరాధి ఎవరు అని అర్థం చేసుకోవాలి. దాన్ని చేసేవారు అపరాధులా లేక దాన్ని అనుభవించేవారు అపరాధులా అన్న డెసిషన్ ముందుగా తీసుకోవాలి. అదేమిటంటే, అవమానం చేసినవారెప్పుడూ అపరాధులు కారు. ఒక సెంట్ (శాతం) కూడా అపరాధులు కారు. వారు నిమిత్తులు. మీ కర్మోదయం కారణంగానే ఆ నిమిత్తులు ఎదురౌతారు. అంటే, అది మీ చెడు కర్మే. ఇక ఇప్పుడు ప్రతిక్రమణ ఎందుకు చెయ్యాలి అంటే, ఎదుటివారి మీద చెడు భావం కలిగితే, దానికి ప్రతిక్రమణ చేయాలి. ఒకవేళ మనసులో అతని మీద, అతను పనికిరానివాడు, లుచ్చా అనే భావన కలిగితే, ప్రతిక్రమణ చేయాలి. అటువంటి భావన కలుగకపోతే, అది అతని ఉపకారమే అని అనుకుంటే మాత్రం ప్రతిక్రమణ చేసే అవసరమే ఉండదు. ఇంకా ఏమైనా తిట్లు తిట్టినట్లయితే, అది మన ఖాతాలో లెక్కే, ఆ మనిషి కేవలం నిమిత్తుడు. జేబు కత్తిరిస్తే ఆ కత్తిరించినవాడు నిమిత్తుడు. ఆ లెక్క మనదే. వీళ్ళంతా నిమిత్తులనే అంటారు, వాళ్ళతోనే జగడం పెట్టుకుంటారు అందరూ!

వెనక్కి నడవటాన్ని అతిక్రమణ అంటారు. వెనక్కి వచ్చేస్తే దాన్ని ప్రతిక్రమణ అంటారు. జగడం ఉన్న చోట ప్రతిక్రమణ ఉండదు. ప్రతిక్రమణ ఉన్న చోట జగడం ఉండదు.

తగాదాలు ఉన్నచోట, ప్రతీక్రమన్ ఉండదు మరియు ప్రతీక్రమన్ ఉన్నచోట తగాదాలు ఉండవు.

కొడుకుని కొట్టే అధికారం లేదు, అర్థమయ్యేట్లు చెప్పే అధికారం ఉంది. అయినా కొడుకుని కొట్టినట్లయితే, ఆ తర్వాత ప్రతిక్రమణ చేయకపోతే, కర్మలన్నీ అంటుకుంటాయి కదా! ప్రతిక్రమణ జరగాలి కదా?

'నేను చందూభాయ్‌ని' ఇది అతిక్రమణ. అయినా వ్యవహారంలో దాన్ని లెట్ గో అనాలి. కానీ, మీ వలన ఎవరికైనా దు:ఖం కలుగుతుందా? కలుగదా, అయితే అతిక్రమణ జరగనట్లే. రోజు మొత్తం మీద మీ వలన ఎవరికైనా దు:ఖం కలిగితే, అది అతిక్రమణ అవుతుంది. దానికి ప్రతిక్రమణ చెయ్యి. ఇది వీతరాగుల సైన్స్.

అతిక్రమణ అధోగతిలోకి తీసుకెళ్తుంది, ప్రతిక్రమణ ఊర్ధ్వగతిలోకి తీసుకెళ్తుంది. పూర్తిగా మోక్షానికి వెళ్ళేంతవరకు ప్రతిక్రమణే హెల్ప్ చేస్తుంది.

ప్రతిక్రమణ చెయ్యవలసిన అవసరం ఎవరికి ఉండదు? అతిక్రమణ చేయనివారికి.

**ప్రశ్నకర్త :** వ్యవహారంలోకాని, వ్యాపారంలో కాని, లేక ఇతర ప్రవృత్తులలో ఏమైనా అన్యాయం జరిగితే, అలా జరగటం వలన మనసులో గ్లాని ఏర్పడితే, దాని వలన వ్యవహారం చెడిపోతుంటే, దానికి ఏం చెయ్యాలి? మనవలన ఏమైనా అన్యాయం జరిగితే దానికి ప్రాయశ్చిత్తం ఏమిటి?

**దాదాశ్రీ :** ప్రాయశ్చిత్తంలో ఆలోచన-ప్రతిక్రమణ-ప్రత్యాఖ్యానం ఉండాలి. ఎక్కడెక్కడైతే ఇతరులకు అన్యాయం చేసారో, అక్కడ ఆలోచన-ప్రతిక్రమణ ఉండాలి. మళ్ళీ అన్యాయం చేయను అని తీర్మానించుకోవాలి. మీరు నమ్మే భగవానుని, ఏ భగవానుని నమ్ముతారు మీరు?

**ప్రశ్నకర్త :** శివుని.

**దాదాశ్రీ :** ఆ. అయితే ఆ శివుని వద్ద, అక్కడ పశ్చాత్తాపపడండి. నా వలన ఈ వ్యక్తులకు చెడు జరిగింది అలా మరోసారి చేయను అని ఆలోచన చేసుకోవాలి. మీరు మళ్ళీ మళ్ళీ పశ్చాత్తాపపడుతుండాలి. తిరిగి అటువంటి తప్పే మళ్ళీ చేస్తే మళ్ళీ పశ్చాత్తాపపడాలి. అలా చేయగా చేయగా దోషం పోతుంది. మీరు అలా చేయకపోతే మళ్ళీ అన్యాయం జరుగుతుంది. జరిగిపోయిందంతా అది ఇప్పటికీ ప్రకృతి దోషమే. ఇది ప్రకృతి దోషం, అది, మీ పూర్వజన్మ దోషం. ఇది ఇప్పటి దోషం కాదు. ఈరోజు మీరు దాన్ని సరిచేయాలి. ఇప్పుడు జరుగుతున్నదంతా మీ పూర్వ దోషం. అది మిమ్మల్ని బాధించక వదలదు. అందుకే మళ్ళీమళ్ళీ ఆలోచన-ప్రతిక్రమణ-ప్రత్యాఖ్యానం చేస్తుండాలి.

**ప్రశ్నకర్త :** సహించి వూరుకోవలసివస్తుంది. దానికి మార్గమేమిటి?

**దాదాశ్రీ :** మీరు సహించివూరుకోవలసిందే. అనవసరంగా గొడవపెట్టుకో వద్దు. ఆ సహించటం కూడా సమతాపూర్వకంగా చేయాలి కాని, ఎదుటివారిని

మనసులో తిట్టుకుంటూ కాదు. సమతాపూర్వకంగా, బాబా నువ్వు నన్ను కర్మ నుండి విముక్తి కలిగించావు అని అనుకుంటూ. నా కర్మ ఏదైతేవుందే దాన్ని నేను అనుభవించేటట్లుగా చేసావు, నన్ను విముక్తుడిని చేసావు. అందువలన అది అతని ఉపాకరం అని అనుకోవాలి. ఊరకే ఏమీ సహించవలసిరాదు. అది కేవలం మీరు చేసిన దోష ఫలితమే.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ విషయంలో, ఇతరుల దోషం మనకి కనిపిస్తే, దానికీ ప్రతిక్రమణ చేయాలా?

**దాదాశ్రీ :** కేవలం ఇతరుల దోషాలకే కాదు, ప్రతి విషయంలోను, ఒకవేళ అబద్ధమాడినా, ఏదైనా తప్పు జరిగితే, ఏదైనా హింస జరిగితే, పంచ మహావ్రతాలలో ఏ వ్రతభంగమైనా, వాటన్నిటికీ ప్రతిక్రమణ చేయాలి.

## 2. ప్రతి ధర్మంలోను ప్రతిక్రమణ తయారుచేయటం జరిగింది

ఆలోచన, ప్రతిక్రమణ, ప్రత్యాఖ్యానాలు కాక, వేరే ఏ వ్యవహారమూ ధర్మం అవదని భగవానులు అన్నారు. కాని అది క్యాష్ అయితే, అరువు ఉండదు. ఎవరినైనా తిట్టినట్లయితే, ఇప్పుడు జరిగినదాన్ని దృష్టిలో పెట్టుకుని, ఎవరికి ఏం జరిగింది అన్నదాన్ని, తిరిగి ఆలోచన చేసుకుని, క్యాష్ ప్రతిక్రమణ, ప్రత్యాఖ్యానాలను చేయాలి. దాన్ని భగవాన్, వ్యవహారం, నిశ్చయం రెండూ అన్నారు. కాని దాన్ని ఎవరు చేయగలరు? సమకితులైన తర్వాతనే చేయగలరు. అప్పటివరకు చెయ్యాలనుకున్నా చేయలేరు. సమకితులవలేదు, అయినా ఎవరైనా నా దగ్గరి నుంచి ఆలోచన - ప్రతిక్రమణ - ప్రత్యాఖ్యానాలను నేర్చుకుని వెళ్తే పని జరిగిపోతుంది. క్లుప్తంగా నేర్చుకున్నా పరవాలేదు. సమకితం వారి ఎదురుగావచ్చి నిలబడుతుంది.

ఆలోచన-ప్రతిక్రమణ ఎవరికైతే నిజమైనదౌతుందో, వారికి ఆత్మప్రాప్తి జరగక మానదు.

**ప్రశ్నకర్త :** పశ్చాత్తాపపడటం ప్రతిక్రమణ, అలా మళ్ళీ చేయను అనటం ప్రత్యాఖ్యానమా?

**దాదాశ్రీ :** ఔను. పశ్చాత్తాపపడటం ప్రతిక్రమణ అనిపించుకుంటుంది, ఇక ప్రతిక్రమణ చేసాను, తిరిగి అటువంటి అతిక్రమణ జరగకుండా ఉండటానికి 'మళ్ళీ అలా చేయను' అనాలి. అది ప్రత్యాఖ్యానం అనబడుతుంది. మరోసారి అలా చేయను, అని ప్రామిస్ చేస్తున్నా, అని మనసులో నిశ్చయం చేసుకోవాలి. అయినా మళ్ళీ అలా జరిగితే ఒక పొర ఊడిపోయినట్లే. మళ్ళీ మరో పొర పుడుతుంది. కానీ అలజడి చెందవద్దు. మళ్ళీమళ్ళీ చేస్తూనేవుండాలి.

**ప్రశ్నకర్త :** ఆలోచన అంటే ఏమిటి?

**దాదాశ్రీ :** ఆ. ఆలోచన అంటే, మీరేమైనా తప్పు పని చేస్తే, మీ గురువులు ఎవరైనా ఉంటే లేదా ఎవరైనా జ్ఞాని ఉంటే, అతని ముందు ఒప్పుకోవటం. ఎలా జరిగిందో అలాగే చెప్పి ఒప్పుకోవటం.

అంటే మీరు ప్రతిక్రమణ ఎవరికి చేయాలి? అప్పుడు అనాలి, 'ఎంత అతిక్రమణ చేసానో, ఎంతైతే ఎదుటివారు స్వీకరించలేరో, లోకం నిందించే కర్మ ఏదైతో ఉందో, ఎదుటివారికి బాధ కలిగించేది అయినది అతిక్రమణ అనబడుతుంది. అలా జరిగినపుడు ప్రతిక్రమణ చేసే అవసరం ఉంటుంది.

కర్మని బంధించేది ఏమిటి? అది మీరు తెలుసుకోవాలి. మీ పేరేమిటి?

**ప్రశ్నకర్త :** చందూభాయ్.

**దాదాశ్రీ :** అదే, 'నేను చందూభాయ్‌ని' అనేదే కర్మ బంధాన్ని కలిగిస్తుంది. రాత్రిపూట నిద్రపోయినప్పుడు, రాత్రంతా కర్మ బంధం పడుతూనేవుంటుంది. 'నేను చందూభాయ్‌ని' అని అనుకుంటే, నిద్రోయినప్పుడు కూడా కర్మ బంధిస్తూనేవుంటుంది. అందుకు ఏమిటి కారణం? ఎందుకంటే అది ఆరోపిత భావం కనుక. అందువలన కర్మ కొనసాగుతుంటుంది. నిజానికి మీరు 'చందూభాయ్' కారు. మీరు ఎక్కడైతే లేరో అక్కడ, 'నేను' అన్నది ఆరోపించుకుంటున్నారు. కల్పిత భావం అది. ఇక మరి ఆ కర్మ నిరంతరం వర్తిస్తూనేవుంటుంది కదా! మీకు అర్థమౌతోందా? ఆ తర్వాత, నేను చందూభాయ్‌ని నేను ఈమెకు మామనౌతాను, ఇతనికి మామని ఔతాను,

ఈమెకి బాబాయిని, ఇవన్నీ ఆరోపించుకున్న భావాలు. దానివలన నిరంతరం కర్మబంధం పడుతూనేవుంటుంది. రాత్రి నిద్రపోతున్నప్పుడు కూడా కర్మ బంధిస్తూనేవుంటుంది. రాత్రిపూట కలిగే కర్మబంధానికి మీరేమీ చెయ్యలేరు కానీ, 'నేను చందూభాయ్‌ని' అనే అహంకారాన్ని మీరు నిర్మలం చేసినట్లయితే మీకు, కర్మ తక్కువ బంధిస్తుంది.

అహంకారాన్ని నిర్మలం చేసుకున్న తర్వాత కూడా క్రియలను ఆచరించవలసి వుంటుంది. ఎలాంటి క్రియలను చేయవలసివుంటుంది? మరుసటి రోజు మీ అబ్బాయి భార్య చేతిలో కప్పు, సాసరు పగిలినట్లయితే, మీరేమంటారు, నీకు బుద్ధి లేదా అని అంటారు. దానివలన ఆమెకి ఏ బాధయితే కలిగిందో, ఆ సమయంలో మీ మనసులో, 'నేను ఆమెకి బాధ కలిగించాను' అనే ఆలోచన రావాలి. అక్కడ ప్రతిక్రమణ జరగాలి. బాధ కలిగించారు అంటే అది అతిక్రమణ అనిపించుకుంటుంది. అతిక్రమణ జరిగినప్పుడు ప్రతిక్రమణ చేస్తే అది తొలగిపోతుంది. ఆ కర్మ తేలికైపోతుంది.

ఎవరికైనా ఏమైనా బాధ కలిగితే, అటువంటి కర్మాచరణ చేసుంటే, దాన్ని అతిక్రమణ అంటారు. అతిక్రమణ జరిగినపుడు దానికి ప్రతిక్రమణ చేయటం అవసరం. అది పన్నెండు నెలలకి ఒకసారి చేస్తారు, అలా కాదు. షూట్ ఆన్ సైట్ (తప్పు కనిపించగానే దాన్ని నాశనం చెయ్యి) జరగాలి. అప్పుడు ఆ బాధ కాస్త తక్కువౌతుంది. వీతరాగులు చెప్పిన ధర్మాన్ని అనుసరించి నడుచుకుంటే దు:ఖం పోతుంది, లేకపోతే దు:ఖం పోదు.

**ప్రశ్నకర్త :** అలాంటి ప్రతిక్రమణ ఎలా చెయ్యాలి?

**దాదాశ్రీ :** మీరు జ్ఞానప్రాప్తిని పొందినట్లయితే, మీకు అతని ఆత్మ గురించి అర్థమౌతుంది. కనుక ఆత్మని సంబోధించి ఇలా అనాలి, 'హే భగవాన్! నేను పశ్చాత్తాప పడుతున్నాను, క్షమాపణ కోరుకుంటున్నాను, ఇక నేను మరోసారి అలా చేయను' అంతే ప్రతిక్రమణ అంటే.

**ప్రశ్నకర్త :** దీనితో కడిగినట్లవుతుందా?

**దాదాశ్రీ :** ఆ. ఆ. తప్పకుండా. ప్రతిక్రమణ చేస్తే ఇక ఉండదు కదా! చాల పెద్ద కర్మయితే కాలిన తాడులా కనిపిస్తుంది కానీ, చెయ్యి వేయగానే నుసి అయిపోతుంది.

**ప్రశ్నకర్త :** పశ్చాత్తాపపడటం ఎలా చేయాలి? అందరికీ కనిపించే విధంగా చేయాలా లేక మనసులో చేయాలా?

**దాదాశ్రీ :** మనసులో. మనసులో దాదాజీని స్మరించుకుని, 'ఇది నా తప్పిదం. ఇక మళ్ళీ చేయను' అని అలా మనసులో గుర్తుచేసుకుని అనుకోవాలి. అలా చేయగా చేయగా దుఃఖం పోతుంది. ఆ తప్పు నశిస్తుంది. కానీ అలా చేయకపోతే మాత్రం తప్పులు పెరిగిపోతుంటాయి.

కేవలం ఈ మార్గంలోనే మీ తప్పులు మీకు కనిపిస్తుంటాయి, షూట్ అయిపోతుంటాయి, అలా చేయగా చేయగా తప్పులు చెరిగిపోతాయి.

**ప్రశ్నకర్త :** ఒక పక్క నుంచి పాపం చేస్తూ, రెండవ పక్క పశ్చాత్తాపపడుతుంటే, అలా సాగిపోతూనేవుంటుంది.

**దాదాశ్రీ :** అలా చేయవద్దు. పాపం చేసిన మనిషి పశ్చాత్తాప పడటమంటే అతను నకిలీ పశ్చాత్తాపం చెందలేడు. అతని పశ్చాత్తాపం నిజమైనదే అవుతుంది. పశ్చాత్తాపం నిజమైనదౌతుంది కనుక, ఉల్లి పొరలా ఒక్కో పొర తొలగి పోతుంటుంది. ఆ తర్వాత కూడా ఉల్లిపాయ పూర్తిగా ఉన్నట్లుగానే కనిపిస్తుంది. ఆ తర్వాత రెండవ పొర పోతుంది. పశ్చాత్తాపం ఎప్పుడూ వ్యర్థమైపోదు.

**ప్రశ్నకర్త :** కానీ, నిజంగా మనస్ఫూర్తిగా పశ్చాత్తాపపడాలి కదా?

**దాదాశ్రీ :** క్షమాపణ కోరుకునేవారు మనస్ఫూర్తిగానే క్షమాపణ కోరుకుంటారు. మనసులో నుంచి కోరుకోకపోయినా పర్వాలేదు నడిచిపోతుంది. అయినా సరే క్షమాపణ కోరుకోవచ్చు.

**ప్రశ్నకర్త :** అలాంటప్పుడు అదో అలవాటుగా మారుతుందా?

**దాదాశ్రీ :** అలవాటైతే అయింది కానీ, క్షమాపణయితే కోరుకోవాలి. క్షమాపణ కోరుకోకపోతే తప్పిదం అవుతుంది, అర్థం చేసుకో!!! క్షమాపణ అంటే అర్థం ఏమిటి? దాన్ని ప్రతిక్రమణ అంటారు. తప్పుని ఏమంటారు? అతిక్రమణ.

ఎవరైనా బ్రాంది తాగి, నేను క్షమాపణ కోరుకుంటున్నాను అని అంటే, క్షమాపణ కోరుకోమనే అంటాను నేను. క్షమాపణ కోరుకుంటూనేవుండు, తాగుతూనేవుండు. కాని మనసులో నిశ్చయించుకో, 'నేను దీన్ని వదిలేస్తాను' అని. మనస్ఫూర్తిగా నిశ్చయించుకోవాలి నేను వదిలేస్తాను అని. ఇక ఒక రోజు అంతమౌతుంది. నా ఈ విజ్ఞానం నూటికి నూరు శాతం జరుగుతుంది.

ఇది విజ్ఞానం!! మొలకెత్తకుండా ఉండదు. వెంటనే ఫలితాన్నిచ్చేది. 'దిస్ ఈజ్ ద క్యాష్ బ్యాంక్ ఆఫ్ డివైన్ సొల్యూషన్' ఇదే 'క్యాష్ బ్యాంకు' పది లక్షల సంవత్సరాలలో లేనే లేదు, రెండు గంటలలో మోక్షం తీసుకుని వెళ్ళిపో. ఇక్కడ నీవు కోరుకున్నది ఇవ్వటానికి నేను తయారుగా ఉన్నాను. నువ్వు అడిగి అడిగి అలిసిపోవాలి.

ఏ మనిషికైనా దొంగతనం చేసిన తర్వాత పశ్చాత్తాపం కలిగితే, ప్రకృతి అతన్ని వదిలిపెట్టేస్తుంది. పశ్చాత్తాపపడితే, భగవంతుని ఎదుట అది తప్పుగా భావించటం జరగదు. కానీ లోకంలో అతనికి ఎటువంటి దండన విధించినా, దాన్ని ఈ జన్మలో అనుభవించవలసి ఉంటుంది.

'ఇదంతా తప్పు. అలా చేసివుండగూడదు' అని అందరూ అంటారు. అదంతా పైపైనే అంటారు అలా. 'సుపర్‌ఫ్లువస్' గా అంటారు. 'హార్టిలీ' అనరు. కానీ వాళ్ళు 'హార్టిలీ' అన్నట్లయితే, ఆ తప్పు కాస్సేపట్లో నశించక మానదు. మీరు చేసింది ఎంత పెద్ద తప్పయినా కానీ, దానికి ప్రతిగా మీకు ఎంతో, 'హార్టిలీ' పశ్చాత్తాపం కలిగినట్లయితే, మళ్ళీ ఆ తప్పు జరగదు. ఒకవేళ మళ్ళీ జరిగినా ఏం కాదు కానీ, బాగా పశ్చాత్తాపపడుతూవుండండి.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ, పశ్చాత్తాపాలలో తేడా ఏమిటి?

**దాదాశ్రీ :** పశ్చాత్తాపం అస్పష్టరూపంలో ఉంటుంది. క్రిస్టియన్స్ ఆదివారం నాడు చర్చిలో పశ్చాత్తాపపడుతుంటారు. చేసిన పాపానికి అస్పష్టరూపంలో

పశ్చాత్తాపడతారు. ఇక ప్రతిక్రమణ ఎలాంటిదంటే, ఎవరైతే గుండుదెబ్బ తగిలించారో, ఎవరైతే అతిక్రమణ చేసారో, వారు ప్రతిక్రమణ చేస్తారు, తక్షణమే! షూట్ ఆన్ సైట్ దాన్ని కడిగివేస్తుంది!!

ఆలోచన–ప్రతిక్రమణ–ప్రత్యాఖ్యానం, ఇవి మహావీర్ భగవానుని సిద్ధాంత సారం, అక్రమ మార్గంలో జ్ఞాని పురుష్ సారం, ఈమాత్రం అర్థంచేసుకోండి. ఆజ్ఞయే ధర్మం, ఆజ్ఞయే తపం. కానీ మధ్యలో కలుగజేసుకోకుండా ఉండరు. అనాదిగా పెద్ద చెడు అలవాటు అయిందికదా.

## 3. కాదిది మహావీర్ చెప్పిన ప్రతిక్రమణ

**ప్రశ్నకర్త :** అనాది కాలం నుంచి ప్రతిక్రమణ చేస్తూవస్తున్నాం కాని, విముక్తి కలగటం లేదు.

**దాదాశ్రీ :** సరైన ప్రతిక్రమణ చేయలేదు. సరైన ప్రత్యాఖ్యానం, సరైన ప్రతిక్రమణ చేస్తే దానికి పరిష్కారం లభిస్తుంది. ప్రతిక్రమణ షూట్ ఆన్ సైట్ అవాలి. నేను మాట్లాడే మాట ఏమాత్రం తప్పుదా వచ్చినా, నా లోపల ప్రతిక్రమణ జరిగిపోవాలి. వెంటనే, ఆ క్షణంలోనే. ఇందులో అరువులుండవు. దీన్ని మరో రోజుకి వాయిదా వేయలేము.

ప్రతిక్రమణ అంటే పశ్చాత్తాపపడటం. మరి పశ్చాత్తాపం ఎవరికి చెప్తావు?

**ప్రశ్నకర్త :** పశ్చాత్తాపం చేయలేకపోతున్నాం. క్రియలే చేస్తున్నాం.

**దాదాశ్రీ :** ప్రతిక్రమణ అంటే తిరుగుముఖం పట్టటం. చేసిన పాపం, వచ్చిన క్రోధం పట్ల పశ్చాత్తాపపడటం. దాన్ని ప్రతిక్రమణ అంటారు.

ప్రతిక్రమణ దేన్ని అంటారంటే, చేసిన దోషాన్ని తగ్గించేదాన్ని. ఏం చేస్తే దోషం పెరుగుతుందో దాన్ని ప్రతిక్రమణ అని ఎలా అంటారు? భగవాన్ అలా అనలేదు. ఏ భాష అర్థమౌతుందో ఆ భాషలో ప్రతిక్రమణ చేయమని భగవాన్ అన్నారు. మీమీ భాషల్లో ప్రతిక్రమణ చేయండి. లేకపోతే మనుషులు ప్రతిక్రమణను అర్థమే చేసుకోరు.

ఇది మాగధీ భాషలో ఉంది. ఇక వీళ్ళు గుజరాతీ కూడా అర్థం చేసుకోరు, వాళ్ళు మాగధీలో ప్రతిక్రమణ చేసి లాభమేమిటి? సాధు–ఆచార్యులు కూడా అర్థం చేసుకోలేకపోయారు, వారిలోను దోషం తగ్గలేకపోయింది. అంటే ఇందులో అలాంటి పరిస్థితి ఏర్పడింది.

మాగధీ భాషలో కేవలం నవకార్ మంత్రాన్ని మాత్రమే చదవమని భగవాన్ చెప్పారు. అది కూడా అర్థం చేసుకుని చెప్పాలి. అంటే మాగధీలో చెప్పగలిగేది కేవలం నవకార్ మంత్రం ఒక్కటే. ఎందుకంటే, అవి భగవాన్ మాటలు కనుక. మిగిలిన ప్రతిక్రమణలో ముందుగా, ఈ ప్రతిక్రమణ నేను ఎందుకు చేస్తున్నాను అని దాని అర్థాన్ని తెలుసుకోవాలి! ఎవరికి? ఎవరైనా నన్ను అవమానపరచారు, లేదా నేను ఎవరినైనా అవమానపరచాను. దానికి నేను ప్రతిక్రమణ చేస్తున్నాను.

ప్రతిక్రమణ అంటే కషాయాలను అంతం చేయటం.

వీళ్ళంతా సంవత్సరంలో ఒకసారి ప్రతిక్రమణ చేస్తారు. అప్పుడు కొత్త బట్టలు వేసుకుని వెళ్తారు. ప్రతిక్రమణ అంటే ఏమైనా వివాహ మహోత్సవమా? ప్రతిక్రమణ చేయటం అంటే ఎక్కువ లోతుగా పశ్చాత్తాపపడటం. అక్కడ కొత్త బట్టలతో పనేమిటి? అక్కడ పెళ్ళేమీ జరగటం లేదు. పైగా రాయశీ, దేవశీలు (రాత్రిపూట జరిగే దోషాలకు పగలు ప్రతిక్రమణ, పగటిపూట జరిగే దోషాలకు రాత్రి ప్రతిక్రమణ). పొద్దున్న తిన్నది రాత్రికే గుర్తుండదు, అక్కడ మరి ప్రతిక్రమణ ఏం చేస్తారు?

వీతరాగ ధర్మమని దేన్ని అంటారు? ప్రతిరోజు ఐదైదు వందలసార్లు ప్రతిక్రమణ చేసినట్లయితే. జైన మతం అన్ని చోట్లా ఉంది కాని, వీతరాగ ధర్మం లేదు. పన్నెండు నెలలకోసారి ప్రతిక్రమణ చేస్తే, అతన్ని జైన్ అని ఎలా అంటారు? అయినా సంవత్సర ప్రతిక్రమణ చేస్తారు కదా అది తప్పేమీ కాదు.

నేను అలా అంటాను కాని, అనే ముందే ప్రతిక్రమణ చేస్తాను. మీరు అలా అనకండి. నేను ఎంత కఠోరంగా మాట్లాడుతానంటే, తప్పు ఎగిరిపోతుంది. అయినా నేను నిర్దోషిత్వాన్నే చూస్తాను. కానీ ప్రపంచానికి తెలియజేయాలి కదా. యదార్థం, నిజాన్నయితే అర్థమయ్యేటట్లు చెప్పాలి కదా!

ఆత్మజ్ఞానం మోక్షమార్గం. ఆత్మజ్ఞాన ప్రాప్తి తర్వాత చేసే ప్రతిక్రమణ మోక్షమార్గాన్ని ఇస్తుంది. ఆ తర్వాత అన్ని సాధనలను మోక్షమార్గమే ఇస్తుంది.

**ప్రశ్నకర్త :** అంటే ఆ ప్రతిక్రమణ వాళ్ళకి ఆత్మజ్ఞానం పొందటానికి కారణం ఔతుందా?

**దాదాశ్రీ :** లేదు. ఈ పాత ప్రతిక్రమణలు చేస్తారు, మళ్ళీ మోహం కారణంగా కొత్త అతిక్రమణలు వచ్చి చేరుతాయి. మోహం పోలేదు కదా? మోహం ఉంది కదా! దర్శనమోహం, అంటే పాత ప్రతిక్రమణలన్నీ చేసినట్లయితే అవి లయమైపోతాయి కాని కొత్తవి వచ్చేస్తాయి. ప్రతిక్రమణ చేసినప్పుడు పుణ్యబంధం ఏర్పడుతుంది.

ప్రపంచంలో ప్రతిక్రమణ చేస్తారు. జాగృతిలో ఉన్నవారు రాయశి, దేవశి రెండూ చేస్తారు కనుక అంతవరకు దోషాలు తగ్గిపోతాయి. కానీ దర్శనం మోహం కలిగించేదిగా ఉన్నంతవరకు, మోక్షం కలుగదు. దోషం ఉత్పన్నమౌతూనేవుంటుంది. ఎంత ప్రతిక్రమణ చేస్తే అంత దోషం పోతుంటుంది.

అంటే, ఈ కాలంలో ఇప్పుడు షూట్ ఆన్ సైట్ అనేది ఎక్కడుంది? కానీ, రోజంతా చేసిన తప్పులకు సాయంత్రం ప్రతిక్రమణ చెయ్యండి అనే మాట కూడా ఎక్కడికి పోయింది? వారంలో ఒకటో అరోసారి చేసేది కూడా ఎక్కడ పోయింది? పక్షానికోసారి చేసేది ఎక్కడ పోయింది? పన్నెండు నెలలకోసారి చేస్తారు. దాన్ని కూడా అర్థంచేసుకోరు. మంచి బట్టలు వేసుకుని తిరుగుతుంటారు. అంటే రియల్ ప్రతిక్రమణ అనేది లేదు. అందువలన దోషాలు పెరుగుతూపోయాయి. దోషాలను తగ్గించేదాన్ని ప్రతిక్రమణ అంటారు.

ఈ నీరూ బెహన్‌కి మీ మీద, 'ఇతను వచ్చాడు మనుషులు ఎక్కువయ్యారు' అని ఈ మాత్రం వ్యతిరేక భావన వచ్చినా, మీకు తెలియనివ్వదు. నవ్వు ముఖంతోనే ఉంటుంది. ఆ సమయంలో ప్రతిక్రమణ చేస్తుంది. వ్యతిరేక భావన కలిగిందంటే అది అతిక్రమణ చేసినట్లు అవుతుంది. ఆమె ప్రతిరోజు ఐదైదు వందలసార్లు ప్రతిక్రమణ చేస్తుంది.

చిన్నపాటి దోషాలు జరుగుతుంటాయి. అవి తెలియను కూడా తెలియవు.

**ప్రశ్నకర్త :** అది భావ ప్రతిక్రమణ, క్రియా ప్రతిక్రమణ అవలేదు కదా?

**దాదాశ్రీ :** లేదు. క్రియలో ప్రతిక్రమణే ఉండదు. ప్రతిక్రమణలో భావ ప్రతిక్రమణే అవసరం. అదే క్రియాకారి. క్రియా ప్రతిక్రమణ ఉండదు.

**ప్రశ్నకర్త :** ద్రవ్య ప్రతిక్రమణ, భావ ప్రతిక్రమణ అనేవి ఏమిటి కాస్త వివరించరూ?

**దాదాశ్రీ :** 'అలా జరిగివుండగూడదు' అనే భావాన్ని పెట్టుకోవటం భావ ప్రతిక్రమణ. ద్రవ్య ప్రతిక్రమణలో అయితే ప్రతి ఒక్క పదాన్ని పలకాల్సివుంటుంది. ఎన్ని పదాలైతే రాసివున్నాయో, వాటన్నిటినీ మీరు పలకవలసివుంటుంది. దాన్ని ద్రవ్య ప్రతిక్రమణ అంటారు.

ఈ ప్రతిక్రమణయితే, ఇక్కడేగనక భగవాన్ ఉన్నట్లయితే, వీళ్ళందరినీ జైల్లో వేసేవారే. అరె, అలా చేస్తారా? ప్రతిక్రమణ అంటే చేసిన తప్పుకి క్షమాపణ కోరుకోవటం, దాన్ని తుడిచివేయటం. మరక అంటుకుంటే దాన్ని కడిగి శుభ్రంచేయాలి. ఆ స్థలం ఎలా ఉంటే అలా శుభ్రం చేయాలి. అదే ప్రతిక్రమణ. ఈకాలంలో వట్టి మరకల గుడ్డలే కనిపిస్తాయి.

వీళ్ళు ఒక తప్పుకి కూడా ప్రతిక్రమణ చెయ్యరు కానీ వట్టి దోషాల భాండాగారం అయిపోయింది.

ఈ నీరూ బెహన్ ఉందికదా, ఆమె ఆచార వ్యవహారాలన్నీ ఎందుకు ఉన్నతమైన వైనాయి? ప్రతిరోజు ఐదైదు వందలసార్లు ప్రతిక్రమణ చేస్తుంది, లోపలలోపలే పన్నెండు పన్నెండు వందలసార్లు ప్రతిక్రమణ జరుగతుంటుంది అంటుంది. మరి వీళ్ళయితే ఒకటి కూడా చెయ్యరు.

ఎప్పుడూ చేస్తుంది ఒక ఆవరణ ఏర్పడుతుంది. ఆ ఆవరణతో తప్పిదాలు కప్పివేయబడతాయి. కనుక తప్పులు కనిపించవు. ఆ ఆవరణ విడిపోతే తప్పులు బయటకు కనిపిస్తాయి. ఆ ఆవరణ జ్ఞాని పురుష్ వలనే తొలగిపోతుంది. అంతేకాని

వాళ్ళంతటవాళ్ళు ఆవరణను తొలగించుకోలేరు. జ్ఞాని పురుష్ అన్ని ఆవరణలనూ ఫ్రాక్చర్ చేసి విరగకొట్టేస్తారు.

**ప్రశ్నకర్త :** ఏవిధంగా చేసిన ప్రతిక్రమణ శుద్ధమైనదని చెప్పవచ్చు? సరైన ప్రతిక్రమణ ఎలా చెయ్యాలి?

**దాదాశ్రీ :** సమకితమైన తర్వాతనే సరైన ప్రతిక్రమణ జరుగుతుంది. సమ్యకత్వం తర్వాత దృష్టిలో మార్పు వచ్చి, ఆత్మదృష్టి ఏర్పడిన తర్వాతనే సరైన ప్రతిక్రమణ జరుగుతుంది. కాని, అప్పటివరకు ప్రతిక్రమణ చేస్తుంటే, పశ్చాత్తాపపడుతుంటే, వాటితో అంతా తగ్గిపోతుంది. ఆత్మదృష్టి ఏర్పడకుండా, ఒకవేళ ప్రపంచంలోని మనుషులు తప్పులకు పశ్చాత్తాపపడి, ప్రతిక్రమణ చేస్తుంటే, దానివలన పాప బంధం తక్కువగా పడుతుంది. అర్థమైంది కదా? ప్రతిక్రమణ, పశ్చాత్తాపపడటం వలన కర్మ నాశనం జరుగుతుంది.

బట్టల మీద టీ మరక పడుతూనే దాన్ని వెంటనే కడిగివేయాలి. ఎందుకలా?

**ప్రశ్నకర్త :** మరక పోవటం కోసం.

**దాదాశ్రీ :** ఆదేవిధంగా లోపల మరకపడ్డప్పుడు వెంటనే కడిగేయాలి. వీళ్ళు వెంటనే కడిగివేస్తారు. ఏమైనా కషాయాలు ఉత్పన్నమైనట్లయితే, ఏమైనా వెంటనే కడిగివేసుకుంటారు, సఫాయీ జరుగుతుంది, చూడటానికీ సుందరంగా ఉంటుంది. మీరు పన్నెండు నెలలకోసారి చేస్తారు కదా, ఆ రోజు బట్టలన్నిటినీ ముంచివేస్తారా?

మన ప్రతిక్రమణ షూట్ ఆన్ సైట్ అనవచ్చు. అంటే, మీరు చేసేది ప్రతిక్రమణ కాదు అని అర్థం. ఎందుకంటే మీ బట్టలు ఏవీ ఉతుకుడుబడవు కానీ మావి అన్నీ ఉతకటం వలన శుభ్రమైవున్నాయి. ఉతికిన తర్వాత బట్టలు శుభ్రపడితేనే అది ప్రతిక్రమణ అనిపించుకుంటుంది.

ప్రతిరోజు ఒక్కో బట్టని శుభ్రం చేసుకోవాలి. అయితే జైన్ ఏం చేస్తాడు? పన్నెండు నెలలయిన తర్వాత, పన్నెండు నెలల బట్టలన్నిటినీ ఒకేసారి ఉతుకుతాడు. భగవాన్ దగ్గర అది నడవదు. వీళ్ళంతా పన్నెండు నెలలకోసారి బట్టలను మరగపెడతారు

కదా? వీళ్ళు ఒక్కోదాన్ని విడిగా ఉతకవలసివుంటుంది. ప్రతిరోజు ఐదైదు వందల బట్టలు (దోషాలు), రోజంతా ఉతుకుతూపోతే అప్పుడు పనిపూర్తవుతుంది.

దోషాలు ఎన్ని కనపడితే, అంత తగ్గుతుంటుంది. వీళ్ళకి రోజూ ఐదువందల దోషాలు కనిపిస్తాయి. ఇతరులకు మరి కనపడవు. దానికి ఏమిటి కారణం? పచ్చిగా ఉన్నాయా ఇంకా, దోషరహితులయ్యారా లేక కనపడటం లేదా?

భగవాన్ రోజూ (తన దోషాల) బైఖాతా రాయమని చెప్పారు. ఇప్పుడు పన్నెండు నెలలకోసారి బైఖాతా రాస్తున్నారు. కేవలం పర్యూషణ వచ్చినప్పుడేనా? నిజమైన వ్యాపారి ప్రతిరోజూ రాయాలి, సాయంత్రం లెక్కలు తేల్చాలి అని భగవాన్ అన్నారు. పన్నెండు నెలలకోసారి బైఖాతా రాద్దామనుకుంటే అప్పుడేం గుర్తుంటుంది? అప్పటికి ఏ మొత్తం జ్ఞాపకం ఉంటుంది? నిజమైన వ్యాపారిగా ఉండమంటారు భగవాన్, ఏరోజు బైఖాతా ఆరోజే రాయమంటారు, ఆ బైఖాతాలో ఏమైనా తప్పులుంటే, అవినయం జరిగితే వెంటనే దానికి ప్రతిక్రమణ చేసి దాన్ని తుడిచేయాలి.

## 4. అహో, అహో ఓ జాగృత దాదా

ఈ ప్రపంచంలో అందరూ నిర్దోషులే. కానీ చూడు ఎంత కఠోరమైన మాటలు వెలువడుతున్నాయో! నేను వీళ్ళందరినీ నిర్దోషులుగానే చూసాను, ఒక్కరు కూడా దోషి కారు. నాకు దోషం కనపడనే కనపడదు. కేవలం దోషులు అని అంటామంతే. అలా అనకూడదా? అనటం అనివార్యమా? ఎవరి గురించికూడా అనగూడదు. అంటే వెంటనే ప్రతిక్రమణ జరుగుతూనేవుంటుంది. ఇది నా నాలుగు డిగ్రీల లోపం. దాని పరిణామమే ఇది. కానీ ప్రతిక్రమణ చేయకపోతే కుదరదు.

నేను ఏదైనా అంటాను. కఠోరమైన పదాలను వాడుతాను. కావాలనే అలా చేస్తాను కానీ ప్రకృతిపట్ల నా తప్పయితే జరిగింది కదా! అందువలన నేను దానికి ప్రతిక్రమణ (ఎ.ఎమ్.పటేల్‌తో) చేయిస్తాను. ప్రతి ఒక్క తప్పుకీ ప్రతిక్రమణ ఉంటుంది. ఎదుటివారి మనసు విరిగిపోగూడదనే నేను అనుకుంటాను.

'ఉన్నది', దాన్ని 'లేదు' అని నేను అనలేను. 'లేదు', దాన్ని 'ఉన్నది' అని చెప్పలేను. అందువలనే నా వలన కొందరికి బాధ కలుగుతుంది. ఒకవేళ 'లేదు', దాన్ని నేను 'ఉన్నది' అని అంటే, మీ మనసులో భ్రమ ఉత్పన్నమౌతుంది. అలా చెప్తే వాళ్ళకి (ప్రతిపక్షానికి) మనసులో వ్యతిరేక ప్రభావం పడుతుంది, 'అలా ఎందుకు మాట్లాడుతున్నారు?' అని. అందువలన ఎప్పుడైనా అలా చెప్పవలసివస్తే, అందుకోసం నాకు ప్రతిక్రమణ చేయవలసివస్తుంది. ఎందుకంటే వాళ్ళకి బాధ కలుగనేకూడదు కదా. ఈ రావి చెట్టు మీద భూతమున్నదని మీకు నమ్మకం ఉన్నపుడు నేను, భూతం అనేదేమీ లేదు ఆ చెట్టు మీద అని అన్నాననుకోండి, అతనికి బాధ కలుగవచ్చు. అందువలన నాకు అందుకు ప్రతిక్రమణ చేయవలసివుంటుంది. అది ఎప్పుడూ చేయవలసిందే కదా!

**ప్రశ్నకర్త :** ఎదుటివారి అవగాహననుబట్టి తప్పు అనిపిస్తే అందుకు ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ :** ఈ సత్యమనేది ఏదైతో వుందో అదంతా వ్యవహారిక సత్యం. అవన్నీ అబద్ధాలే. వ్యావహారికంగా అది సత్యం. మోక్షానికి వెళ్ళేవారికి అదంతా అబద్ధమే. అన్నిటికీ ప్రతిక్రమణ చేయాలి. 'నేను ఆచార్యుడను' దానికి కూడా ప్రతిక్రమణ చేయాలి. 'నన్ను నేను ఆచార్యుడిగా భావిస్తున్నాను' దానికీ ప్రతిక్రమణ చేయాలి. ఎందుకంటే, 'నేను శుద్ధాత్మను' అయినప్పుడు అవన్నీ అబద్ధాలే. నీకిది అర్థమౌతున్నదా లేదా?

**ప్రశ్నకర్త :** ఆ. అవుతోంది.

**దాదాశ్రీ :** అంతా అబద్ధం. అవగాహన లేకపోవటం వలనే అంతా, 'నేను సత్యాన్ని పలుకుతున్నాను' అంటారు. అరె, సత్యం చెప్తే దానికి ప్రతిఘాతమే ఉండకూడదు.

ఇదేమిటంటే, నేను ఏ సమయంలో అంటానో, అదే సమయంలో జోరుగా ప్రతిక్రమణ కూడా జరుగుతుంటుంది, అలా మాట్లాడుతున్న సమయంలోనే.

**ప్రశ్నకర్త :** కాని ఆ మాట నిజమే అయినప్పుడు, అదే మీరు చెప్తున్నప్పుడు, దానికోసం ప్రతిక్రమణ ఎందుకు?

**దాదాశ్రీ :** లేదు. కానీ ప్రతిక్రమణ చేయాలి కదా. నీవు ఎదుటివారిలో తప్పునెందుకు చూసావు అసలు? నిర్దోషి అయినప్పుడు దోషాలనెందుకు చూసావు? నిర్దోషి అయినప్పటికీ అతనికి నింద పడింది కదా? ఏ మాటవలనైతే ఎవరి మీదైతే నింద పడుతుందో, అటువంటి నిజమైన మాట కూడా అనకూడదు. అలాంటి నిజం కూడా తప్పే అవుతుంది. ప్రపంచంలో నిజం చెప్పటం కూడా తప్పే. నిజం అనేది హింసాత్మకం కాకూడదు. దాన్ని హింసాత్మకమైన మాట అంటారు.

ఆలోచన, ప్రతిక్రమణ, ప్రత్యాఖ్యానం, ఇది మోక్ష మార్గం. ఈ మహాత్ములు ఏం చేస్తారు? రోజంతా ఆలోచన, ప్రతిక్రమణ, ప్రత్యాఖ్యానమే చేస్తూవుంటారు. వాళ్ళకి మీరు, 'ఇటు వైపు రండి, వ్రతనియమాలను ఆచరించండి' అంటే, 'మేము వ్రతనియమాలతో ఏం చెయ్యాలి? మా లోపల ప్రశాంతత ఉంది. మాకే చింతా లేదు. ఉపాధి లేదు. నిరంతర సమాధిలో ఉండగలుగుతాము. ఎందుకు మరి?' అంటారు. ఇది క్లేశమనిపించుకుంటుంది. ఉపధాన తపం, ఫలాం తపం, వాటన్నిటినీ అలజడులలో చిక్కుకున్నవారు చేస్తారు. ఎవరికైతే అవసరమో లేక సరదానో. అందువలన నేను, ఈ తపం అనేది షోకు కోసం సరదాగా చేసే పని అంటాను. ప్రపంచంలో షోకులకు పోయేవారికి, తపం చేయవలసిన అవసరం ఉంది.

**ప్రశ్నకర్త :** కానీ తపం చేసినట్లయితే కర్మలు నశిస్తాయనే నమ్మకం ఉంది.

**దాదాశ్రీ :** అలా ఎప్పుడూ జరగదు. ఎలాంటి తపం వలన కర్మలు నశిస్తాయి? ఆంతరంగిక తపం చెయ్యాలి. అదీఠ తపం చేయాలి. నేను చెప్తానే మన మహాత్ములంతా అదీఠ తపం చేస్తారని. ఆ తపం కంటికి కనిపించనిది. కంటికి కనిపించే తపం, చూస్తే అర్థమయ్యే తపం, వాటన్నిటి ఫలితం పుణ్యం. అదృష్ట తపం అంటే, లోపల చేసే తపం, ఆంతరంగిక తపం, బయటకు కనిపించనిది, వాటన్నిటి ఫలితం మోక్షం.

సాధ్వీమణలు ఏం చెయ్యాలి? సాధ్వీమణులకు తెలుసు వాళ్ళకి కషాయం కలుగుతుందని. రోజంతా కషాయం కలుగుతూనేవుంటుందంటే వాళ్ళేం చెయ్యాలి? సాయంత్రం కూర్చొని, గుణస్థానంలో కషాయ భావం కలిగింది, దానికి ప్రతిగా, ఈ కషాయ భావం కలిగింది, దానికి ప్రతిగా ఈ కషాయ భావం కలిగింది అని తలచుకుంటూ వాటి కోసం ఈ ప్రకారంగా ప్రతిక్రమణ చేయాలి, ప్రత్యాఖ్యానం చేయాలి, 'అలా మళ్ళీ చేయను, అలా మళ్ళీ చేయను' అంటూ. అప్పుడు వాళ్ళు మోక్షమార్గంలో నడుస్తున్నట్లు.

అలాంటి పనులేమీ చేయరు వాళ్ళు పాపం. మరేమౌతుంది? ఈ విధంగా మోక్షమార్గాన్ని అర్థం చేసుకుని, దానిలో నడవగలుగుతారు కదా. అర్థం చేసుకోవాలి.

**ప్రశ్నకర్త :** వాళ్ళ నుంచి ప్రత్యక్షరూపంలో క్షమాపణ కోరనంత వరకు, వాళ్ళకి గుచ్చుకుంటూనేవుంటుంది కదా. కనుక ప్రత్యక్షంగా క్షమాపణ కోరుకోవలసివుంటుంది కదా?

**దాదాశ్రీ :** ప్రత్యక్షంగా క్షమాపణ కోరుకోవలసిన అవసరమే లేదు. భగవాన్ అలా చేయవద్దని చెప్పారు. ఒకవేళ మంచి మనిషే అయితే అతని నుంచి క్షమాపణ కోరుకోండి, ప్రత్యక్షంగా క్షమాపణ కోరుకోవచ్చు. కానీ అతను బలహీనుడైతే, క్షమాపణ కోరినప్పుడు సూటిపోటి మాటలు మాట్లాడుతాడు. బలహీనమైన మనిషి మరింత బలహీనుడైపోతుంటాడు. అందువలన ప్రత్యక్షంగా చేయవద్దు. ఒకవేళ ప్రత్యక్షంగా చేయాలంటే చాల మంచి మనిషైతే అప్పుడు చేయండి. బలహీనుడు పై నుంచి ఒక్కటేస్తాడు. మరిచూస్తే ప్రపంచమంతా బలహీనమైనదే. దానికి ప్రతిగా సూటిపోటి మాటలంటుంది, 'ఔను నేను చెప్పలే, నువ్వే అర్థం చేసుకోలే, ఒప్పుకోలే, ఇప్పుడు కుదిరిందా?' అంటూ. అరె భయ్ ఆమె కుదురుగానే ఉంది. ఆమె చెడిపోలేదు. నువ్వే చెడిపోయావు, ఆమె మెరుగుపడింది, మెరుగౌతోంది.

మోక్షమార్గంలో క్రియాకాండం లాంటివేమీ ఉండవు. కేవలం ప్రాపంచికంలోనే క్రియాకాండలు ఉంటాయి. ప్రాపంచికం అంటే, భౌతిక సుఖం కావాలి, మరేమైనా

కావాలి, వాటి కోసం చేయాలి క్రియాకాండలు. మోక్షమార్గంలో అవేమీ ఉండవు. మోక్షమార్గం అంటే ఏమిటి? ఆలోచన, ప్రతిక్రమణ, ప్రత్యాఖ్యానం. నడిపిస్తుండు నీ బండిని. ఇది నీ మోక్ష మార్గం. ఇందులో క్రియాకాండలు అటువంటివేమీ ఉండవు కదా!

ఆలోచన, ప్రతిక్రమణ, ప్రత్యాఖ్యానం, ఇదే మోక్ష మార్గం. ఎన్ని జన్మల నుంచి ఈ లైను (మార్గం) ఉంది, ఎన్ని జన్మల నుంచి ఆలోచన్న-ప్రతిక్రమణ-ప్రత్యాఖ్యానం చేస్తూ చేస్తూ ఇక్కడి వరకు చేరుకున్నాము?

కషాయాలు వద్దు, ప్రతిక్రమణ చెయ్యి, ఇవే రెండు ధర్మాలు. కషాయాలు వద్దు అది ధర్మం. పూర్వ కర్మానుసారం జరిగేదానికి ప్రతిక్రమణ చేయాలి. అదీ ధర్మం. బాకీ ధర్మమనేదేమీ లేదు. ఈ రెండు ఐటమ్‌లనే అందరూ వదిలిపెట్టేసారు.

మీరు ఎవరి గురించైనా వ్యతిరేకంగా మాట్లాడితే, మీరు ప్రతిక్రమణ చేయాలి. కానీ, వాళ్ళకి కూడా మీ గురించి ప్రతిక్రమణ చేయవలసివుంటుంది. వాళ్ళేం ప్రతిక్రమణ చేయాలి అంటే, 'నేను ఏం తప్పుచేసివున్నానో ఆయన నన్ను తిట్టవలసిన సమయం వచ్చింది?' అని. అంటే, వాళ్ళు వాళ్ళ తప్పులకు ప్రతిక్రమణ చేయాలి. వాళ్ళు వాళ్ళ పూర్వజన్మ కోసం ప్రతిక్రమణ చేయాలి, మీరు ఈ జన్మ కోసం ప్రతిక్రమణ చేయాలి. అలా ప్రతిరోజూ ఐదైదు వందలసార్లు ప్రతిక్రమణ చేస్తే, మోక్షానికి వెళ్ళగలుగుతారు.

ఈ మాత్రం చేస్తే, మరే ధర్మాన్ని వెతుక్కోకపోయినా నష్టం లేదు. ఈ మాత్రం పాటిస్తే చాలు, నేను మోక్షానికి గ్యారెంటీ ఇస్తాను, నీ తల మీద చెయ్యి పెడతాను. మోక్షం కోసం చివరి వరకు నా సహకారం ఉంటుంది. నువ్వు సిద్ధమవాలి. ఒకే ఒక మాటని పాటిస్తే ఎక్కువే.

## 5. అక్రమ విజ్ఞాన విధానం

అక్రమ మనకేం చెప్తుంది? మీరెవరినైనా, 'నువ్వు చాలా రోజుల నుంచి దొంగతనాలు చేస్తున్నావా?' అని అడిగితే, అతను, 'ఔను' అంటాడు. ప్రేమగా అడిగితే ఎవరైనా చెప్తారు. 'ఎన్ని సంవత్సరాల నుంచి చేస్తున్నావు? అని అడిగితే, 'రెండు

మూడు సంవత్సరాల నుంచి" అంటాడు. అప్పుడు నేను, 'దొంగతనం చేస్తే చేసావులే కాని, ప్రతిక్రమణ చెయ్యి ఈమాత్రం' అంటాను. అతని తల మీద చెయ్యి వేసి నిమురుతాను.

ప్రతిక్రమణ చేసినవాడి దొంగతనమంతా పోయింది. అభిప్రాయం మారిపోయింది. అతను చేసే దానిలో తన అభిప్రాయాన్ని యాక్సెప్ట్ చేయడు. నాట్ హిజ్ ఒపీనియన్.

దాదా పేరుతో పశ్చాత్తాపపడు, 'మళ్ళీ చేయను. దొంగతనం చేసాను. అది తప్పే. ఇక మళ్ళీ అలా చేయను' ఇలా అతనికి నేర్పుతాను.

అతనికి అలా నేర్పిన తర్వాత, అతని తల్లిదండ్రులు ఏమంటారు, "మళ్ళీ అలాగే తిరిగి దొంగతనం చేసావా?' అంటారు. మళ్ళీ దొంగతనం చేసినా సరే మళ్ళీ అలాగే అను. అలా అన్నపుడు ఏమౌతుందో నాకు తెలుసు. వేరే దారి లేదు.

అంటే, ఈ అక్రమ విజ్ఞానం నేర్పేది ఏమిటంటే, చెడిపోయినవారు, మళ్ళీ బాగుపడరు, కానీ ఈ పద్ధతిలో వాళ్ళని బాగుచెయ్యవచ్చు.

అన్ని మతాలు చెప్పేది ఏమిటంటే, 'నువ్వు తపం చేస్తున్నావు, త్యాగం చేస్తున్నావు, త్యాగం చేసేది నువ్వే. నువ్వు కాదు త్యాగం చేసేది' అని. 'చెయ్యను' అని అనటం కూడా, 'చెయ్యటమే' అనటంతో సమానం. అలా కర్తృత్వ భావనను సొంతం చేసుకుంటారు. మళ్ళీ అంటారు, 'నేను త్యాగం చెయ్యలేను' అని. అది కూడా కర్తృత్వమే. ఔను. కర్తృత్వాన్ని స్వీకరిస్తారు. అవన్నీ దేహాధ్యాసి మార్గం. నేను కర్తృత్వాన్నే స్వీకరించను. మన పుస్తకాలలో ఎక్కడా కూడా, 'ఇలా చెయ్యి' అని రాసివుండదు.

అంటే, చెయ్యవలసింది మిగిలిపోయింది, 'చెయ్యగూడనిది' చేయిస్తారు. ఇక 'చెయ్యగూడదు' అన్నది తెలియనే తెలియదు. అవదు కూడా. ఇంకా, అనవసరమైన వేస్ట్ ఆఫ్ టైమ్ అండ్ ఎనర్జీ (సమయం, శక్తి దురుపయోగం). ఏం చెయ్యాలి? వేరే విధంగా చెయ్యాలి. చెయ్యాల్సిందేమిటంటే, ముందుగా మీరు శక్తి కోరుకోవాలి. ముందుగా అడిగిన శక్తి ఏదైతే ఉందో, అది ఇప్పుడు జరుగుతూవుంది.

**ప్రశ్నకర్త :** అంతకు ముందలిదాని ఎఫెక్టే వచ్చింది.

**దాదాశ్రీ :** ఆ. ఎఫెక్ట్ వచ్చింది. అంటే, కాజెస్ రూపంలో మీరు శక్తిని కోరుకోవాలి. నేను నౌ కల్మ్ లో శక్తిని కోరుకోమని చెప్పాను. అలా వంద రెండు వందలు కల్మ్ రాసినట్లయితే అందులోకి అన్ని శాస్త్రాలూ వచ్చేస్తాయి. అంతే చేయవలసింది. ప్రపంచంలో చెయ్యవలసింది ఎంత? ఇంతే. కర్తృత్వ భావంతో ఏమైనా చెయ్యాలంటేనే శక్తి అడగాలి.

**ప్రశ్నకర్త :** అది శక్తి అడిగే సంగతి కదా?

**దాదాశ్రీ :** ఔను. అందరూ మోక్షంలోకేమీ వెళ్ళటం లేదు కదా! కానీ, కర్తత్వ భావంతో చేయాలంటే, ఇంత మాత్రం చెయ్యాలి, శక్తిని అడుగు. కర్తత్వ భావంతో శక్తి కావాలని కోరుకో అంటాను.

**ప్రశ్నకర్త :** అంటే, జ్ఞానం తీసుకోనివాళ్ళకి ఇది వర్తిస్తుందా?

**దాదాశ్రీ :** ఔను. జ్ఞానం తీసుకోనివాళ్ళు. లోకుల కోసం. లేకపోతే మనుషులు ఏ దారిలో ఇప్పుడు వెళ్తున్నారో, అది వ్యతిరేకమైన మార్గం. దానివలన ఏ మనిషీ తనకు తాను ఏమాత్రం మంచి చేసుకోలేడు.

'చెయ్యాలి కాని చెయ్యలేకపోతున్నా' ఉదయించిన కర్మ వంకరగా ఉంటే ఏం చెయ్యగలం? భగవాన్ ఏమన్నారంటే, 'స్వస్వరూపంలో ఉండి ఉదయించినదాన్ని తెలుసుకో' అని. చెయ్యమని ఏమీ అనలేదు. 'ఇది తెలుసుకో' ఇంతే ఆయన అన్నది. దానికి బదులు, 'ఇది చేస్తున్నాకాని, కావటం లేదు. చేస్తున్నారు కానీ అది జరగటం లేదు. చాల కోరికగా ఉంది కాని చెయ్యలేకపోతున్నారు' అంటారు. అరె, ఒట్టిగా దాన్నే ఎందుకు పాటపాడటం, 'నాతో అవటంలేదు, అవటం లేదు' అంటూ. అలాంటి ఆలోచన వలన ఆత్మ ఎలా అవుతుంది? రాయిలా అయిపోతుంది. వీళ్ళు ఇంకా క్రియలు కూడా చెయ్యటానికి పోతారు. దానితోపాటు, 'అవటం లేదు, అవటం లేదు, అవటం లేదు' అంటూవుంటారు.

అలా అనవద్దని చెప్తుంటాను నేను. 'నాతో అవటం లేదు' అనే మాటే అనవద్దు. నీవు అనంత శక్తివంతుడవు. నేను చెప్పిన తర్వాతనే 'నేను అనంత శక్తివంతుడను' అని అంటావు. లేకపోతే ఇప్పటివరకు 'అవటం లేదు' అనే అన్నావు. ఏమైంది ఆ అనంత శక్తి వెళ్ళిపోయిందా?

ఎందుకంటే మనిషి ఏదో చెయ్యగలడు అన్నది లేదు. మనిషి స్వభావం ఏమీ చెయ్యలేకపోవటం. చేసేదంతా పరశక్తి. ఈ జీవుడు కేవలం తెలుసుకునేవాడు మాత్రమే. అందువలన మీరు తెలుసుకుంటూవుండాలి. ఇది మీరు తెలుసుకుంటూవుంటే, దేనిమీదైతే తప్పుగా శ్రద్ధ ఏర్పడిందో, అది ఉండదు. మీ అభిప్రాయంలో పరివర్తన వస్తుంది. అబద్ధం చెప్తే మంచిది అనే ఈ అభిప్రాయం ఉండదు. ఈ అభిప్రాయం లేనపుడు, అటువంటి ఏ పురుషార్థమూ లేదు ఈ ప్రపంచంలో. ఇది సూక్ష్మమైన విషయం. కానీ లోతుగా ఆలోచించవలసింది.

**ప్రశ్నకర్త :** లేదు. చెప్పేదంతా లాజికల్‌గా ఉంది.

**దాదాశ్రీ :** మలవిసర్జనం కూడా పరశక్తి ఆధీనంలో ఉన్నపుడు, చెయ్యటం మీ చేతిలో ఎలా ఉంటుంది? చేసే అధికారం చేతిలో ఉన్న మనిషి ఎవరూ లేరు. మీరు అర్థం చేసుకోవాలి, నిశ్చయం చేసుకోవాలి. అంతే మీరు చేయవలసింది. ఈ సంగతి మీకు అర్థమైతే పని జరిగిపోతుంది. అర్థం అవటం కూడా అంత సులభం కాదు. మీకు అర్థమైందా? ఏమైనా చేసేదానికంటే, అర్థం చేసుకోవటం మంచిది. చెయ్యటం వెంటనే జరిగిపోతుందా ఏమిటి?

**ప్రశ్నకర్త :** మీరు చెప్పేదంతా అర్థమైంది. మీరు చెప్పేది నిజమే కాని, అది అర్థం చేసుకున్న తర్వాత కూడా చెయ్యవలసింది ఇంకా ఉంటుంది కదా? చెయ్యటానికి అధికారం లేనప్పుడు, అర్థం చేసుకోవటానికి అధికారం ఉందా లేదా?

**దాదాశ్రీ :** లేదు, అర్థం చేసుకునే అధికారం ఉంది. చేసే అధికారం లేదు. ఇది చాల సూక్ష్మమైన విషయం. ఈ మాత్రం అర్థమైతే ఎక్కువే.

ఒక కుర్రవాడు దొంగ అయ్యాడు. అతను దొంగతనం చేస్తాడు. అవకాశం దొరికితే చాలు మనుషుల నుంచి డబ్బు దొంగిలిస్తాడు. ఇంటికి ఎవరైనా గెస్ట్ వస్తే, అతన్ని కూడా వదలడు.

ఇక ఆ అబ్బాయికి ఏం చెప్పగలం? దాదా భగవాన్ నుంచి దొంగతనం చెయ్యకుండా ఉండగల శక్తిని కోరుకోమనా, ఈ జన్మలో?

దానివలన అతనికేం లాభముంటుంది? ఇందులో మీరు నేర్పిందేమిటి అని అంటారు ఎవరైనా. అతను శక్తులను కోరుకుంటూవుంటాడు, కాని మళ్ళీ దొంగతనం చేస్తుంటాడు. 'అరె, దొంగతనమే చేయనీ. కానీ అతను శక్తులను కోరుతూవుంటాడా లేదా? ఆ. శక్తులను కోరుకుంటూవుంటాడు. అయితే నాకు తెలుసు ఈ మందు ఎలా పనిచేస్తుందో. మీకేం తెలుసు మందు ఏం పనిచేస్తుందో!

**ప్రశ్నకర్త :** ఔను మందు ఏం పనిచేస్తుందన్నది తెలియదు. ఇంకా, కోరుకోవటం వలన లాభమేమైనా కలుగుతుందా లేదా అన్నది కూడా తెలియదు.

**దాదాశ్రీ :** అంటే దీని భావమేమిటి? ఒకటేమో ఆ అబ్బాయి కోరుకుంటూ వుంటాడు, 'నేను దొంగతనం చేయకుండా ఉండే శక్తిని ఇవ్వు' అని. అంటే ఒకటేమో అతను తన అభిప్రాయాన్ని మార్చుకున్నాడు. 'దొంగతనం చేయటం తప్పు, దొంగతనం చేయకుండా ఉండటం మంచిది' అలాంటి శక్తిని కోరుకుంటాడు. అంటే, దొంగతనం చేయకూడదు అనే అభిప్రాయానికి వచ్చాడు. అన్నిటికన్నా గొప్పది అభిప్రాయాన్ని మార్చుకున్నాడు!

అభిప్రాయాన్ని మార్చుకున్న దగ్గరి నుంచి అపరాధి అవకుండా తప్పించుకున్నాడు.

రెండవది ఏమౌతుంది? భగవాన్ నుంచి శక్తి కోరుకుంటున్నాడు. అంటే అతనిలో పరమ వినయం ప్రకటితమైంది. 'హే భగవాన్, శక్తినివ్వండి' అనగానే ఆయన వెంటనే శక్తినిస్తాడు. వేరే దారే లేదు కదా! అందరికీ ఇస్తాడు. అడిగేవాడుండాలి. అందుకే అంటాను, అడుగుతూవుండు. మీరు ఏమీ అడగనే అడగరు. ఎప్పుడూ ఏమీ అడగరు.

శక్తిని అడుగు. ఈ మాట మీకు అర్థమౌతోందా?

దాదాని క్షమాపణ కోరుకో, దానితోపాటు, దేనికోసమైతే క్షమాపణ కోరుకుంటున్నావో, దానికోసం శక్తినివ్వండి, దాదా శక్తినివ్వండి. అడిగి శక్తిని పొందండి. మీరు మీ శక్తిని ఖర్చు చేయకండి. లేకపోతే మీ దగ్గర లేకుండా పోతుంది. అడిగి ఖర్చుపెడితే, ఖాళీ అవదు సరికదా ఇంకా పెరుగుతుంది. మీ దుకాణంలో సరుకు ఎంత ఉంది?

ప్రతిమాటకీ, 'దాదా నాకు శక్తినివ్వండి'. ప్రతిమాటకీ శక్తిని అడిగి తీసుకోండి. ప్రతిక్రమణ చేయటం తప్పిపోతే, 'నేను సరిగ్గా ప్రతిక్రమణ చేసే శక్తినివ్వండి'. శక్తులన్నిటినీ అడిగి తీసుకోండి. నా దగ్గర మీరు అడగలేనంత శక్తి వుంది.

## 6. పువ్వులు మిగిలాయి, ముళ్ళు పోయాయి

ప్రకృతి క్రమ పద్ధతిలో తయారైంది కానీ, అతిక్రమణ వలన అది వ్యాపిస్తూవుంది, శాఖోపశాఖలుగా అంతా! ప్రతిక్రమణతో వ్యాపించేదంతా తగ్గిపోతుంది, దానితో అతనికి  తెలుస్తుంది.

అంటే, నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, మీరు ఎక్కడికైనా దర్శనం కోసం వెళ్ళివుంటే, మీకు అక్కడ, ఇక్కడ జ్ఞాని ఉంటాడనుకుంటే ఇక్కడ ఒక మోసగాడున్నాడే అనిపించిందనుకోండి! మీరు అక్కడి వెళ్ళారంటే అది ప్రారబ్ధం ఆడిన ఆట. అక్కడ మీకు మనసులో చెడు భావన కలిగిందనుకోండి, 'ఇలాంటి పనికిరానివాడి దగ్గరకు ఎందుకు వచ్చాను' అని, ఆ నెగెటివ్ పురుషార్థం మీ లోపల జరిగింది. దాని ఫలితాన్ని మీరు అనుభవించవలసివుంటుంది. అతన్ని పనికిరానివాడు అన్న ఫలితాన్ని మీరు అనుభవించాలి, ఆ పాపాన్ని అనుభవించాల్సివుంటుంది. అయితే ఆలోచన రావటమనేది స్వాభావికం. కాని వెంటనే లోపల ఏం చెయ్యాలి? 'అరెరె, నేను ఎందుకలా తప్పు చేయవలసివచ్చింది?' అలా వెంటనే దాన్ని సరిచేసుకునే ఆలోచనతో దాన్ని కడిగివేసుకోవాలి.

ఆ. మహావీర్ భగవాన్‌ని గుర్తుచేసుకునికాని, లేక మరెవరినైనా గుర్తుచేసుకుని, దాదా భగవాన్‌ని గుర్తుచేసుకుని, ప్రతిక్రమణ చేసుకోవాలి, 'అరెరె! ఆయన ఎలాంటివాడైనా, నా చేత ఎందుకలా జరిగింది?' అని. మంచివాళ్ళని మంచివాళ్ళని అనటం దోషం ఏమీ కాదు కానీ, మంచివాళ్ళని చెడ్డవారు అనటంలో దోషం ఉంది. చెడ్డవారిని చెడ్డవారని అనటం కూడా భారీ దోషం అవుతుంది. చాల పెద్ద దోషం. ఎందుకంటే అతను స్వయంగా చెడ్డవాడు కాడు. అతని ప్రారబ్ధమే అతన్ని చెడ్డవానిగా చేసింది. ప్రారబ్ధమంటే ఏమిటి? అతని సంయోగాలు అతన్ని చెడ్డవానిగా చేసాయి. అందులో అతని తప్పేముంది?

ఇక్కడి నుంచి స్త్రీలంతా వెళ్తున్నారనుకోండి, ఎవరైనా మీతో, 'చూడు ఆమె వేశ్య. ఇక్కడికి వచ్చింది. ఎక్కడి నుండి దూరింది' అన్నారనుకోండి, అతను అలా అన్నాడు కనుక మీరు కూడా ఆమెను వేశ్య అంటే, అందుకు మీకు భయంకరమైన పాపం అంటుకుంటుంది. ఆమె ఏమంటుందంటే, 'సంయోగవశాన నాకీ దుస్థితి కలిగింది. అందులో మీరెందుకు ఈ పాపాన్ని తలకెత్తుకుంటున్నారు? మీరెందుకు తప్పు చేస్తున్నారు?' నేను నా ఫలితాన్ని అనుభవిస్తున్నాను. కాని మీరు తప్పు చేస్తున్నారెందుకు? ఆమె తనంతట తానుగా వేశ్య అయిందా? సంయోగాలు అలా తయారుచేసాయి. ఏ జీవికీ కూడా చెడుగా అవాలనే కోరిక ఉండదు. అన్నీ సంయోగాలు చేయించేస్తాయి, అది ఇక ప్రాక్టీసు అయిపోతుంది. ప్రారంభమైతే ఆమె చేత సంయోగం చేయిస్తుంది.

**ప్రశ్నకర్త :** జ్ఞానం లేనివాళ్ళు ఎమాత్రమైనా దోషాన్ని చూసుకోగలుగుతారా?

**దాదాశ్రీ :** అంతవరకే. దోషానికి క్షమాపణ కోరుకోవటం నేర్చుకోవాలి. సంక్షిప్తంగా అలా అనండి. మీకు కనిపించే దోషాలు, ఆ దోషాలకు క్షమాపణ కోరుకోవాలి, ఆ దోషాన్ని మంచి అని ఎప్పుడూ అనకూడదు. లేకపోతే డబల్ అవుతుంది. తప్పు చేసిన తర్వాత క్షమాపణ కోరుకో.

**ప్రశ్నకర్త :** జ్ఞానం తీసుకోనివారిలో కూడా కొందరు జాగృతిలో ఉన్నవారుంటారు కదా, వాళ్ళకి వాళ్ళ తప్పులు కనిపిస్తే, వాళ్ళు ఏ విధంగా ప్రతిక్రమణ చేసుకోవాలి?

**దాదాశ్రీ :** జ్ఞానం తీసుకోనివారిలో కూడా కొందరు జాగృతిలో ఉన్నవారుంటారు, వాళ్ళు ప్రతిక్రమణను తెలుసుకునివుంటే అది చేస్తారు. ఇతరుల పని కాదు అది. కానీ మనం ప్రతిక్రమణ అనే పదానికి అర్థం పశ్చాత్తాపం అని చెప్పాలి.

ప్రతిక్రమణ చేస్తే ఏం జరుగుతుంది అంటే, ఆత్మ అతని 'రిలేటివ్' మీద ఒత్తిడి చేస్తుంది. ఎందుకంటే, అతిక్రమణ అంటే ఏం జరిగిందంటే, రియల్ మీద ఒత్తిడి కలిగిస్తుంది. చేసిన కర్మ అతిక్రమణ అయినప్పుడు, దాని మీద ఇంటరెస్ట్ కలిగినట్లయితే దాని గుర్తు ఉండిపోతుంది. అందువలన మీరు తప్పుని తప్పుగా గుర్తించనంత వరకు అది తప్పే అవుతుంది. అందుకే ప్రతిక్రమణ చేయించవలసిన అవసరం పడుతుంది.

**ప్రశ్నకర్త :** నా వలన అతిక్రమణ జరిగితే, దానికి ప్రతిక్రమణ చేసినప్పటికీ ఎదుటివ మనిషి నన్ను క్షమించకపోతే?

**దాదాశ్రీ :** ఎదుటివారి గురించి చూడకు. మిమ్మల్ని ఎవరైనా క్షమించినా క్షమించకపోయినా, దాన్ని చూడక్కర్లేదు. మీ నుంచి ఈ అతిక్రమణ స్వభావం వెళ్ళిపోవాలి. మీరు అతిక్రమణకి విరోధిగా మారాలి.

**ప్రశ్నకర్త :** ఎదుటి మనిషికి బాధ కలుగుతూనేవుంటే?

**దాదాశ్రీ :** ఎదుటివారి గురించి అలా ఏమీ చూడవద్దు. మీరు అతిక్రమణకి విరోధి అన్నది నిశ్చయించుకోవాలి. అతిక్రమణ చేసే ఇచ్ఛ మీకు లేదు. ఇక ఇప్పుడు జరిగినదానికి మీకు పశ్చాత్తాపం కలుగుతోంది. కానీ తిరిగి అలా చేయాలనే ఇచ్ఛ లేదు.

ప్రతిక్రమణ చేసేది మీరు మీ ఆ అభిప్రాయాన్ని తొలగించేందుకు చేయాలి. మీకు అది నచ్చదు. అలా దాన్ని తీసివేయటానికి చేయాలి. నేను అటువంటి అభిప్రాయానికి విరోధిని అని చూపించటం కోసం ప్రతిక్రమణ చేయాలి. ఏమిటి అర్థం అయిందా మీకు?

**ప్రశ్నకర్త :** ఒకవేళ అది తొలగివుంటే, అందుకు ప్రతిక్రమణ ఎందుకు?

**దాదాశ్రీ :** అంతా తొలగిపోవాలి అది ఒక్కటే కాదు. అంతా తొలగిపోవాలి. ప్రతిక్రమణైతే, ఎంత అతిక్రమణ జరుగుతుందో అంత ప్రతిక్రమణ చేయాలి అంతే ఇంకేమీ వద్దు! ప్రతిక్రమణ చేయకపోతే మన స్వభావం మారదు. ఎలా ఉన్నది అలాగే ఉంటుంది. మీకు అర్థమైందా అవలేదా?

లేకపోతే, విరోధి రూపం తీసుకోకపోతే ఆ అభిప్రాయం మీ దగ్గర అలాగే ఉండి పోతుంది. కోపం వచ్చిందనుకో, నువ్వు కోపం పక్షం కావు. దానికి ప్రతిక్రమణ చెయ్యి. లేకపోతే కోపం పక్షాన ఉన్నట్లుగా నిశ్చయం అయిపోతుంది. ప్రతిక్రమణ చేసినట్లయితే, మీకు కోపం ఇష్టం ఉండదన్నది స్పష్టమౌతుంది. అంటే మీరు దాని నుంచి వేరయ్యారు. మీకు ముక్తులయ్యారు, బాధ్యత తగ్గిపోయింది. మీరు దానికి విరోధి అని అనిపించటానికి ఒక సాధనమైతే ఉండాలి కదా! కోపాన్ని మీలో ఉంచేసుకోవాలా లేక బయటకు పంపించేయాలా?

**ప్రశ్నకర్త :** దాన్నయితే పంపించేయాల్సిందే.

**దాదాశ్రీ :** బయటకు పంపించాలి అంటే ప్రతిక్రమణ చెయ్యి. అప్పుడు మీరు కోపానికి వ్యతిరేకి. లేదూ ప్రతిక్రమణ చెయ్యలేదంటే, కోపం అంగీకరమే అన్నమాట.

దేనివలనైతే తేలిగ్గా అవుతుందో దాన్ని ప్రతిక్రమణ అంటారు. తేలికైన అనుభవం కలుగుతుంది. మరోసారి అటువంటి తప్పే చేసేటప్పుడు అతనికి చాల బాధ కలుగుతుంది. కాని, ఇవి దోషాలను పెంచేస్తాయి.

మీరు ఏదైనా ప్రతిక్రమణను, సత్యమైన ప్రతిక్రమణను చూసారా, ఒక్క దోషాన్నయినా పోగొట్టినదాన్ని?

**ప్రశ్నకర్త :** లేదు. ఇక్కడే చూసాం అటువంటిదాన్ని.

**దాదాశ్రీ :** జ్ఞానప్రాప్తి తర్వాత మీకు లోపల అర్థమౌతుంది ఈ తప్పు జరిగింది అని. అప్పుడే ప్రతిక్రమణ జరుగుతుంది. అప్పటివరకు ప్రతిక్రమణ జరగదు. జ్ఞానప్రాప్తి తర్వాత ఆ మనిషిలో జాగృతి వస్తుంది. అతిక్రమణ జరగగానే వెంటనే మీకు తెలుస్తుంది, ఈ తప్పు జరిగింది అని. అప్పుడు వెంటనే ప్రతిక్రమణ చెయ్యాలి. అంటే, ఆయన పేరుతో సరిగ్గా పద్ధతిని అనుసరించి ప్రతిక్రమణ జరుగుతూవుంటుంది. ప్రతిక్రమణ జరిగితే పరి శుభ్రమౌతుంది. శుభ్రమైనపుడు ఎదుటివారితో వైర భావం ఉండదిక. లేకపోతే మరెప్పుడైనా అతన్ని కలిసినప్పుడు ఎదుటివారిమీద భేదభావం పెరిగిపోతూవుంటుంది.

**ప్రశ్నకర్త :** మన పాప కర్మలను ఏవిధంగా కడిగివేయాలి?

**దాదాశ్రీ :** పాపకర్మలకి, ఎంత మరక అంటుకుందో, అంత ప్రతిక్రమణ చేయాలి. ఆ మరక లోతుగా పడితే మళ్ళీ మళ్ళీ కడుగుతూవుండండి. మళ్ళీ మళ్ళీ కడుగుతూవుండండి.

**ప్రశ్నకర్త :** ఆ మరక పోయిందో లేదో ఎలా తెలుస్తుంది?

**దాదాశ్రీ :** లోపల మనసు స్వచ్ఛంగా అయిపోతుంది కదా, అప్పుడు అర్థమౌతుంది. ముఖం మీద ఆనందం తొణికిసలాడుతుంది. మీకు అర్థం కాదా మరక పోయిందో లేదో? ఎలా తెలియదు? ఏమిటి సమస్య? శుభ్రమవకపోయినా ఏం పరవాలేదు. నువ్వయితే ప్రతిక్రమణ చేస్తుండు. నువ్వు సబ్బు రాస్తూవుండాలి! పాపాన్నయితే గుర్తిస్తావు కదా? పాపాన్ని గుర్తిస్తావా?

**ప్రశ్నకర్త :** దాదా ఆజ్ఞాపాలన చెయ్యకపోవటం పాపం.

**దాదాశ్రీ :** లేదు అలా కాదు. దాన్ని పాపం అనరు. ఒకవేళ ఎదుటివారికి బాధ కలిగితే అది పాపం. ఏ జీవికైనా, మనిషైనా జంతువైనా లేక చెట్టయినా. చెట్టుని కూడా కారణం లేకుండా దాని ఆకులను గిల్లుతుంటే, దానికి కూడా బాధ కలుగుతుంది. కనుక అది పాపం అనబడుతుంది.

ఆజ్ఞాపాలనే చెయ్యకపోతే దానివలన మీకు నష్టం కలుగుతుంది. మీకే నష్టం కలుగుతుంది. పాప కర్మ అని దేన్నంటారంటే, వేరేవారికి బాధ కలిగించినట్లయితే. అంటే ఏ కాస్తయినా కించిత్‌మాత్రమైనా బాధ కలిగించకుండా ఉండాలి.

మీరు ప్రతిక్రమణ చేస్తే చాల మంచిది. మీ బట్టలు శుభ్రమౌతాయి కదా? మీ బట్టల మీద మరకనెందుకు ఉండనీయాలి? దాదా అటువంటి మార్గాన్ని చూపించారు కదా ఇక శుభ్రమెందుకు చేసుకోగూడదు?

ఎవరికైనా మీ వలన ఏమాత్రమైనా బాధ కలిగితే, అది మీ తప్పు అని అర్థం చేసుకోండి. మీ లోపల పరిణామం విచలితమైనట్లయితే అది మీ తప్పు. అలా అర్థం చేసుకోవాలి. ఎదుటి వ్యక్తి అనుభవిస్తున్నాడు. కాబట్టి ప్రత్యక్షంగా తప్పు అతనిదే. కాని మీరు నిమిత్తులయ్యారు. మీరు అతన్ని తిట్టారు కనుక తప్పు మీది కూడా. దాదా మీద భోగవటా (సుఖదుఖాల ప్రభావం) ఎందుకు పడదు? ఎందుకంటే ఆయన తప్పు ఒక్కటి కూడా మిగిలివుండలేదు. మీ తప్పు వలన ఎదుటివారి మీద ఏమాత్రం ప్రభావం పడినా, వెంటనే మనసులో క్షమాపణ చెప్పుకుని జమ వేసుకోండి. మీ వలన తప్పు జరిగితే అది అరవు అవుతుంది. కానీ క్యాష్ నగదు ప్రతిక్రమణ చేసుకోండి. ఎవరివలనైనా మీరు తప్పు చేస్తే కూడా ఆలోచన, ప్రతిక్రమణ, ప్రత్యాఖ్యానం చేసుకోండి. మనోవాక్కాయకర్మలతో, ప్రత్యక్ష దాదా భగవాన్ సాక్షిగా క్షమాపణ కోరుకుంటూవుండండి.

**ప్రశ్నకర్త :** క్రమిక ప్రతిక్రమణ చేస్తుంటే, మనసులో ఏమీ అర్థమయ్యేది కాదు. ఇప్పుడు ఇది చేస్తున్నాం కనుక పువ్వులా తేలికగా అయిపోతూవుంది.

**దాదాశ్రీ :** కాని అది ప్రతిక్రమణే కాదు! అవన్నీ అర్థం లేకుండా పెట్టుకున్న ప్రతిక్రమణ. ప్రతిక్రమణ అంటే దోషం వెంటనే తగ్గిపోవాలి. అది ప్రతిక్రమణ అనిపించుకుంటుంది. మీరు వ్యతిరేకదిశలో పోయారు. అక్కడి నుండి వెనక్కి తిరిగి వస్తే, అది ప్రతిక్రమణ అవుతుంది. వెనక్కే తిరగలేదు, ఎక్కడివాళ్ళు అక్కడే ఉన్నారు! అంతేకాదు ఇంకా ముందుకు వెళ్ళిపోతున్నారు!!! ఇక దాన్ని ప్రతిక్రమణ అని ఎలా అంటారు?

ముళ్ళు ఎప్పుడెప్పుడు పడుతుంటాయో, అప్పుడంతా దాదాజీ తప్పక గుర్తుకి వస్తారు. అప్పుడు ముళ్ళు పడవు. నేను చెప్పేదేమిటంటే, ముళ్ళు పడనీయకండి, ఎప్పుడైనా ముడిపడితే ప్రతిక్రమణ చేయండి. ఈ ముడి అనే పదం వెంటనే అర్థమౌతుంది. ఈ మనుషులంతా, సత్యం, దయ, దొంగతనం వద్దు, ఇవన్నీ వినివినీ అలసిపోయారు.

ముడిపడేసుకుని నిద్రపోకూడదు. ముడి లోపల చిక్కుపడివుంటే, ఆ ముడిని విడదీయకుండా నిద్రపోకూడదు. ముడులను విడదీసుకోవాలి. చివరకు ఏ పరిష్కారం దొరక్కపోతే, భగవాన్‌ని క్షమాపణ కోరుతుండండి, దీనితో నాకు ముడి ఏర్పడింది, దీని కోసం మళ్ళీ మళ్ళీ క్షమాపణ కోరుతున్నాను, అని. దానివలన కూడా తేలికైపోతుంది. క్షమే పెద్ద శస్త్రం. ఇక దోషాలనేవైతే నిరంతరం కలుగుతూనేవుంటాయి.

ఎదుటివారిని తిట్టేటప్పుడు, మిమ్మల్ని ఎవరైనా తిట్టినట్లయితే మీకు ఎలా ఉంటుంది అనే ఆలోచన ఎందుకు రాదు? ఆమాత్రం మనసులో పెట్టుకుని తిట్టండి.

ప్రతి ఒక్క పనిని, ఎదుటివారిని దృష్టిలో పెట్టుకుని చేయటమనేది మానవ అహంకారం అనబడుతుంది. మరి తన దృష్టిలోనే ప్రతి ఒక్కరితోనూ తన ప్రవర్తన ఉండటం, ఇతరులను ఇబ్బందిపెట్టటం చేస్తుంటే దాన్ని ఏమనాలి?

**ప్రశ్నకర్త :** పాశవిక అహంకారం.

**దాదాశ్రీ :** ఎవరైనా, 'నీ తప్పే' అంటే, 'చందూభాయ్, మీ తప్పే అయ్యుంటుంది కనుకనే వాళ్ళలా అంటున్నారు లేకపోతే ఎవరైనా అలా అంటారా?' అనుకోండి. ఎందుకంటే వట్టిగా అలా ఎవరూ అనరు. ఏదో ఒక తప్పు జరిగేవుంటుంది. కనుక అతను మిమ్మల్ని అంటే ఏమిటి తప్పు? 'భయ్ మీచేత ఏవో తప్పులు జరిగాయి కనుకనే అంటుండవచ్చు. అందువలన క్షమించమని అడుగు', అలాగే, 'చందూభాయ్' ఎవరికైనా బాధ కలిగిస్తున్నట్లయితే, ప్రతిక్రమణ చెయ్యమని చెప్పండి. మీరు మోక్షానికి వెళ్ళాలి కనుక, ఇప్పుడు ఏదో ఒకటి ఎలాగో ఒకలా చేసేద్దాం అంటే కుదరదు.

ఇతరుల దోషాలను ఎంచే అధికారం లేదు. అందువలన అటువంటి దోషాలకు క్షమాపణ కోరుకోవాలి, ప్రతిక్రమణ చేయాలి. పరుల దోషాలను చూడటం వలన అంతకు ముందే హాబిట్ అయింది, ఇప్పుడిక కొత్త ఏముంది? ఆ హాబిట్ ఒక్కసారిగా వదలదు. అది ఈ ప్రతిక్రమణతో పోతుంది. దోషం కనిపించిన చోట ప్రతిక్రమణ చేయాలి. షూట్ ఆన్ సైట్.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ ఇప్పటికీ జరగాల్సిన విధంగా జరగటం లేదు.

**దాదాశ్రీ :** ఏదైనా చెయ్యాలంటే ముందు నిశ్చయం చేసుకోవాలి.

**ప్రశ్నకర్త :** నిశ్చయం చేసుకోవటమంటే, అందులో, చేస్తున్నామనే అహంకారం వచ్చింది కదా, అదేమిటి మరి? ఇది కాస్త వివరించండి.

**దాదాశ్రీ :** చెప్పటం వరకే. కేవలం చెప్పటానికే.

**ప్రశ్నకర్త :** మహాత్ములు కొందరు చెప్తారు, ఏం చెయ్యవద్దు, నిశ్చయం కూడా చేసుకోవద్దు అని.

**దాదాశ్రీ :** కాదు. నన్నడిగితే, ఈ నిశ్చయం అంటే ఏమిటంటే, డిసైడెడ్ రూపంలో చెయ్యాలి. డిసైడెడ్ అంటే ఏమిటి? ఇది కాదు అది, అంతే. ఇలాకాదు అలా చేయాలి.

**ప్రశ్నకర్త :** లోపల ఉత్పాతం జరిగినప్పుడు, షూట్ ఆన్ సైట్ తో దాన్ని తీసివేయటం రానప్పుడు, సాయంత్రం పది, పన్నెండు గంటల తర్వాత, తప్పు జరిగింది అనే ఆలోచన వస్తే, అప్పుడు తీసివేయటం సాధ్యమేనా? ఆలస్యంగా జరిగితే?

**దాదాశ్రీ :** ఆలస్యమైనా కానీ, దానికి ప్రతిక్రమణ చేయాలి. తప్పు జరిగిన తర్వాత ప్రతిక్రమణ చేయాలి, 'హే దాదా భగవాన్! నేను తప్పు చేసాను. మళ్ళీ అలా చేయను' అని.

వెంటనే కాకపోతే రెండు గంటల తర్వాత చెయ్యి. అరె, రాత్రికే చెయ్యి. రాత్రికి గుర్తుతెచ్చుకుని చెయ్యి. ఏమిటి, రాత్రికి గుర్తుచేసుకోలేరా ఆ రోజు ఎవరితో

తలపడ్డారన్నది? అలా రాత్రిపూట జరగదా? అరె, వారాంతంలో చెయ్యి. వారం తర్వాత అన్నీ కలిపి చెయ్యి. వారంలో ఎన్ని అతిక్రమణలు జరిగాయో, వాటన్నిటికీ కలిపి ఒకేసారి లెక్కచెయ్యి.

**ప్రశ్నకర్త :** కాని, అది వెంటనే జరగాల్సిన పని కదా?

**దాదాశ్రీ :** వెంటనే జరిగితే కావలసిందింకేమీ లేదు. ఇక్కడ మనవాళ్ళంతా చాలవరకు షూట్ ఆన్ సైటే చేస్తారు. కనపడగానే ఠాం, కనపడగానే ఠాం.

**ప్రశ్నకర్త :** నేనెప్పుడైనా దాదా పేరెత్తితే, లేదా హారతిస్తుంటే, అప్పుడు కూడా మనసు ఎటెటో తిరుగుతుంటుంది. హారతిలో మరేదో పాడేస్తాను. మళ్ళీ చరణాలను విడిగా పాడుతాను. ఇక తన్మయాకారమౌతుంది. వచ్చిన ఆలోచనలో తన్మయాకారం చెందుతాను. మళ్ళీ కాసేపటి తర్వాత తిరిగి అందులోకే వచ్చేస్తాను.

**దాదాశ్రీ :** అలా జరిగినపుడు ఆరోజు ప్రతిక్రమణ చెయ్యి. ఆలోచన వస్తే అందులో తప్పు లేదు. ఆలోచన వస్తే చందూభాయ్‌ని విడిగా చూడగలిగితే, చందూభాయ్‌కి ఆ ఆలోచనలు వస్తున్నాయి అనుకోవాలి. అన్నీ అలా చూడగలిగితే, నేను, అది వేరు వేరుగానే ఉంటాయి. కానీ ఆ సమయంలో కాస్త పచ్చిగా ఉండిపోతాము.

**ప్రశ్నకర్త :** ఆ సమయంలో జాగృతి ఉండదు.

**దాదాశ్రీ :** అప్పుడు దానికి ప్రతిక్రమణ చెయ్యాలి, జాగృతిలో లేనందువలన ప్రతిక్రమణ చేస్తున్నాను. హే దాదా భగవాన్! క్షమించు అని.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ చెయ్యాలన్నది చాలసేపటి తర్వాత గుర్తుకొస్తుంది, ఈ మనిషికి ప్రతిక్రమణ చేయాలి అని.

**దాదాశ్రీ :** కాని, జ్ఞాపకమైతే వస్తుంది కదా? సత్సంగంలో మరింత ఎక్కువగా కూర్చోవలసిన అవసరం వుంటుంది. అన్ని విషయాలనూ లోతుగా అడిగి తెలుసుకోవాలి. ఇది విజ్ఞానం. అన్నీ అడిగితెలుసుకోవలసిన అవసరం ఉంది.

తప్పులు కనపడటమనేది అంత సులభంగా జరిగేదేమీ కాదు. మనమేమో అనావృతం చేసేస్తాం. కానీ, నేను చూడాలి అనే దృష్టి ఉంటే కనపడుతుంది. అంటే భోజనం చేసేటప్పుడు పళ్ళెంలోంచి చేతిని పైకెత్తి తీసుకోవలసిందే కదా. అలా చేస్తేనే నోటిలోకి కాస్త ఆహారం పోతుంది. అలా పోవాలని కోరుకున్నంత మాత్రాన జరగదు. ప్రయత్నమేతే చేయాలి కదా!

తప్పుచేయటం మానవ సహజం. దాని నుంచి విముక్తులయ్యే మార్గమేమిటి? కేవలం 'జ్ఞాని పురుష్' మాత్రమే ఆ మార్గాన్ని చూపించగలరు, 'ప్రతిక్రమణ'.

లోపల ప్రతిక్రమణ జరుగుతూనేవుంటుంది. 'ప్రతిక్రమణ దానంతటదే జరిగిపోతూ వుంటుందని' కొందరు చెప్తుంటారు. అప్పుడు నేనంటాను, 'ఔను. ఎటువంటి మెషీన్‌ని నేను అమర్చానో' అని. దానితో ప్రతిక్రమణ మొదలౌతుంది. మీ హృదయం నిర్మలంగా  ఉన్నంతవరకు, అంతా తయారుగా ఉంటుంది.

**ప్రశ్నకర్త :** ఇది వాస్తవం దాదాజీ. ప్రతిక్రమణ సహజంగా జరిగిపోతుంటుంది. రెండవది, ఈ విజ్ఞానం ఎలాంటిదంటే, ద్వేషం అనేది ఎంతమాత్రం ఉండదు.

**ప్రశ్నకర్త :** ఈయన అంటాడు, నాలాంటివాడితో ప్రతిక్రమణ చేయటం జరగదు అని. దాన్నేమనాలి?

**దాదాశ్రీ :** అది లోపల జరుగుతూవుండవచ్చు కాని, తెలియకపోవచ్చు. కనుక, ఒకసారి, 'నాతో అయ్యే పనికాదు' అనుకుంటే, అది ఇక ఆగిపోతుంది. ఆ మెషీన్ ఆగిపోతుంది. ఎంత భజనో అంత భక్తి. అది లోపల జరిగిపోతుంటుంది. కొద్దిసేపటి తర్వాత జరుగుతుంది.

**ప్రశ్నకర్త :** నా వలన ఎవరికైనా బాధ కలగటం నాకు నచ్చదు. అంతే అంతవరకే ఉంటుంది. అంతకంటే ముందుకు పోవటం లేదు. ప్రతిక్రమణ వంటిదేమీ జరగటంలేదు.

**దాదాశ్రీ :** లోపల ఎలాంటి మెషీన్‌ని పెట్టానంటే, మీరు ఎలా అంటే అది అలా నడుస్తుంది. ఎలాంటి భజన చేస్తే అలా తయారౌతావు. మీరు, 'నాతో అదంతా జరగదు' అనుకుంటే అలాగే జరుగుతుంది. 'ఇంతగా ప్రతిక్రమణ జరుగుతుంటే నేను అలసిపోతాను' అని అనుకుంటే, లోపల అది అలసిపోతుంది. కనుక, ప్రతిక్రమణ చేసేవారు చేస్తున్నారు. నీ అంతట నీవు ముందుకు సాగుతుండు. ఐదైదు వందల ప్రతిక్రమణలు జరుగుతుంటాయి. నీవు, 'నాతో ప్రతిక్రమణ జరుగుతుంది' అనుకుంటూ దాన్ని ముందుకు సాగనీ.

వీలైతే అప్పటివరకు 'షూట్ ఆన్ సైట్' ని పెట్టుకోవాలి. తప్పు జరిగితే వెంటనే ప్రతిక్రమణ చేయాలి. అలా చెయ్యలేకపోతే సాయంత్రం ఒకేసారి చేయాలి. కాని, ఒకేసారి చేయటంలో ఒకటి రెండు మిగిలిపోవచ్చు. వాటిని ఎక్కడ పెట్టుకుంటావు? వాటిని ఎవరు పెట్టుకుంటారు? మాది షూట్ ఆన్ సైట్ వ్యవహారం.

తప్పులు కనపడటం మొదలైతే, మోక్షానికి టికెట్ దొరికిందని అర్థం చేసుకోండి. ఎవరి తప్పులు వారికి కనపడవు. పెద్ద పెద్ద సాధు ఆచార్యులకు కూడా వారి తప్పులు వారికి కనపడవు. మౌలికంగా అందరిలోను ఉన్న లోపం ఇదే. ఈ విజ్ఞానం ఎలాంటిదంటే, ఈ విజ్ఞానమే మీకు నిష్పక్షపాతంగా జడ్జ్‌మెంట్ ఇస్తుంది. మీ దోషాలన్నిటినీ తెలియజేస్తుంది. తప్పు జరిగిన తర్వాతనే చెప్తుందనుకోండి, కానీ చెప్తుంది కదా? ఇక తప్పు జరిగిందంటే జరిగింది!! అది వేరు. బండి స్పీడు పెరిగినప్పుడు క్రుంగిపోతుంది కదా? కాని, అర్థమైతే అయింది కదా!

## 7. వ్యాపారం శుద్ధిగా సాగుతుంది

**ప్రశ్నకర్త :** ఈవిధంగా చందూభాయ్‌ని స్వేచ్ఛగా వదిలేస్తే అతను ఏమైనా చేయగలడు.

**దాదాశ్రీ :** లేదు. అందుకే నేను వ్యవస్థితం అని అన్నాను. ఈ ఒక్క జీవితంలో ఒక వెంట్రుకను మార్చే అధికారం లేదు. 'ఒన్ లైఫ్' కోసం. ఏ లైఫ్‌లోనైతే నేను వ్యవస్థితం చేస్తానో, ఆ వ్యవస్థలో మార్పు అనేది జరగటం సాధ్యం కాదు. అందుకే

నేను మిమ్మల్ని స్వేచ్ఛగా వదిలేస్తున్నాను. అంటే, ఇది నేను చూసే చేస్తున్నాను. అందుకే నాకు గట్టిగా తిట్టి చెప్పవలసిన అవసరం రాదు, 'ఇంటావిడతో కలిసి ఎందుకు తిరుగుతున్నావు?' అని. ఎందుకలా ఎందుకిలా? కోప్పడి చెప్పవలసిన అవసరం నాకు ఏమాత్రం లేదు. రెండవ లైఫ్ కోసం కూడా అలా లేదు కానీ, ఈ ఒక్క జన్మకి కూడా యు ఆర్ నాట్ రెస్పాన్సిబుల్ ఎటాల్. మళ్ళీ ఇదంతా చెప్పటం జరిగింది.

**ప్రశ్నకర్త :** వడ్డీ తినవచ్చా తినగూడదా?

**దాదాశ్రీ :** చందూభాయ్‌కి వడ్డీ తినాలనివుంటే తింటాడు, కానీ తర్వాత ప్రతిక్రమణ చెయ్యమని చెప్పండి.

ఈ ప్రతిక్రమణ వలన ఎదుటివారి మీద ప్రభావం పడుతుంది, అతను డబ్బు తిరిగి ఇస్తాడు. ఎదుటివారిలో అటువంటి సద్బుద్ధి ఉత్పన్నమౌతుంది. ప్రతిక్రమణ వలన ఇలాంటి సకారాత్మక ప్రభావం పడుతుంది. కనుక, మనుషులు ఇంటికిపోయి అప్పు తీసుకున్నవాళ్ళని నానా మాటలు అన్నట్లయితే దానికి వ్యతిరేక ప్రభావం పడుతుంది ఔనా కాదా? మనుషులు విషయాన్నింకా చిక్కుల్లో పడేస్తారు. ప్రపంచమంతా ప్రభావం కలిగించేదే.

**ప్రశ్నకర్త :** మనం ఎవరైనా అప్పు ఇచ్చినతని కోసం ప్రతిక్రమణ చేసినా కూడా అతను అడుగుతూనేవుంటాడు కదా?

**దాదాశ్రీ :** అడగటం, అడక్కపోవటం అనే ప్రశ్న కాదు ఇక్కడ. రాగద్వేషాలు ఉండగూడదు. అప్పు మిగిలిపోయినా సరే!

ఎవరైనా, 'నాకు ధర్మం అవసరం లేదు, భౌతిక సుఖం కావాలి' అంటే, 'ప్రామాణికంగా, నీతిని పాటిస్తూవుండు' అని చెప్తాను నేను. గుడికి వెళ్ళమని చెప్పను. ఇతరులకు నీవిచ్చేది దేవధర్మం. కాని ఇతరులది *అణ్‌హక్క్* (హక్కు లేనిది) తీసుకోకపోవటం మానవధర్మం. అంటే, ప్రామాణికత అన్నిటికన్నా గొప్ప ధర్మం. 'డిస్‌హానెస్టీ ఈజ్ ద బెస్ట్ ఫూలిష్‌నెస్!!!' హానెస్టీగా ఉండలేకపోతే సముద్రంలోకి

దూకాలా? మా తాతగారు చెప్పేవారు, ఒకవేళ డిస్‌హానెస్ట్ అయిపోతే, దానికి ప్రతిక్రమణ చేయి, నీ తదుపరి జన్మ ఉజ్వలంగా అవుతుంది అని. డిస్‌హానెస్టీని డిస్‌హానెస్టీగా గుర్తించు, దానికి పశ్చాత్తాపపడు. పశ్చాత్తాపపడే వ్యక్తి హానెస్ట్ అన్నది మాత్రం నిశ్చయం.

ఒకవేళ తోటివానితో అభిప్రాయభేదం వస్తే, వెంటనే మీకు తెలిసిపోతుంది, 'అవసరానికి మించి మాట్లాడటం జరిగింది' అని. అందువలన వెంటనే అతని పేరుతో ప్రతిక్రమణ చెయ్యాలి. మీ ప్రతిక్రమణ క్యాష్ పేమెంట్ అవాలి. ఈ బ్యాంకు కూడా క్యాష్ అనబడుతుంది, పేమెంటు కూడా క్యాష్ అనబడుతుంది.

ఆఫీసులో పర్మిట్ తీసుకోవటానికి వెళ్తే, సారు ఇవ్వలేదు. ఇక మనసులో, 'సారు పనికిరానివాడు, అలాంటివాడు, ఇలాంటివాడు' అని అనిపిస్తుంది. ఇక దాని ఫలితం ఎలా ఉంటుంది అన్నది మీకు తెలియదు. కనుక ఆ భావాన్ని మార్చుకోవాలి. ప్రతిక్రమణ చేయాలి. దీన్ని మనం జాగృతి అంటాము.

ఈ ప్రపంచంలో అంతరాయాలను ఎలా కలిగిస్తారు అన్నది మీకు చెప్తాను. మీరు పనిచేసే ఆఫీసులో మీ అసిస్టెంటుని తెలివితక్కువవాడా అంటే, దానివలన మీ తెలివి మీద అంతరాయం పడుతుంది. చెప్పండి, ఈ ప్రపంచమంతా ఇలాంటి అంతరాయాలలో చిక్కుకుని చిక్కుకుని ఈ మానవ జన్మని నష్టం చేసుకుంటున్నారు. మీకు రైట్ (అధికారం) లేనే లేదు, ఎదుటివారిని తెలివితక్కువవాడు అనటానికి. మీరు అలా అంటే ఎదుటివాడు కూడా వ్యతిరేకంగా మాట్లాడుతాడు. దానితో అతనికి కూడా అంతరాయం పడుతుంది. మరి ఈ ప్రపంచంలో అంతరాయాలను వేయటం ఎలా ఆగిపోతుంది? ఎవరినైనా మీరు పనికిరానివాడు అంటే, మీ సామర్థ్యం మీద అంతరాయం పడుతుంది. కాని మీరు ఆ తర్వాత వెంటనే ప్రతిక్రమణ చేస్తే, అంతరాయం పడక ముందే కడిగివేయటం జరుగుతుంది.

**ప్రశ్నకర్త :** ఉద్యోగిగా బాధ్యతలను నెరవేర్చే సమయంలో నేను చాల కటువుగా మనుషులను అవమానపరచాను. అల్లరిపెట్టాను.

**దాదాశ్రీ :** వాటన్నిటికీ ప్రతిక్రమణ చేయండి. అలా చేయటంలో మీకు చెడు ఉద్దేశ్యం లేకాదు. మీరు మీ కోసం కాదు, ప్రభుత్వం పట్ల సిన్సియారిటీని చూపించారు.

## 8. ఋణానుబంధ సంకెళ్ళు 'ఇలా' తెగిపోతాయి

**ప్రశ్నకర్త :** పూర్వజన్మ ఋణానుబంధం నుండి విముక్తులవాలంటే ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ :** మీకు పూర్వజన్మలో ఎవరితోనైతే ఋణానుబంధం ఉందో, అది మీకు ఇష్టం కూడా లేకపోతే, వారితో ఉండటం మీకు నచ్చకపోతే, అయినా అనివార్యంగా ఆ వ్యక్తితో ఉండవలసివస్తే, ఏం చెయ్యాలి? అతనితో బయటి వ్యవహారాలను తప్పక సాగనీయాలి. కానీ, లోపల అతనికోసం ప్రతిక్రమణ చేయాలి. ఎందుకంటే, పూర్వజన్మలో మీరు అతనిపట్ల అతిక్రమణ చేసారు, దాని పరిణామమే ఇది. కాజెస్ ఏం చేసాయి? అంటే, పూర్వజన్మలో అతనిపట్ల అతిక్రమణ చేసారు. ఆ అతిక్రమణకి ఈ జన్మలో ఫలితం వచ్చింది. కనుక అందుకు ప్రతిక్రమణ చేసినట్లయితే ప్లస్–మైనస్ అయిపోతుంది. కనుక లోలోపలే మీరు అతన్ని క్షమించమని అడగండి. మళ్ళీ మళ్ళీ, ఎవరైనా భగవాన్‌ని సాక్షిగా తీసుకుని క్షమాపణ కోరుతుండండి, 'నేను చేసిన తప్పుకి క్షమించు' అంటూ. అప్పుడే అంతా పోతుంది.

సహవాసం ఇష్టం లేకపోతే ఏమౌతుంది? అతన్ని చాల దోషంతో చూసినట్లయితే, ఎవరైనా మగవాడికి భార్యంటే ఇష్టం లేకపోతే, ఎంతో దోషంతో చూస్తుంటాడు, దానితో తిరస్కార భావన కలుగుతుంది. ఇక దానితో భయం కూడా కలుగుతుంది. ఎవరి పట్లయితే మీకు తిరస్కారభావం కలుగుతుందో, వాళ్ళంటే భయం కూడా కలుగుతుంది. ఆ మనిషిని చూడగానే గాభరా అనిపిస్తే తిరస్కారం కలిగిందని అర్థం చేసుకోండి. అందువలన ఆ తిరస్కారాన్ని వదిలిపెట్టేందుకు మళ్ళీ మళ్ళీ క్షమాపణ కోరుతూనేవుండండి. రెండు రోజుల్లోనే ఆ తిరస్కార భావం పోతుంది. ఆ వ్యక్తికి ఆ విషయం తెలియకపోవచ్చు కాని, లోపల్లోపల అతని పేరుతో క్షమాపణ కోరుతుండాలి. ఎవరిపట్ల ఏ తప్పు చేసినప్పటికీ, 'హే భగవాన్! నేను క్షమాపణ కోరుతున్నాను' అని

చెప్పాలి. ఇది దోష పరిణామం. మీరు ఏ మనిషిపట్ల ఏ తప్పు చేసినా, లోపల భగవాన్‌ని క్షమాపణ కోరినట్లయితే, అంతా కడిగివేయబడుతుంది.

ఇదంతా ఒక నాటకం. నాటకంలో భార్యాపిల్లలను శాశ్వతంగా సొంతం చేసుకోవటం సముచితమేనా? ఆ. నాటకంలో ఎలా అయితే మాట్లాడుతారో, అలాగే మాట్లాడుతూ, 'వీడు నా పెద్ద కొడుకు శతాయు' అంటే ఏం పరవాలేదు. కానీ అంతా పైపైనే, నాటకీయంగా. వీళ్ళందరినీ నిజమని అనుకోవటం వలనే ప్రతిక్రమణ చేయవలసివస్తుంది. వాళ్ళనేగనక నిజమని అనుకోకపోతే ప్రతిక్రమణ చెయ్యవలసిన పనే ఉండదు. సత్యమని నమ్మినచోట, రాగద్వేషాలు మొదలౌతాయి, ప్రతిక్రమణతోనే మోక్షం కలుగుతుంది. 'దాదాజీ' చూపించిన ఆలోచన-ప్రతిక్రమణ-ప్రత్యాఖ్యానం తోనే మోక్షం.

ఎవరినైనా ఇబ్బంది పెట్టే శక్తి ఎవరి చేతిలోనూ లేదు, ఎవరి చేతిలోనూ దాన్ని సహించే శక్తీ లేదు. ఈ పనలు చేసేవారంతా కీలుబొమ్మలే. కాబట్టి ప్రతిక్రమణ చేసినట్లయితే ఈ బొమ్మలు తిన్నగా అయిపోతాయి.

ఇకపోతే, ఎంతటి పిచ్చివాడైనా కానీ, అతను మన ప్రతిక్రమణతో తెలివైనవాడు అవగలుగుతాడు.

ఏ మనిషితోనైనా మీకు అసలు పడకపోతే, అతని కోసం రోజంతా ప్రతిక్రమణ చెయ్యి. రెండు మూడు రోజులు చేస్తూనేవుండు. ఆ తర్వాత నాల్గవ రోజున అతనే మిమ్మల్ని వెతుక్కుంటూ ఇక్కడికి వస్తాడు. మీరు అతిక్రమణ దోషం వలన అంతా ఆగిపోయివుంది.

**ప్రశ్నకర్త :** నేను ఇంత చేస్తుంటే అతను నన్ను అవమానపరుస్తున్నాడని, అందులో ఎప్పుడైనా నాకు బాధ కలిగుతుంది.

**దాదాశ్రీ :** మీరు అందుకు ప్రతిక్రమణ చేయాలి. ఇది వ్యవహారం. ఇందులో అన్నిరకాల మనుషులు ఉంటారు. వాళ్ళు మనని మోక్షానికి వెళ్ళనివ్వరు.

**ప్రశ్నకర్త :** మనం ప్రతిక్రమణ ఎందుకు చెయ్యాలి?

**దాదాశ్రీ :** ప్రతిక్రమణ ఎందుకు చెయ్యాలంటే, ఇందులో, నా కర్మ వలన ఉదయించినదానివలన మీకు (ఎదుటివారికి) ఇటువంటి కర్మబంధం ఏర్పడింది. అందుకు ప్రతిక్రమణ చేస్తున్నాను. మరెప్పుడూ అలా చెయ్యను. దానివలన వేరెవరికీ నా నిమిత్తంగా కర్మ బంధం ఏర్పడదు.

జగత్తు ఎలాంటిదంటే, ఎవరినీ మోక్షానికి పోనివ్వదు. అన్ని రకాలుగా కొక్కేలు వేసి వెనక్కి లాగుతుంటుంది. మీరు ప్రతిక్రమణ చేసినట్లయితే, ఆ కొక్కేలు వీడిపోతాయి. అందుకే మహావీర్ భగవాన్, ఆలోచన, ప్రతిక్రమణ, ప్రత్యాఖ్యానం ఈ మూడిటినీ ఒకే పదంలో పొందుపరచారు. అన్య మార్గమేదీ లేదు. ఇప్పుడు ఎవరైనా తనకు తాను ప్రతిక్రమణ చేయగలరా? తనకుతానుగా జాగృతిని పొందినట్లయితే, జ్ఞానిపురుష్ నుంచి జ్ఞానం పొందినట్లయితే, అప్పుడు ఈ జాగృతి ఉత్పన్నమౌతుంది.

మీరు ప్రతిక్రమణ చేయండి, అప్పుడు మీరు మీ బాధ్యతల నుంచి విముక్తులౌతారు.

**ప్రశ్నకర్త :** ఏ వ్యక్తి మీదనైనా మన నమ్మకం పోయినట్లయితే, ఆ వ్యక్తి మనపట్ల విశ్వాసఘాతానికి ఒడిగడితే, అతనిపట్ల విశ్వసనీయత పోయినట్లయితే, ఆ విశ్వసనీయతను తిరిగి స్థాపించాలంటే ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ :** అతని గురించి మీరు ఏ చెడు ఆలోచనలను రానిచ్చారో, వాటన్నిటికీ పశ్చాత్తాపపడాలి. విశ్వసనీయత పోయిన తర్వాత వచ్చిన చెడు ఆలోచనలకు పశ్చాత్తాప పడాలి. ఆ తర్వాత అంతా సరి అవుతుంది. అందుకే ప్రతిక్రమణ చేయాలి.

## 9. ఉదాసీనత, అభావం నుంచి ఉరి వరకు

**ప్రశ్నకర్త :** ఎదుటి మనిషికి బాధకలిగిందని ఎలా తెలుస్తుంది?

**దాదాశ్రీ :** అది, అతని ముఖం చూస్తే తెలిసిపోతుంది. ముఖంలో నవ్వు ఉండదు. ముఖం మాడ్చుకునివుంటాడు. కనుక, వెంటనే తెలిసిపోతుంది కదా ఎదుటివారి మీద ప్రభావం పడిందని. అలా తెలియదా?

**ప్రశ్నకర్త :** తెలుస్తుంది.

**దాదాశ్రీ :** ఎదుటివారికి ఏమైంది అని తెలుసుకునే ఈ మాత్రం శక్తి అయితే మనుషులకు ఉంది. అది అర్థమైపోతుంది.

**ప్రశ్నకర్త :** కానీ కొందరు తెలివైనవారుంటారు. వాళ్ళు ముఖం మీద ఎక్స్‌ప్రెషన్‌ని రానివ్వరు.

**దాదాశ్రీ :** అయినా ఎవరికి వారికి అర్థమైపోతుంది. ఇన్నిన్ని పెద్ద పెద్ద మాటలు అన్నాను కనుక అతనికి తప్పక తగిలే వుంటాయి అని. కనుక అది తెలుసుకుని ప్రతిక్రమణ చేయాలి. పెద్ద పెద్ద మాటలు అన్నప్పుడు మీకు తెలియదా అవతలి మనిషికి బాధ కలిగివుంటుందని?

**ప్రశ్నకర్త :** అర్థమౌతుంది కదా!

**దాదాశ్రీ :** అయినా, వారి కోసం అలా చేయకండి కాని, ఇందులో మీ అభిప్రాయమేమీ లేదు. ఇది మీ అభిప్రాయం నుంచి విడిపోవటానికే. ప్రతిక్రమణ అంటే ఏమిటి? అది, అంతకు ముందున్న అభిప్రాయాన్ని పోగొట్టుకోవటానికి ఉన్నది. ప్రతిక్రమణతో ఏమౌతుంది? ఎదుటివారి మీద పడే అవకాశమున్న ప్రభావం పడదు, ఏమాత్రం పడదు. మనసులో నిశ్చయించుకో, నేను సమభావంతో తీసివేయాలి అని. అప్పుడు దాని ప్రభావం పడుతుంది, మనసు అలా మెరుగుపడుతుంది. మీరు నిశ్చయించుకోండి, నేను అతన్ని ఇలా చేస్తాను, అలా చేస్తాను అని మీరు అనుకుంటే, అతని మనసులో కూడా అటువంటి రియాక్షనే వస్తుంది.

**ప్రశ్నకర్త :** ఏ వ్యక్తినైనా తిరస్కార భావంతో అల్లరిపెట్టిన (*తర్‌ఛోడ్*) తర్వాత పశ్చాత్తాపపడితే దాన్ని ఏమంటారు?

**దాదాశ్రీ :** పశ్చాత్తాపం వలన అలా *తర్‌ఛోడ్* అలవాటు పోతుంది. తిరస్కార భావంతో ఇతరులను ఇబ్బందిపెట్టి, ఆ తర్వాత కొంత సమయం వరకు పశ్చాత్తాపమే పడకుండా వుండటమే కాక, నేను ఎంత మంచి పని చేసాను అనుకోవటం నరకానికి పోవటానికి గుర్తు. తప్పు చేసిన తర్వాత తప్పక పశ్చాత్తాప పడాలి.

**ప్రశ్నకర్త :** ఎదుటి మనిషి మనసుని గాయపరచినట్లయితే దాన్నుంచి విముక్తి పొందటానికి ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ :** ప్రతిక్రమణ చెయ్యాలి. ఒకవేళ ఎదుటపడితే, 'భాయ్ నేను తెలివితక్కువ వాడను, నా వలన తప్పు జరిగింది' అనాలి. అలా అన్నట్లయితే అతనికి తగిలిన గాయం మానిపోతుంది.

**ప్రశ్నకర్త :** ఇతరులను ఇబ్బంది పెట్టటం వలన కలిగే పరిణామాలను అనుభవించే సమయమే రాకుండా ఉండేందుకు ఉపాయం ఏముంది?

**దాదాశ్రీ :** *తరఛోడ్* కి వేరే ఉపాయమేమీ లేదు. మళ్ళీ మళ్ళీ ప్రతిక్రమణ చేయాలి. ఎదుటివారి మనసు మారేంతవరకు చేస్తూనేవుండాలి. ఒకవేళ అతను ఎదుటపడితే, మధుర వాణిలో మళ్ళీ క్షమాపణ కోరాలి, 'భాయ్, నేను చాల పెద్ద తప్పు చేసాను. నేను మూర్ఖుడిని, తెలివితక్కువవాడిని' అని. దానితో ఎదుటి మనిషికి తగిలిన గాయం తగ్గిపోతుంది. మిమ్మల్ని మీరే నిందించుకున్నపుడు ఎదుటి మనిషికి మంచిగా అనిపిస్తుంది. అప్పుడు అతని గాయం తగ్గుతుంది.

మనకి పూర్వజన్మలోని *తరఛోడ్* పరిణామం కనిపిస్తుంది. అందుకే నేను చెప్పేదేమిటంటే, ఎవరినీ మానసికంగా గాయపరచవద్దు. పనిచేసే మనిషికైనా సరే మానసికంగా బాధపెట్టవద్దు. అరె, చివరకు పాముగా పుట్టి కూడా పగతీర్చుకుంటాడు. *తరఛోడ్* నుంచి విముక్తి లేదు. కేవలం ప్రతిక్రమణే రక్షిస్తుంది.

**ప్రశ్నకర్త :** ఎవరినైనా బాధపెట్టి తర్వాత మనం ప్రతిక్రమణ చేసినా కాని, అతనికి బాగా దెబ్బతగలటం, లేక మానసికంగా బాధపడటం జరిగితే, దానివలన మనకి కర్మబంధం ఏర్పడదా?

**దాదాశ్రీ :** మీరు అతని పేరుతో ప్రతిక్రమణ చేస్తుండండి. అతనికి ఎంత బాధ కలిగించారో అంత ప్రతిక్రమణ చేయండి

ఒక జడ్జ్ నన్ను అడిగారు, 'అయ్యా, మీరు నాకు జ్ఞానమైతే ఇచ్చారు, నేను అక్కడ కోర్టులో మరణ శిక్ష విధించాలా వద్దా?' అని. నేను, 'మరణ శిక్ష విధించక

ఏం చేస్తావు అతన్ని?' అని అడిగాను. 'కానీ నాకు పాపం అంటుకుంటుంది' అన్నారాయన. నేను అప్పుడు అతన్ని అడిగాను, 'మిమ్మల్ని చందూభాయ్‌ని చేసానా లేక శుద్ధాత్మని చేసానా?'. 'శుద్ధాత్మను చేసారు' అన్నారాయన. అయితే చందూభాయ్ చేసే పనికి మీ బాధ్యత ఏమీ లేదు. బాధ్యత తీసుకున్నట్లయితే మీరు చందూభాయ్ అవుతారు. మీరు ఆనందంగా భాగస్వామి అవండి నాకేం అభ్యంతరం లేదు కానీ, భాగస్వామ్యం పెట్టుకోవద్దు. ఇక నేను ఆయనకి ఈ పద్ధతి చెప్పాను, మీరేమనాలంటే, 'హే భగవాన్! నా వాటాలో ఈ పని ఎక్కడి నుండి వచ్చింది' అని, ఆ తర్వాత అందుకు ప్రతిక్రమణ చేయాలి, గవర్నమెంట్ చట్టం ప్రకారం, పనిచేస్తూవుండాలి. అర్థమైంది కదా?

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ చేస్తే వదిలిపోతుంది అని మనం అనుకుంటే, మనుషులందరికీ స్వచ్ఛందానికి లైసెన్స్ దొరుకుతుంది.

**దాదాశ్రీ :** లేదు. అలా అనుకోవద్దు. విషయం అలాంటిదే. మీరు ప్రతిక్రమణ చేయాలి. ప్రతిక్రమణ చేస్తే మీరు ముక్తులౌతారు. మీరు మీ బాధ్యతల నుంచి ముక్తులౌతారు. ఆ తర్వాత ఆ మనిషి చింతిస్తూ, తల పగలగొట్టుకుని, చచ్చిపోయినప్పటికీ, మీకు దానితో ఏం సంబంధం లేదు.

నా వలన కూడా ఎవరైనా వ్యక్తికి బాధ కలుగుతుంది. నా కోరిక కాదది. ఇప్పుడు నా వలన అలా జరగదు. కానీ, ఎవరో ఒక వ్యక్తికి అలా జరగవచ్చు. ఇప్పటివరకు, పదిహేను, ఇరవై సంవత్సరాలలో, ఇద్దరు ముగ్గురు వ్యక్తులకు అలా జరిగింది. అది కూడా నిమిత్తులమవబట్టే కదా? నేను ఆ తర్వాత ప్రతిక్రమణ చేసి, దానికి ఆనకట్ట వేసాను అది పడిపోకుండా. మనం ఎంత పైకి ఎత్తుకుంటే అక్కడి నుంచి అది అంత కిందకు పడిపోకుండా వుండేందుకు దానికి ఆనకట్ట కడతాను. దాని రక్షణ కోసం అన్నిటినీ పెడతాను.

నేను సైద్ధాంతికంగా ఉంటాను, ఈ చెట్టు నాటాను, దాన్ని నాటిన తర్వాత కొత్తగా రోడ్డు వేసేటప్పుడు అది మధ్యలోకి వస్తే, రోడ్డుని పక్కకు తిప్పుతాను కాని, చెట్టుకి ఏమీ కానివ్వను. ఇదంతా నా సిద్ధాంతం. ఎవరినీ పడనివ్వను.

**ప్రశ్నకర్త :** ఏ వ్యక్తయినా తప్పు చేసి, తర్వాత మనల్ని క్షమాపణ కోరితే, క్షమించేస్తాం. అడక్కపోయినా మనసులో క్షమించేస్తాం. కాని ఆ వ్యక్తి మళ్ళీమళ్ళీ తప్పు చేస్తుంటే, మనం ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ :** ప్రేమగా మాట్లాడి, ఎంతవరకు అర్థం చేసుకుంటాడో అంత అర్థమయ్యేటట్లు చెప్పటం తప్ప వేరే ఉపాయం ఏదీ లేదు. మీ చేతిలో అధికారం లేదు. ప్రపంచంలో క్షమించటం తప్ప మన దగ్గర వేరే మార్గమేమీ లేదు. మీరు క్షమించకపోతే, దెబ్బతిని క్షమించవలసివుంటుంది. మరే ఉపాయమూ లేదు. అతను మళ్ళీ మళ్ళీ తప్పు చేయకుండా ఉండేవిధంగా మీరు అతనికి నచ్చచెప్పాలి. ఆ విధంగా భావ పరివర్తన వచ్చేటట్లుగా చేస్తే ఎక్కువే. అతనిలో, ఇలాంటి తప్పు మళ్ళీ ఎప్పుడూ చెయ్యగూడదు అన్న భావ పరివర్తన తీసుకునిరావాలి. అయినా జరిగినట్లయితే అది వేరు.

కొడుకుని కూరగాయలు తెమ్మని పంపిస్తే, అందులోంచి అతను డబ్బులు తీసుకుంటున్నట్లయితే, అది తెలుసుకుంటే ఏం లాభం? ఎలా జరుగుతూవస్తోందో అలాగే జరగనీయండి. పని నుంచి అతన్ని తొలగించి బయటకు పంపలేరు కదా? ఎవరైనా కొత్తవాళ్ళని పెట్టుకుంటారా? వేరెవరూ దొరకరు కదా! ఎవరూ అమ్మరు.

## 10. జగడానికి ప్రతిగా....

**ప్రశ్నకర్త :** ఎప్పుడైనా జగడం చాల పెద్దగా జరిగి, పెద్ద బంధమే పడితే, దానికోసం కూడా రెండు మూడు సార్లు ఎక్కువ ప్రతిక్రమణ చేయవలసివుంటుందా లేక ఒకేసారి అన్నిటికీ చేయవచ్చా?

**దాదాశ్రీ :** ఎంత చేయగలిగితే అంత చేయండి. తర్వాత సామూహికంగా చేయండి. ప్రతిక్రమణలు చాలా పేరుకుపోతే, సామూహిక ప్రతిక్రమణ ఇలా చేయండి, 'హే దాదా భగవాన్! వీటన్నిటినీ కలిపి ఒకేసారి నేను ప్రతిక్రమణ చేస్తాను' అని. సరిపోతుంది.

ఎవరికైతే ఎవరితోనూ జగడాలుండవో, అటవంటివారికి నేను మూడు జన్మలలో మోక్షానికి గ్యారెంటీ ఇస్తాను. జగడం జరిగితే ప్రతిక్రమణ చేయండి. జగడం

భౌతికమైనదానికైతే (పుద్గల్), పుద్గల్ తో పుద్గల్‌కి జరిగే ఘర్షణ, ప్రతిక్రమణ వలన నశిస్తుంది.

అతను భాగాహారం చేస్తుంటే మీరు గుణకారం చేయండి. దానితో మొత్తం (నిల్వ) లేకుండా పోతుంది. ఎదుటివారి గురించి, 'అతను ఇలా చేసాడు, అలా చేసాడు' అని అనుకోవటం పాపం అవుతుంది. దారిలో నడిచి పోతుంటే గోడ కొట్టుకుందనుకోండి, దానితో గొడవ పెట్టుకుంటారా ఏమిటి? చెట్టుని జడం (చేతనారహితం) అని ఎందుకు అంటారు? ఎవరి వలనైతే దెబ్బ తగిలిందో వాళ్ళంతా పచ్చటి చెట్లలాంటివాళ్ళే.

**ప్రశ్నకర్త :** స్థూలంగా తగిలేదాని ఉదాహరణనిచ్చారు. ఇక సూక్ష్మ, సూక్ష్మతర, సూక్ష్మతమమైనవాటి ఉదాహరణివ్వండి.

**దాదాశ్రీ :** నీకు ఫాదర్‌తో జరిగేదంతా సూక్ష్మంగా జరిగే ఘర్షణ.

**ప్రశ్నకర్త :** అంటే దేన్ని అంటారు?

**దాదాశ్రీ :** ఆ దెబ్బలాటలో కొట్టుకోవటం ఉంటుందా?

**ప్రశ్నకర్త :** ఉండదు.

**దాదాశ్రీ :** అది సూక్ష్మంగా జరిగే ఘర్షణ

**ప్రశ్నకర్త :** సూక్ష్మమంటే మానసికమా? మాటలతో జరిగేదంతా సూక్ష్మంలోకి వస్తుందా?

**దాదాశ్రీ :** అది స్థూలం. ఎదుటివారికి అర్థం కానిది, బయటకు కనిపించనిది, అవన్నీ సూక్ష్మంలోకి వస్తాయి.

**ప్రశ్నకర్త :** అటువంటి సూక్ష్మమైన ఘర్షణని ఏవిధంగా నిలువరించాలి?

**దాదాశ్రీ :** మొదట్లో స్థూలం, తర్వాత సూక్ష్మం, తర్వాత సూక్ష్మతరం, తర్వాత సూక్ష్మతమమైన ఘర్షణలను నిలువరించాలి.

**ప్రశ్నకర్త :** సూక్ష్మతరమైన ఘర్షణ అని దేన్ని అంటారు?

**దాదాశ్రీ :** నువ్వు ఎవరినైనా కొడుతున్నావనుకో, ఈ భాయ్ తాను జ్ఞానంలో ఉండి నేను శుద్ధాత్మని, ఇదంతా వ్యవస్థితం అని చూస్తూవున్నాడనుకో. ఇదంతా చూస్తున్నాడు కానీ, అందులో ఏమాత్రమైనా తప్పు కనిపించినట్లయితే, అది సూక్ష్మతరమైన ఘర్షణ.

**ప్రశ్నకర్త :** మళ్ళీ చెప్పండి, సరిగ్గా అర్థం కాలేదు.

**దాదాశ్రీ :** నువ్విలా అందరిలో దోషాలను చూస్తున్నావు కదా, అది సూక్ష్మతరమైన ఘర్షణ.

**ప్రశ్నకర్త :** అంటే, ఇతరులలో తప్పులను చూడటం సూక్ష్మతరమైన ఘర్షణ.

**దాదాశ్రీ :** కాదు అలా కాదు. తనకు తాను ఇతరులలో తప్పులను చూడగూడదు అని నిశ్చయించుకున్న తర్వాత కూడా వారిలో తప్పులు కనిపిస్తే అది సూక్ష్మతరమైన ఘర్షణ. అలాంటి దోషాన్ని నువ్వు తెలుసుకోగలగాలి. ఎందుకంటే అతను శుద్ధాత్మ, అయినా కూడా అతనిలో దోషాలను చూస్తున్నావు కదా?

**ప్రశ్నకర్త :** మరి ఆ మానసిక ఘర్షణ అన్నారు, అదేమిటి?

**దాదాశ్రీ :** అదంతా సూక్ష్మంలోకి వస్తుంది.

**ప్రశ్నకర్త :** అయితే, ఈ రెండిటిలో తేడా ఏమిటి?

**దాదాశ్రీ :** ఇది మనసు కంటే ఇంకా ముందుకు వెళ్ళింది.

**ప్రశ్నకర్త :** మానసిక ఘర్షణ, దోషాలను.....

**దాదాశ్రీ :** అది మానసికం కాదు.

**ప్రశ్నకర్త :** అంటే, ఈ సూక్ష్మతర ఘర్షణ జరుగుతున్నపుడు సూక్ష్మమైన ఘర్షణ కూడా దానితోపాటే జరుగుతుంటుందా?

**దాదాశ్రీ :** దాన్ని చూడొద్దు. సూక్ష్మం వేరు, సూక్ష్మతరం వేరు. సూక్ష్మతరం చివరిది.

**ప్రశ్నకర్త :** ఒకసారి సత్సంగంలో కూడా ఈ సంగతి ఎత్తారు, చందూభాయ్‌తో తన్మయాకారమవటం సూక్ష్మతమమైన ఘర్షణ అని.

**దాదాశ్రీ :** ఔను. అది సూక్ష్మతమ ఘర్షణ! దాన్ని నిలువరించాలి. పొరపాటున తన్మయాకారులైన తర్వాత తెలుస్తుంది తప్పు జరిగిపోయిందని.

**ప్రశ్నకర్త :** అప్పుడిక శుద్ధాత్మానుభవం తప్ప ఈ ప్రపంచంలో నాకు వినాశకరమైన దేదీ వద్దు. కానీ చందూభాయ్‌కి తన్మయాకారావస్థ మళ్ళీమళ్ళీ ఉంటుంది. అంటే సూక్ష్మతర ఘర్షణ అయింది కదా?

**దాదాశ్రీ :** దాన్ని సూక్ష్మతమం అంటారు.

**ప్రశ్నకర్త :** అయితే, ఈ ఘర్షణను నిలువరించే ఉపాయం కేవలం ప్రతిక్రమణేనా మరేమైనా ఉందా?

**దాదాశ్రీ :** వేరే ఆయుధం ఏదీ లేనేలేదు.

**ప్రశ్నకర్త :** కానీ దాదా, మనకు ప్రతిక్రమణే చేయవలసివస్తే అది మన అహంకారం అవదా?

**దాదాశ్రీ :** కాదు. అంటే, మీరు ప్రతిక్రమణ చేయగూడదు. చందూభాయ్ తప్పు అది. శుద్ధాత్మ కేవలం దాన్ని తెలుసుకునివుంటాడు. శుద్ధాత్మ ఏ తప్పు చేయలేదు. కాబట్టి అతను చేయనక్కర్లేదు. కేవలం తప్పుచేసినతనే, చందూభాయే ప్రతిక్రమణ చేయాలి. అతిక్రమణతోనే ప్రపంచం నడుస్తూవుంది. అతిక్రమణ ఎవరు చేస్తారు? అహంకారం, బుద్ధి రెండూ తోడైవుండి.

## 11. పురుషార్థం, ప్రాకృతిక దుర్గుణాలకు ప్రతిగా....

రాగం లేకుండా ఎవరి జీవితమూ గడిచివుండదు. జ్ఞాన ప్రాప్తి జరగనంత వరకు, రాగద్వేషాలు రెండూ కలుగుతూనేవుంటాయి. మూడవదేదీ ఉండదు.

**ప్రశ్నకర్త :** కాని దాదా, ద్వేషం అనేది రాగానికి *ఫరజంద్* (పుట్టిన బిడ్డే) కదా?

**దాదాశ్రీ :** ఔను. దానిదే *ఫరజంద్.* కానీ దాని పరిణామం. *ఫరజంద్* అంటే దాని పరిణామం. రాగం అధికంగా జరిగితే, దేనిమీదైతే రాగం ఉంటుందో అది ఎక్సెస్‌గా పెరిగితే, దాని మీద ద్వేషం కలుగుతుంది. ఏదైనా హద్దులు మీరినట్లయితే, అది మీకు అప్రియమౌతుంది. అలా అప్రియమవటమే ద్వేషం అంటే. అర్థమైందా?

**ప్రశ్నకర్త :** ఆ. అర్థమైంది.

**దాదాశ్రీ :** మీరు అర్థం చేసుకోవలసింది ఇదే, మీ రియాక్షనే వచ్చినవన్నీ అని. మీరు అతన్ని (ఎదుటివారిని) గౌరవంగా పిలిచినపుడు అతని ముఖం మాడిపోయి కనిపిస్తే, అది మన రియాక్షనే అని అర్థం చేసుకోవాలి మీరు. అప్పుడేం చెయ్యాలి? ప్రతిక్రమణ చెయ్యాలి. వేరే ఉపాయమేమీ లేదు ఈ ప్రపంచంలో. మరి ప్రపంచంలో మనుషులేం చేస్తున్నారు? అతని ముందు వీళ్ళ ముఖం చిట్లించుకునివుంటారు. అంటే, ఎలా ఉన్నదాన్ని అలాగే ఉండనిస్తున్నారు. మీరు శ్రద్ధాత్మ అయ్యారు కనుక, అర్థమయ్యేటట్లుగా మాట్లాడి, మీ తప్పుని యాక్సెప్ట్‌చేసి వదిలేయాలి. నేను జ్ఞానిపురుష్ అయ్యుండి కూడా, తప్పులన్నిటినీ యాక్సెప్ట్ చేసి కేసుని క్లోజ్ చేస్తాను.

**ప్రశ్నకర్త :** ఈర్ష్య అనేది లేకుండా చేసుకోవాలంటే ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ :** అందుకు రెండు ఉపాయాలున్నాయి. ఈర్ష్య కలిగిన తర్వాత పశ్చాత్తాప పడటం, రెండవది, ఈర్ష్య ఏదైతే కలుగుతుందో, అది మీరు చేయకండి. ఈర్ష్యలో పూర్వజన్మ పరమాణువులు నిండివుంటాయి. వాటిని యాక్సెప్ట్ చేయకపోతే, అందులో తన్మయాకారులు అవకపోతే, ఈర్ష్య ఇగిరిపోతుంది. ఈర్ష్య కలిగిన తర్వాత పశ్చాత్తాప పడటం ఉత్తమం.

**ప్రశ్నకర్త :** ఎదుటివారిని శంకించగూడదు కాని శంక కలుగుతుంది. అప్పుడు దాన్ని ఎలా పోగొట్టుకోవాలి?

**దాదాశ్రీ :** అక్కడ మళ్ళీ అతని శుద్ధాత్మను గుర్తుచేసుకుని క్షమాపణ కోరుకోవాలి. దానికి ప్రతిక్రమణ చేయాలి. ఇది ముందు చేసిన తప్పు వలన కలిగిన శంక.

అడవిలోకి పోయి, లౌకిక జ్ఞానంతో అక్కడ బందిపోట్లు వస్తారేమో అనే ఆలోచన వస్తే? లేక పులి ఎదురైతే ఏమౌతుంది? ఇలాంటి ఆలోచన వస్తే వెంటనే ప్రతిక్రమణ చేయాలి. శంక కలిగితే పరిస్థితి చెడిపోతుంది. శంక కలుగనీయకూడదు. ఏ వ్యక్తి మీదనైనా శంక కలిగితే ప్రతిక్రమణ చేయాలి. శంక అనేది దు:ఖదాయిని.

శంక కలుగగానే ప్రతిక్రమణ చేయించేయాలి. మనం ఈ బ్రహ్మాండానికి యజమాని కదా శంక ఎందుకు కలగాలి? మనుషులం కాబట్టి శంక కలుగుతుంది. కానీ తప్పు జరిగినపుడు నగదు ప్రతిక్రమణ చేయండి.

ఎవరి గురించి శంక కలిగిందో వారికి ప్రతిక్రమణ చేయండి. లేకపోతే శంక మిమ్మల్ని తినేస్తుంది.

ఎవరి గురించైనా ఉల్టాసీదా ఆలోచనలు వస్తే, వెంటనే దాన్ని కడిగివేయాలి. అలాంటి ఆలోచనలు కొద్ది సేపటికోసం ఉన్నా సరే, ఎదుటివారికి చేరుతాయి, అక్కడ అంకురిస్తాయి. నాలుగు గంటలు, పన్నెండు గంటలు లేక రెండు రోజుల తర్వాతైనా దాని ప్రభావం వారి మీద పడుతుంది. అందువలన స్పందన ప్రవాహం అటువైపు ప్రవహించగూడదు.

ఏ చెడు కార్యం కోసమైనా పశ్చాత్తాప పడితే, దానిలో 12 అణాల ఫలితం నష్టమౌతుంది. ఇక అది కాలిన తాడులా అవుతుంది, అదిచ్చే ఫలితం ఇస్తుంది. ఆ కాలిన తాడుని మరుజన్మలో అలా చెయి వేయగానే ఎగిరిపోతుంది. ఏ క్రియైనా వ్యర్థంగా పోదు. ప్రతిక్రమణ చేసినట్లయితే తాడు కాలిపోతుంది కాని డిజైన్ అలాగే ఉండిపోతుంది. కాని, తర్వాత జన్మలో ఏం చెయ్యాలి? ఒట్టిగా అలా విదిలిస్తే చాలు ఎగిరిపోతుంది.

## 12. వ్యసనాలు వదిలిపోతాయి, జ్ఞాని పద్ధతిలో

**ప్రశ్నకర్త :** నాకు సిగరెట్ తాగే చెడు అలవాటయింది.

**దాదాశ్రీ :** దాని గురించి నీవు ఇలా అనుకోవాలి, 'ఇది తప్పు. చెడ్డ పని' అని. ఎవరైనా, 'సిగరెట్ ఎందుకు తాగుతున్నావు?' అని అడిగితే, కప్పిపుచ్చవద్దు. చెడ్డది అని చెప్పాలి. లేదా భాయ్ ఇది నా బలహీనత అని చెప్పినట్లయితే ఏదో ఒక రోజు వదులుతుంది లేకపోతే వదలదు.

మనం ప్రతిక్రమణ చేస్తాం కదా. అభిప్రాయం నుంచి విముక్తులమైపోవాలి. అభిప్రాయం అలాగే ఉండిపోతే దానితో ఇబ్బందే.

ప్రతిక్రమణ చేసినవారు ప్రపంచంలో అన్నిటికన్నా ఉత్తమమైనది పొందుతారు. అంటే ఇది టెక్నికల్. సైంటిఫికల్‌గా ఇందులో అవసరం ఉండదు కానీ, టెక్నికల్‌గా అవసరం ఉంటుంది.

**ప్రశ్నకర్త :** సైంటిఫికల్‌గా ఎలా?

**దాదాశ్రీ :** సైంటిఫికల్‌గా అది దాని డిశ్చార్జ్. ఇక దానికి అవసరం ఏముంటుంది? ఎందుకంటే, మీరు వేరు, అది వేరు. ఈ మనుషులకు అంత శక్తి లేదు. ప్రతిక్రమణే చెయ్యకపోతే, అభిప్రాయం అలాగే ఉండిపోతుంది. మీరు ప్రతిక్రమణ చేస్తే అభిప్రాయం నుండి విడిగా అయిపోతారు. ఇది నిశ్చయం కదా!

ఎందుకంటే, ఎంత అభిప్రాయమైతే ఉందో, అంత మనసు ఉంటుంది. అందుకు కారణం మనసు తయారయేది అభిప్రాయంతోనే.

నేనేం చెప్పాను, ఇప్పుడు వ్యసనపరుడవైనావు. దానితో నాకేం ఇబ్బంది లేదు. కానీ దేనికి వ్యసనపరుడవైనావో దానికి భగవాన్‌తో ప్రతిక్రమణ చెయ్యి, 'హే భగవాన్! ఈ మద్యం తాగగూడదు కానీ తాగుతున్నాను. అందుకు నేను క్షమాపణ కోరుతున్నాను. మళ్ళీ దీన్ని తాగకుండా ఉండే శక్తిని నాకు ప్రసాదించు' ఈ మాత్రం చెయ్యి భాయ్. మనుషులంతా నీతో విరోధిస్తున్నారు నీవు మద్యం ఎందుకు సేవిస్తున్నావని. అరె

నువ్వలా చేసి పరిస్థితిని ఇంకా ఎక్కువ దిగజార్చుతున్నావు. వాళ్ళని నీకు వ్యతిరేకంగా తయారుచేస్తున్నావు. నేనేం చెప్తున్నాను, నువ్వెంత పెద్ద తప్పు చేసి వచ్చినా, ఈ విధంగా ప్రతిక్రమణ చెయ్యి.

**ప్రశ్నకర్త :** మీరు పొద్దున్న టీ తాగేటప్పుడు అన్నారు, నేను ప్రత్యాఖ్యానం చేసిన తర్వాత టీ తాగుతున్నాను అని.

**దాదాశ్రీ :** ఆ. నిజానికి నేను టీ తాగను. కానీ తాగే సందర్భాలు వస్తుంటాయి. అనివార్యంగా జరిగినప్పుడు ఏం చెయ్యాలి? ప్రత్యాఖ్యానం చెయ్యకుండా తాగితే అది వచ్చి అంటుకుంటుంది. అందువలన, రంగు నీళ్ళను పోయాలి కాని, నూనె రాసి. ప్రత్యఖ్యానమనే నూనె రాస్తాను, ఆ తర్వాత పచ్చ రంగు నీళ్ళను పోస్తాను. అది లోపల అంటుకోదు. అందుకే ప్రత్యాఖ్యానం తర్వాత టీ తాగాను.

దీన్ని ఇంతే అర్థం చేసుకోవాలి. ప్రత్యాఖ్యానం చేసి చెయ్యి ఈ పనులన్నీ. ప్రతిక్రమణను అతిక్రమణ జరిగినప్పుడు చెయ్యి. టీ తాగవలసివస్తే అది అతిక్రమణ కాదు. ప్రత్యాఖ్యానం చేయకపోతే, నూనె రాయకపోతే, కాస్త అంటుకుంటుంది. ఇక నూనెరాసి చెయ్యాలి కదా అన్నీ!

మనలో అలజడి తగ్గుతుంది. చూడు మనం, నెలంతా దాదాజీ యాక్సిడెంట్ సమయం వచ్చింది అనిపించింది. ఆ తర్వాత జరిగిందంతా దీపం ఆర్పేసేదే, అలా అయింది.

**ప్రశ్నకర్త :** అలాంటిదేమీ జరగదు దాదాజీ.

**దాదాశ్రీ :** లేదు అలా కాదు. 'హీరా బా' (దాదాజీ ధర్మపత్ని) పోయిప్పుడు 'ఈయన' (ఎ.ఎమ్.పటేల్) పోడా ఏమిటి? ఇదేమి వేదనీయమైన కర్మ వచ్చింది?

**ప్రశ్నకర్త :** *అశాతా వేదనీయ* (అశాంతితో కూడిన వేదన).

**దాదాశ్రీ :** నేను వేదనను అనుభవిస్తున్నానని అందరూ అనుకుంటారు కానీ, వేదన నన్ను అంటదు. తీర్థంకరులను కూడా వేదన స్పర్శించదు. నాకు హీరా బా పోయిన బాధ లేదు. నామీద ఎటువంటి ప్రభావమూ పడదు. మనుషులకు అనిపిస్తుంది

నాకు వేదనీయమైన కర్మ వచ్చిందని. నన్ను అలజడి పెట్టే వేదన కలిగిందని. కానీ నన్ను ఒక నిమిషం, ఒక సెకండు కూడా అశాతా వేధించలేదు, ఈ ఇరవై సంవత్సరాలలో. అదే విజ్ఞానాన్ని నేను మీకు ఇచ్చాను. మీరు పచ్చిగా ఉండిపోతే అది మీకే నష్టం. తెలివైనవాళ్ళయితే పచ్చిగా ఉండిపోకండి ఎప్పటికీ.

**ప్రశ్నకర్త :** అంబాలాల్ భాయ్‌నైతే స్పర్శిస్తుంది కదా? దాదా భగవాన్‌ని వేదనీయమైన కర్మ స్పర్శించకపోవొచ్చు

**దాదాశ్రీ :** లేదు. ఎవరినీ స్పర్శించదు. అటువంటిది ఈ విజ్ఞానం. ఒకవేళ స్పర్శిస్తే పిచ్చివాళ్ళే అయిపోతారు కదా. దు:ఖమంతా తెలివిలేకపోవటం వలనే. తెలివిగా ఉంటే ఈ ఫైలు కూడా స్పర్శించదు. ఎవరినీ స్పర్శించదు. దు:ఖం కలిగిందంతా తెలివి లేకపోవటం వలనే. ఈ జ్ఞానాన్ని అర్థం చేసుకుంటే ఇక దు:ఖం ఎందుకుంటుంది? అశాతా ఉండదు, శాతా కూడా ఉండదు.

## 13. ఆర్త, రౌద్ర ధ్యానంతో విముక్తి

**ప్రశ్నకర్త :** ఆర్తధ్యానం, రౌద్రధ్యానం ప్రతి క్షణమూ జరుగుతూనేవుంటుంది కదా, మరి ఆర్తధ్యానమని దేన్నంటారు, రౌద్ర ధ్యానమని దేన్ని అంటారు? దీన్ని కాస్త స్పష్టంగా చెప్పరూ.

**దాదాశ్రీ :** తాను తనను తాను కాని, మరెవరినీ మధ్యలోకి తీసుకునిరాగూడదు. ఎవరినీ నిందించకుండా తనను తాను సంభాళించుకుంటూ తన దుఖాన్ని తాను దిగమింగుతూ వుండటం ఆర్తధ్యానం, ఇతరుల మీద నిందవేయటం రౌద్రధ్యానం.

ఆర్తధ్యానమైతే తనకంటూ జ్ఞానం లేక, 'నేను చందూభాయ్‌ని' అనుకుంటూ, నాకిలా జరిగింది, లేక జరిగితే ఏమౌతుంది అనుకోవటం. కూతుళ్ళ పెళ్ళిళ్ళు నువ్వేమైనా చేయించేవాడివా? ఇరవైనాలుగు సంవత్సరాల వయసుకి వచ్చినపుడు పెళ్ళి జరిపించు. ఆమె ఐదు సంవత్సరాల వయసు నుంచే చింత పడటం ప్రారంభమౌతుంది. దీన్ని ఆర్తధ్యానం అంటారు. అర్థమైందా?

తన గురించి అంతా వ్యతిరేకంగా ఆలోచించటం, వ్యతిరేకంగా చెయ్యటం, తన బండి నడుస్తుందో లేదో, జబ్బుచేయటం కాని, చావు రావటం కాని జరిగితే ఏమౌతుంది? ఇవన్నీ ఆర్తధ్యానమని అనిపించుకుంటాయి.

రౌద్రధ్యానమంటే, ఇతరుల విషయంలో ఊహించుకోవటం, అతను నాకు నష్టం కలిగించాడు అని. అదంతా రౌద్రధ్యానం అనిపించుకుంటుంది.

ఇతరుల గురించి ఆలోచించటం, ఇతరులకు ఏదో ఒక నష్టం కలుగుతుందని అనుకోవటాన్ని రౌద్రధ్యానం అయిందని అంటారు. మనసులో బట్టలను లాగి ఇద్దామనే ఆలోచన వస్తే, లాగి ఇవ్వమని అంటాడు, అప్పటి నుంచి వినియోగదారుల చేతికి బట్ట తక్కువగా పోతుంది అని ఊహించుకుని, దానివలన డబ్బులు ఎక్కువగా వస్తాయని ఊహించుకుంటే అది రౌద్రధ్యానం అవుతుంది. ఇతరులకు నష్టం కలిగించాలనే ఆలోచన రౌద్రధ్యానం అనిపించుకుంటుంది.

ఎక్కువగా రౌద్రధ్యానం చేసికూడా, ప్రతిక్రమణ వలన అది ఆర్తధ్యానంలోకి పరివర్తన చెందుతుంది. ఇద్దరు వ్యక్తులు ఒకే రకంగా రౌద్రధ్యానం చేసారు. ఇద్దరూ అంటారు, 'ఫలానా వ్యక్తిని నేను చంపేస్తాను' అంటారు. అలా ఇద్దరు వ్యక్తులు చంపాలనే ఆలోచన చేసారు. అది రౌద్రధ్యానం అనిపించుకుంటుంది. కాని, అందులో ఒకరికి ఇంటికి వెళ్ళిన తర్వాత పశ్చాత్తాపం కలిగింది, 'నేను అలా ఎందుకు ఆలోచించాను' అని. అందువలన అతను ఆర్తధ్యానమయ్యాడు. రెండవ వాడు రౌద్రధ్యానంగా ఉండిపోయాడు.

కనుక, పశ్చాత్తాపంతో రౌద్రధ్యానం కూడా ఆర్తధ్యానం అయిపోతుంది. పశ్చాత్తాపం వలన నరకగతి ఆగిపోతుంది. తిర్యంచ గతి కలుగుతుంది. ఎక్కువగా పశ్చాత్తాపపడితే అది ధర్మధ్యానంగా తయారౌతుంది. ఒకసారి పశ్చాత్తాపపడితే ఆర్తధ్యానమౌతుంది, మళ్ళీమళ్ళీ పశ్చాత్తాపపడితే ధర్మధ్యానమౌతుంది. అంటే, క్రియ అలాగే ఉంది కాని ధ్యానం మారిపోయింది.

**ప్రశ్నకర్త :** మనం విడిగా ఉంటూ ప్రతిక్రమణ చేసినట్లయితే దాన్నేమంటారు?

**దాదాశ్రీ :** అలా చేస్తే మీరు శుద్ధాత్మ అవుతారు. కానీ ఈ పుద్గల్ (భౌతిక స్థితి) నుంచి విడుదలవాలి కదా. దానితో ప్రతిక్రమణ చేయించనంత వరకు విడుదలవదు. అంటే, పుద్గల్‌ని (భౌతిక శరీరాన్ని) ధర్మధ్యానంలోకి తీసుకునిరానంత వరకు ముక్తి లభించదు. ఎందుకంటే భౌతికంగా శుక్లధ్యానం జరగదు. అందువలన భౌతిక శరీరాన్ని ధర్మధ్యానంలో ఉంచు. అంటే మళ్ళీమళ్ళీ ప్రతిక్రమణ చేయించాలి. ఎన్నిసార్లు ఆర్తధ్యానమైతే, అన్నిసార్లు ప్రతిక్రమణ చేయిస్తుండాలి.

ఆర్తధ్యానం పూర్వపు అజ్ఞానం వలన జరుగుతుంది. కనుక 'మీరు' దానితో ప్రతిక్రమణ చేయించాలి.

**ప్రశ్నకర్త :** ఇతరుల దోషాలను చూడటం మొదలుపెడితే ఆర్తధ్యానం రౌద్రధ్యానం అవుతుందా?

**దాదాశ్రీ :** ఔను. లోపల ఇతరుల దోషాలను చూసే సరుకుని నింపుకుని వచ్చాడు కనుకనే అలా చూస్తాడు. అయినా అతను తానుగా దోషంలోకి రాడు. అతను ప్రతిక్రమణ చేయాలి అలా ఎందుకు అవుతోంది అని. అలా అవగూడదు. అంతే చాలు. ఎంత సరుకు నిండి ఉందో అదంతా అలాగే బయటకు వెళ్ళిపోతుంది. దీన్నే మనం సాధారణ భాషలో, 'నిండివున్న సరుకు' అంటాము.

రాత్రి పదకొండున్నరకి పది పన్నెండు మంది వచ్చి, 'చందూభాయ్ ఉన్నారా' అని పిలిచారనుకోండి, మీరేం చేస్తారు? మీ ఊరి నుంచి వచ్చారు, అందులో ఇద్దరు ముగ్గురు మీకు తెలిసినవాళ్ళు, మిగిలినవాళ్ళు వాళ్ళకి తెలిసినవాళ్ళు. రాత్రి పదకొండున్నరకి వచ్చి పిలిచినవాళ్ళకి మీరేం చెప్తారు? తలుపులు తీస్తారా తియ్యరా?

**ప్రశ్నకర్త :** ఆ. తీస్తాము.

**దాదాశ్రీ :** మరి ఏమంటారు వాళ్ళతో? వెనక్కి తిరిగిపోండి అని అంటారా?

**ప్రశ్నకర్త :** లేదు లేదు. వెనక్కి వెళ్ళిపోండి అని ఎలా అంటాము?

**దాదాశ్రీ :** మరి ఏమని అంటారు?

**ప్రశ్నకర్త :** లోపలికి పిలుస్తాము, 'లోపలికి రండి' అని.

**దాదాశ్రీ :** 'రండి లోపలికి వచ్చేయండి, లోపలికి వచ్చేయండి' మన సంస్కారం కదా. అందువలన, 'లోపలికి విచ్చేయండి' అని అందరినీ సోఫా సెట్ మీద కూర్చోబెడతారు. సోఫా మీద పిల్లవాడు నిద్రపోతుంటే గబగబా ఎత్తుకుని, సోఫా మీద కూర్చోబెడతారు. కాని మనసులో మాత్రం, 'ఈ సమయంలో ఎక్కడి నుంచి వచ్చారు వీళ్ళు' అనుకుంటారు.

అప్పుడది ఆర్తధ్యానమవదు, రౌద్రధ్యానమౌతుంది. ఎదుటివారి పట్ల సరైన భావన ఉండకపోవటం. ఆర్తధ్యానమంటే తన బాధని తాను అనుభవించటం. ఇక్కడ ఇతరుల మీద బ్లేమ్ వేసారు (ఆరోపణ), 'ఈ సమయంలో ఎక్కడి నుంచి వచ్చారు' అని.

ఆ తర్వాత కూడా మీరేమంటారు? మీ సంస్కారం మిమ్మల్ని వదిలిపెట్టదు కదా? నెమ్మదిగా అంటావు, 'కొంచెం.... కొంచెం.... కొంచెం' అరె, కాని అదేమిటి? 'కొంచెం టీ...' అంటారు అప్పుడు. వాళ్ళు ఒకవేళ మొఖమాటం లేకుండా మాట్లాడేవాళ్ళయితే, 'చందూభాయ్, ఈ సమయంలోనా, టీ ఏమీ వద్దులే. కిచిడీ, కడీ చేస్తే ఎక్కువే' అంటారు. ఇక చూడు నీ ధర్మపత్ని పరిస్థితి. వంటింట్లో ఏమౌతుంది?

ఇప్పుడిక భగవాన్ ఆజ్ఞ ఏమిటి? మోక్షానికి వెళ్ళాలనుకునేవారు ఏం చెయ్యాలి? ఎక్కడి నుంచి వచ్చారు వీళ్ళు అనే భావన వచ్చేస్తుంది ఎవరికైనా. ఇప్పుడీ దుష్టకాల ప్రభావం అలా ఉంది, పరిస్థితి అలా ఉంది, కనుక అలాంటి ఆలోచనలు వస్తాయి. ధనికుడికైనా అటువంటి ఆలోచనే వస్తుంది.

నువ్వు లోపల అలా ఎందుకు ఊహించుకుంటావు? బయటకు బావుంటావు, లోపల అలా ఊహించుకుంటూవుంటావు. అంటే మీరు అలా మంచిగా పిలవటం అంటే పూర్వజన్మ ఫలాన్ని అనుభవిస్తున్నారు, వచ్చే జన్మ కోసం ఒక కొత్త కర్మబంధాన్ని తయారుచేసుకుంటున్నారు. లోపల, 'ఎక్కడి నుంచి వచ్చారు వీళ్ళు' అనే ఆలోచన వలన వ్యతిరేక కర్మ బంధాన్ని వేసుకుంటున్నారు.

కనుక, అప్పుడు మీరు భగవాన్‌ని క్షమాపణ కోరుకుంటూ, 'భగవాన్ నేను తప్పు చేసాను. ఈ పరిస్థితినిబట్టి అలా అనేసాను కానీ అది నా ఇచ్ఛ కాదు. వాళ్ళు ఉన్నా మంచిదే' అలా అని మీరు కడిగేసుకోండి. అది మీ పురుషార్థమౌతుంది.

అలా జరుగుతుంది. పెదపెద్ద సంయమాన్ని పాటించేవారికి కూడా జరుగుతుంది. ఈ కాలమే అంత విచిత్రమైనది. కానీ మీరు కడిగేసుకుంటే, మీకు అలాంటి ఫలితం వస్తుంది.

**ప్రశ్నకర్త :** సామాన్యంగా గంటలో ఐదు నుంచి ఇరవై ఐదు అతిక్రమణలు జరుగుతాయి.

**దాదాశ్రీ :** వాటన్నిటినీ కలిపేయండి. ఒకేసారి కూడా చేయవచ్చు. వాటన్నిటికీ ఒకేసారి ప్రతిక్రమణ చేస్తున్నాను అనండి.

**ప్రశ్నకర్త :** అదెలా చేయాలి. ఏమని అనాలి?

**దాదాశ్రీ :** అతిక్రమణలు చాలా అయ్యాయి కనుక వాటన్నిటికీ సామూహిక ప్రతిక్రమణ చేస్తాను. తప్పు చెప్పుకుని, ఈ తప్పుకి సామూహిక ప్రతిక్రమణ చేస్తాను అని చెప్తే తీరిపోతుంది. ఇంకా ఏమైనా మిగిలిపోతే వాటిని కడిగేసుకోండి. తర్వాత కడిగేసుకోండి కాని, ఆ సమయంలో సమయాన్ని వృధా చేయకండి. సమయం చెడిపోతే అన్నీ మిగిలిపోతాయి. అలజడి చెందవలసిన అవసరం లేదు.

## 14. మాలిన్యాల గదిలో నుంచి తొలగించండి

**ప్రశ్నకర్త :** ఎవరి మీదైనా బాగా కోపం వచ్చి, ఏదో అనటం వలన తగ్గిపోతే, ఆ మాట్లాడినదానికి మళ్ళీ మళ్ళీ గుండెల్లో మంటపెడుతుంటే, అందుకు ఒకటి కంటే ఎక్కువ ప్రతిక్రమణలు చేయవలసివుంటుందా?

**దాదాశ్రీ :** అందులో, రెండు మూడుసార్లు హృదయపూర్వకంగా చేసినట్లయితే, అది చాల మంచిగా జరిగినట్లయితే అంతా పోతుంది. 'హే దాదా భగవాన్! భయంకరమైన సంకటం వచ్చింది. కోపం అధికంగా వచ్చింది. ఎదుటిమనిషికి ఎంత బాధ కలిగివుండాలి! అందుకు క్షమాపణ కోరుతున్నాను. మీ సాక్షిగా నేను ఎంతో ఎక్కువగా క్షమాపణ కోరుతున్నాను.

**ప్రశ్నకర్త :** ఎవరితోనైనా అవసరమైనదానికన్నా చాల ఎక్కువ వివాదం వచ్చినట్లయితే మన లోపల భేదం పెరుగుతూవుంటుంది. ఎవరితోనైనా ఒకటి అర సార్లు వివాదం జరిగితే, అందుకు రెండు, మూడు సార్లు అలా ఎక్కువసార్లు ప్రతిక్రమణ చెయ్యవలసివుంటుందా లేక ఒకేసారికి అంతా పోతుందా?

**దాదాశ్రీ :** ఎంత వీలైతే అంత చేయండి. చివరకు అన్నిటికీ సామూహికంగా చెయ్యండి. చాలా ప్రతిక్రమణలు పేరుకుపోయినట్లయితే, సామూహిక ప్రతిక్రమణ చేయాలి, 'ఈ అన్ని కర్మలకు వేరు వేరుగా ప్రతిక్రమణ చేయలేకపోతున్నాను. వీటన్నితోను నేను ప్రతిక్రమణ చేస్తున్నాను' అని. మీరు దాదా భగవాన్‌కి చెప్పండి. అది చేరుకుంటుంది.

**ప్రశ్నకర్త :** మనం ఎదుటి మనిషి మీద కోపం తెచ్చుకున్న, వెంటనే ప్రతిక్రమణ చేసినప్పటికీ, మన కోపం ప్రభావం ఎదుటివారి మీద వెంటనే పోదు కదా?

**దాదాశ్రీ :** అది పోయిందా లేదా అన్నది మీరు చూడవద్దు. మీరు మీ బట్టలను ఉతికి శుభ్రం చేసుకోవాలి. మీకు లోపల బాగుండకపోయినా జరగిపోతుంటుంది కదా.

**ప్రశ్నకర్త :** క్రోధం వస్తుంటుంది.

**దాదాశ్రీ :** అందుకే మీరు అది చూడకండి. మీరు ప్రతిక్రమణ చేస్తూ వుండండి. 'చందూభాయ్, ప్రతిక్రమణ చెయ్యి' అనండి. ఇక అతను బట్టలను ఎలా పాడుచేసుకుంటాడో అలాగే ఉతుక్కుంటాడు. ఎక్కువగా ద్వంద్వంలో పడవద్దు. లేదంటే మళ్ళీ నష్టపోతారు.

**ప్రశ్నకర్త :** ఇప్పుడు నిందించాడు. అప్పుడతనికి జాగృతి లేదేమో కాని, నింద జరిగింది, లేదా కోపం వచ్చింది, ఆ సమయంలో నింద జరిగిపోతుంది కదా.

**దాదాశ్రీ :** దాన్నే కషాయం (మలినం, అవగుణాలు) అంటారు. కషాయం వచ్చింది అంటే, ఇతరుల వశంలోకి వెళ్ళిపోయారు. ఆ సమయంలో అతను

అన్నప్పటికీ, అతనికి తెలుసు 'అంతా తప్పుగా జరిగిపోతూవుంది' అని. ఒక్కోసారి అర్థమౌతుంది, ఒక్కోసారి ఏమాత్రం అర్థం కాదు, అలాగే వెళ్ళిపోతుంది. మళ్ళీ కాసేపటికి అర్థమౌతుంది. దాని అర్థమేమిటంటే, అది జరిగినప్పుడు ఆ 'క్షణం' కూడా అతనికి తెలుసు అన్నమాట.

**ప్రశ్నకర్త :** మా ఆఫీసులో ముగ్గురు నలుగురు సెక్రటరీలు ఉన్నారు. వాళ్ళకి ఇలా చెయ్యి అని చెప్పినప్పటికీ, ఒకసారి, రెండుసార్లు, మూడుసార్లు, నాలుగుసార్లు అలా తప్పులు చేస్తూనేవుంటారు. ఇక కోపం వస్తుంది. ఏం చెయ్యాలి దానికి?

**దాదాశ్రీ :** మీరు శుద్ధాత్మ అయ్యారు కదా. ఇక మీకు ఎక్కడ కోపం వస్తుంది? కోపం వచ్చేది చందూభాయ్‌కి. ఆ చందుభాయ్‌తో మీరు, 'ఇప్పుడు దాదాజీ దొరికారు కదా కాస్త కోపాన్ని తగ్గించుకో' అని చెప్పండి.

**ప్రశ్నకర్త :** కానీ, ఆ సెక్రటరీలలో ఏమాత్రం మార్పు రావటంలేదు. దానికేం చెయ్యాలి? సెక్రటరీకి ఏమైనా చెప్పాలి కదా. లేకుంటే వాళ్ళు అలాగే తప్పుల మీద తప్పులు చేస్తూనేవుంటారు. వాళ్ళు పని సరిగ్గా చేయరు.

**దాదాశ్రీ :** అది, మీరు చందూభాయ్‌తో చెప్పండి, 'వాళ్ళని కాస్త కోప్పడు, సమభావంతో పనిజరిగేటట్లుగా కోప్పడు' అని. నాటకీయంగా కోప్పడటం చేయాలి. ఇలా చేస్తే నీ సర్వీస్ ఎలా నడుస్తుంది, అని అలా చెప్పాలి.

**ప్రశ్నకర్త :** కాని అప్పుడు అతనికి బాధ కలుగుతుంది, మీరేమో ఇతరులకు బాధ కలిగించవద్దని అన్నారు.

**దాదాశ్రీ :** బాధ కలుగదు! మీరు నాటకీయంగా చెప్పినట్లయితే, అతని మనసులో కేవలం జాగృతే వస్తుంది, అతని నిశ్చయంలో మార్పు వస్తుంది. మీరు బాధ కలిగించటం లేదు. బాధ ఎప్పుడు కలుగుతుంది? మీ ఉద్దేశ్యం బాధ కలిగించటం అయినప్పుడు. అంతేకాని, అతన్ని సరైన దారిలో పెట్టేటప్పుడు కాదు. అందువలన బాధ అనేది ఉత్పన్నమవదు.

కోపాన్ని జ్ఞాత దృష్టిలో చూస్తే కోపం వెళ్ళిపోతుంది. ఆ పరమాణువులు పరిశుద్ధమై వెళ్ళిపోతాయి. అంతే మీ బాధ్యత.

**ప్రశ్నకర్త :** కోపం చూపించిన తర్వాత ప్రతిక్రమణ చేస్తే అది పురషార్థమౌతుందా లేక పరాక్రమమా?

**దాదాశ్రీ :** అది పురషార్థమౌతుంది. పరాక్రమం కాదు.

**ప్రశ్నకర్త :** మరి పరాక్రమమని దేన్ని అంటారు?

**దాదాశ్రీ :** పరాక్రమమనేది ఈ పురుషార్థం కంటే కూడా ఇంకా ముందుకు వెళ్ళినది. ఇది మంట పెడుతుంటే మందు రాసినట్లు. దాన్ని పరాక్రమమని ఎలా అంటాము? ఇవన్నీ అర్థం చేసుకోవాలి, ఆ అర్థం చేసుకునేవాడిని అర్థం చేసుకోవాలి. దాని పేరు పరాక్రమం. ప్రతిక్రమణ చేయటం పురుషార్థమౌతుంది. ఆఖరికి ప్రతిక్రమణ చేసి చేసి పదాల జంఝూటమంతా తగ్గిపోతుంటుంది. అన్నీ తగ్గిపోతుంటాయి వాటంతటవే. నియమం ప్రకారమే అంతా తగ్గిపోతుంది. సహజసిద్ధంగానే అంతా అంతరించిపోతుంది. అన్నిటికన్నా ముందు అహంకారం పోతుంది. ఆ తర్వాత మిగతావన్నీ పోతాయి. అన్నీ అవే వెళ్ళిపోతాయి వాటి ఇంటికి. ఇక లోపల చల్లగా ఉంటుంది. ఇప్పుడు లోపలంతా చల్లబడుతుంది కదా?

ప్రతిక్రమణతో కర్మలను నశిస్తాయి. కర్త లేకపోవటం ఇది. అది సంపూర్ణంగా నశిస్తాయి. కర్త లేకపోవటం వలన ఆ కర్మని మీరు అనుభవిస్తున్నారు. కర్త లేని కారణంగా మీరు భోక్త అయ్యారు కనుక అవన్నీ నశిస్తాయి. ఈ ప్రపంచంలో మనుషులు, కర్త లేని సమయంలో వాళ్ళే భోక్త. అందువలన ఒకవేళ ప్రతిక్రమణ చేస్తే అతని కర్మ కాస్త వదులౌతుంది కాని పూర్తిగా పోదు. ఫలితం రాకుండా మానదు, మీ విషయంలో ఆ కర్మ నాశనమే జరుగుతుంది.

ఎవరి తప్పులూ కనిపించకపోతే అది సర్వవిరతి దశ అని తెలుసుకోండి, ప్రపంచంలో ఉన్నప్పటికీ. ఆ విధంగా ఈ 'అక్రమ విజ్ఞాన' సర్వవిరతి దశ భిన్నమైనది. ప్రపంచంలో కూర్చొని, తలకి నూనె రాసుకుని, చెవుల్లో సువాసన నూనె వేసుకుని తిరుగుతున్నావంటే, అటువంటి వాళ్ళకి ఎవరి దోషమూ కనిపించదు.

వాళ్ళు వీతద్వేషులు (ద్వేషరహితులు) అయిపోయారు. వాళ్ళని ఏకవతారి అంటారు. వీతద్వేషంలో ఇంకా పచ్చిగానే ఉన్నవాళ్ళకి ఇంకా మరో రెండు మూడు జన్మలుంటాయి.

## 15. భావ అహింసా మార్గంలో....

**ప్రశ్నకర్త :** మోక్షానికి పోయే ముందు, ఏ జీవితోనైనా ఏమైనా ఇచ్చిపుచ్చుకునేవి మిగిలివుంటే, ఒకవేళ దానికి మనం ప్రతిక్రమణ చేస్తూవుంటే వాటి నుంచి విముక్తి కలుగుతుందా?

**దాదాశ్రీ :** ఆ.

**ప్రశ్నకర్త :** కాని మరి దానికోసం ఎలా చెప్పాలి?

**దాదాశ్రీ :** ఏయే జీవులకు నా వలన బాధ కలిగిందో అవన్నీ నన్ను క్షమించుగాక.

**ప్రశ్నకర్త :** జీవాలకు మాత్రమేనా?

**దాదాశ్రీ :** జీవాలకు మాత్రమే.

**ప్రశ్నకర్త :** అందులో మరి వాయు కాయాలు, తేఉ (అగ్ని) కాయాలు అన్ని జీవాలూ వస్తాయా?

**దాదాశ్రీ:** అన్నీ అని చెప్పానుగా. అంటే అందులోకి అన్నీ వస్తాయి.

**ప్రశ్నకర్త :** తెలియకుండా ఏ జీవి కైనా హింస కలిగించినట్లయితే ఏం చెయ్యాలి?

**ద్రాదాశ్రీ :** తెలియకుండానే హింస జరిగి, అది మీకు తెలిసిన తర్వాత వెంటనే పశ్చాత్తాపం చెందాలి, అలా జరిగివుండకుండా వుండాల్సిందని. మరోసారి అలా జరగకుండా జాగృతిలో ఉండాలి. అలాంటి ఉద్దేశ్యం పెట్టుకోవాలి. భగవాన్ అన్నారు, ఎవరినీ చంపకూడదు అనే భావాన్ని ధృఢంగా పెట్టుకోవాలి. ఏ జీవికైనా ఏమాత్రమైనా బాధ కలిగించకూడదు. ఏ జీవికీ ఏ మాత్రం బాధ కలిగించకూడదు అనే భావనలో

రోజుకి ఐదుసార్లు ఉండాలి. 'మనోవాక్కాయకర్మలతో ఏ జీవికీ ఏమాత్రమైనా బాధ కలుగకూడదు' అని ఉదయాన ఐదుసార్లు అనుకుని, ప్రాపంచిక కార్యకలాపాలను మొదలుపెట్టినట్లయితే బాధ్యత తగ్గిపోతుంది. ఎందుకంటే భావం కలిగించుకునే అధికారం మనకి ఉంది కానీ క్రియ మన చేతుల్లో లేదు.

**ప్రశ్నకర్త :** పొరపాటున జరిగినా పాపం అంటుకుంటుంది కదా?

**దాదాశ్రీ:** పొరపాటున నిప్పు ముట్టుకుంటే ఏమౌతుంది?

**ప్రశ్నకర్త :** కాలుతుంది.

**దాదాశ్రీ:** చిన్నపిల్లవాడికైనా కాలుతుందా?

**ప్రశ్నకర్త :** కాలుతుంది.

**దాదాశ్రీ:** అతనికీ కాలుతుంది? అంటే ఏదీ వదలదు? తెలియక చేసినా, తెలిసి చేసినా, దేన్నీ వదిలిపెట్టదు.

**ప్రశ్నకర్త :** ఎవరైనా మహాత్ముడికి రాత్రిపూట దోమలు కుడితే అతను లేచి వాటిని చంపటం మొదలుపెడితే ఏమనాలి?

**దాదాశ్రీ:** భావం చెడిందని అనాలి. జ్ఞానం జాగృతి అనిపించుకోదు.

**ప్రశ్నకర్త :** దాన్ని హింసాత్మక భావం అని అనాలా?

**దాదాశ్రీ:** హింసాత్మక భావమేమిటి, అంతకు ముందు ఉన్నట్లుగానే తయారయ్యాడు. కాకపోతే, ప్రతిక్రమణతో వదిలిపోతుంది.

**ప్రశ్నకర్త :** రెండవ రోజు కూడా అలాగే చేస్తే?

**దాదాశ్రీ:** అరె, వందసార్లు చేసినా ప్రతిక్రమణతో కడిగివేయబడుతుంది.

చంపాలనే ఆలోచనే వద్దు. ఏదైనా జీవి మీకు నచ్చకపోతే దాన్ని బయట వదిలి రండి. తీర్థంకరులు, 'చంపటం' అనే పదాన్నే తీసివేయమని అన్నారు. 'చంపటం' అనే మాటని ఉచ్చరించటం కూడా చేయవద్దు. 'చంపటం' అనేది ప్రమాదకరమైన

పదం. ఎంత ఎక్కువగా అహింసావాది అవాలంటే, పరమాణువుల వరకు అహింసాత్మకం అవాలి.

**ప్రశ్నకర్త :** భావహింస, ద్రవ్యహింసల పరిణామం ఒకేలా కలుగుతుందా?

**దాదాశ్రీ:** భావహింస ఫొటోని వేరెవరూ చూడలేరు. సినిమా లాగా, ఈ సినిమా నడుస్తుంటుందే, దాన్ని మనం చూస్తుంటాం. అదంతా ద్రవ్యహింసే. భావహింస సూక్ష్మరూపంలో ఉంటుంది, ద్రవ్యహింస అయితే కనపడుతుంది. ప్రత్యక్షంగా మనోవాక్కాయకర్మలతో ఈ జగత్తులో కనిపించేది, అది ద్రవ్య హింస. జీవులను రక్షించాలి అని మీరంటారు. అవి బ్రతికినా బ్రతకకపోయినా దానికి బాధ్యులు మీరు కారు. ఈ జీవులను రక్షించాలి అని మీరు అనవచ్చు. అంతే అంతవరకే మీరు చెయ్యవలసింది. అయినా హింస జరిగితే దానికి బాధ్యులు మీరు కారు. హింస జరిగినందుకు పశ్చాత్తాపం, అందుకు ప్రతిక్రమణ చేస్తే మీ బాధ్యతంతా లేకుండా పోతుంది.

**ప్రశ్నకర్త :** మీ పుస్తకంలో, 'మనోవాక్కాయకర్మలతో ఏ జీవికీ కొంచెం కూడా బాధ కలిగించగూడదు' అని చదివాను. కాని నేను రైతుని. కనుక, పొగాకు పంట వేసినపుడు, ప్రతి మొక్క లేత ఆకుని, అంటే దాని గొంతుని తెంపివేయవలసివస్తుంది. అయితే దాని వలన దానికి బాధయితే కలిగింది కదా? అందుకు పాపం తగులుతుంది కదా? ఆ విధంగా లక్షలాది మొక్కల గొంతులను నులిపివేస్తాము. మరి ఈ పాపానికి నివారణ ఏమిటి?

**దాదాశ్రీ:** మనసులోపల, అనుకోవాలి, ఇలా వ్యవసాయం చేసే వంతు నాకెందుకు వచ్చింది అని. అంతే. మొక్క నుంచి లేత ఆకులను తెంచవచ్చు కాని, మనసులో పశ్చాత్తాపం కలగాలి, 'ఇలాంటి వ్యాపకం నా వాటాకి ఎందుకు వచ్చింది? అలా చేసేది కాదు' అని మనసులో ఉండాలి అంతే.

**ప్రశ్నకర్త :** కాని అది పాపమే కదా?

**దాదాశ్రీ:** అద్దైతే పాపమే. అది మీరు చూడవద్దు. జరుగుతున్న పాపాన్ని మీరు చూడవద్దు. 'ఇది జరిగివుండకూడదు' అని మీరు నిర్ణయించుకోవాలి, నిశ్చయించుకోవాలి. ఇలాంటి వ్యాపకం ఎందుకు వచ్చింది? వేరే ఏద్దైనా మంచి పని దొరికివుంటే, మీరు ఇలా చేసివుండేవారు కాదు. ముందు పశ్చాత్తాపమనేది ఉండేది కాదు. దీన్ని తెలుసుకునేంత వరకు, పశ్చాత్తాపం కలుగలేదు. ప్రతి మొక్కనీ ఆనందంగా పీకి పడేస్తుండేవారు. మీకు అర్థమౌతోందా? నేను చెప్పినట్లుగా చేయండి. మీ బాధ్యతంతా నాదే. మొక్కలను పీకి పారెయ్యి, ఏం పరవాలేదు. పశ్చాత్తాపపడాలి, ఈ పని నా వాటాకి ఎందుకు వచ్చింది అని.

వ్యవసాయంలో జంతువులు చచ్చిపోతాయి. ఆ దోషమైతే అంటుకుంటుంది కదా. అందువలన వ్యవసాయం చేసేవారు ప్రతిరోజు ఐదు పది నిమిషాలు భగవాన్‌ని ప్రార్థించండి, 'జరిగిన తప్పుకి క్షమాపణ కోరుతున్నాను' అని. రైతులతో అంటాను, నువ్వీ వ్యవసాయం చెయ్యాలి, అందులో జీవరాశులు మరణిస్తాయి, అందుకోసం ఇలా ప్రతిక్రమణచెయ్యి అని. కాబట్టి చేస్తున్న తప్పుతో నాకు పనిలేదు. కానీ దాని కోసం నువ్వు ఇలా ప్రతిక్రమణ చెయ్యి.

**ప్రశ్నకర్త :** 'మనోవాక్కాయకర్మలతో ఏ జీవికీ బాధ కలుగకూడదు' అనే వాక్యాన్ని మీరు ఇచ్చారు. ఉదయం ఇది అంటే సరిపోతుందా సరిపోదా?

**దాదాశ్రీ:** అది ఐదుసార్లు అనాలి కాని, అది చెప్పేటప్పుడు మీ స్థితి ఎలా ఉండాలంటే, డబ్బులు లెక్కపెట్టేటప్పుడు ఉండే మనోస్థితి. అలా చెప్పాలి. రూపాయలు లెక్కపెట్టుకునేటప్పుడు మీ చిత్తం ఎలా ఉంటుందో, ఎలాంటి అంత:కరణం ఉంటుందో, అలా ఉండాలి అది చెప్పే సమయంలో.

## 16. దుఖానికి హేతువైన వైరం వసూలు....

**ప్రశ్నకర్త :** మనం ప్రతిక్రమణ చేయకపోతే, ఎదుటివారికి తిరిగి చెల్లించేందుకు వాళ్ళ దగ్గరికి పోవలసివుంటుంది కదా?

**దాదాశ్రీ:** లేదు చెల్లించాల్సిన పని లేదు. మీరు బంధంలో ఉంటారు. ఎదుటివారితో మీకు ఇచ్చిపుచ్చుకునేదేమీ ఉండదు.

**ప్రశ్నకర్త :** కానీ మనం చెల్లించాలి కదా?

**దాదాశ్రీ:** అందుకే మీరే ఆ బంధంలో ఉన్నారు. అందువలన మీరు ప్రతిక్రమణ చేయాల్సివుంటుంది. ప్రతిక్రమణతో పోతుంది. అందుకే కదా మీకు ఒక ఆయుధాన్ని ఇచ్చాను కదా, ప్రతిక్రమణ!

**ప్రశ్నకర్త :** మనం ప్రతిక్రమణ చేసి వైరాన్ని లేకుండా చేసుకుంటాము కాని ఎదుటి మనిషి వైరాన్ని పెట్టుకునేవుంటే?

**దాదాశ్రీ:** భగవాన్ మహావీర్ మీద ఎంత మంది రాగాన్ని పెట్టుకున్నారు, ఎంత మంది ద్వేషాన్ని పెట్టుకున్నారు? దాని వలన మహావీర్‌కి ఏమౌతుంది? వీతరాగులను ఏమీ అంటుకోదు. వీతరాగులు అంటే శరీరం మీద నూనె రాసుకోకుండా బయట తిరుగుతుంటారు, మిగతావాళ్ళంతా నూనె రాసుకుని తిరుగుతారు. నూనెవాళ్ళకి మట్టి అంటుకుంటుంది.

**ప్రశ్నకర్త :** ఇద్దరు వ్యక్తుల మధ్య పెరిగిన వైరం ఏదైతో ఉందో, రాగద్వేషాలు పెరిగాయో, నేను వాటి నుండి ప్రతిక్రమణతో బయటపడతాను కాని, రెండవ మనిషి వైరాన్ని వదలకుండానే ఉంటే, తర్వాత జన్మలో ఆ రాగద్వేషాల లెక్కలు తేల్చుతాడా? ఎందుకంటే, అతను ఆ వైరాన్ని కొనసాగించాడు కదా?

**దాదాశ్రీ:** ప్రతిక్రమణతో అతనితో వైరం తగ్గిపోతుంది. ఒకసారికి ఉల్లిపాయ పొర ఒకటి పోతుంది, రెండవ పొర, ఇంకా ఎన్ని పొరలున్నాయో అన్నీ పోతాయి. అర్థమైందా మీకు?

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ చేస్తున్న సమయంలోనే అతిక్రమణ కూడా జరిగితే ఏం చెయ్యాలి దానికి?

**దాదాశ్రీ:** మళ్ళీ కాసేపటి తర్వాత చేయండి. చెలరేగుతున్న మంటలను ఆర్పటానికి వెళ్ళారు మీరు, అప్పుడు మరో టపాకాయ పేలితే మళ్ళీ వెళ్ళాలి మీరు. కాసేపటి తర్వాత వెళ్ళి ఆర్పాలి. టపాకాయలైతే పేలుతూనేవుంటాయి. దాన్నే ప్రపంచం అంటారు.

అతను వ్యతిరేకంగా ఏమైనా చేస్తే, అవమానం చేసినా మనం రక్షిస్తాం. ఒక అన్న నన్ను విరోధించటం మొదలుపెట్టాడు. నేను అందరితో చెప్పాను, ఒక్క అక్షరం కూడా వ్యతిరేకంగా ఆలోచించవద్దని, ఒకవేళ వ్యతిరేకమైన ఆలోచన వస్తే ప్రతిక్రమణ చేయమని. వాళ్ళు మంచివాళ్ళే కానీ ఎవరి ఆధీనంలో ఉన్నారు? కషాయం ఆధీనంలో ఉన్నారు. వాళ్ళు ఆత్మ ఆధీనంలో లేరు. ఆత్మ ఆధీనంలో ఉన్నవాళ్ళు అలా ఎదురుగా మాట్లాడరు. కనుక కషాయ ఆధీనంలోకి వెళ్ళిన మనిషి ఎలాంటి తప్పు చేసినా, అతను క్షమార్హుడు. అతను పాపం తన ఆధీనంలోనే లేడు. అతను కషాయం చేస్తుంటే, మీరు తాడుని కాస్త వదులు చేయాలి. లేకపోతే ఆ సమయంలో అంతా వ్యతిరేకంగానే జరిగిపోతుంది. కషాయం ఆధీనం అంటే, ఉదయించిన కర్మ ఆధీనంలో. ఎలా ఉదయిస్తే అలాగే తిరుగుతాడు.

## 17. సంయమనం, మూలకారణం అభిప్రాయం కోసం

ఎదుటి మనిషి ఎలాంటివాడైనా, మంచి ఉద్దేశ్యంతో లేక చెడ్డ ఉద్దేశ్యంతో మీ దగ్గరికి వస్తే, అతనితో మీరు ఎలా వ్యవహరించాలన్నది మీరు చూడాలి. ఎదుటి మనిషి స్వభావం వంకరదైతే, ఆ వంకర స్వభావంతో మీరు తలపడకూడదు. అతని స్వభావమే దొంగతనమైయ్యుండి, మీరు పది సంవత్సరాలుగా అతను దొంగతనం చేయటం చూస్తూవస్తున్నట్లయితే, అతను మీ దగ్గరకు వచ్చి మీ కాళ్ళ మీద పడ్డప్పటికీ మీరు అతని విశ్వసించాలా? లేదు. దొంగతనం చేసే మనిషిని మీరు క్షమించి, నువ్వు పో నిన్ను వదిలేసా, నా మనసులో నీమీద ఏమీ లేదు అనవచ్చు కాని, అతని మీద నమ్మకం పెట్టుకోకూడదు, అతనితో సాంగత్యం కూడా పెట్టుకోకూడదు. అలా జరిగినప్పటికీ అతని సాంగత్యంలో ఉంటూ అతన్ని నమ్మకుండా ఉంటే అదీ తప్పే అవుతుంది. వాస్తవానికి సాంగత్యమే పెట్టుకోవద్దు, ఒకవేళ పెట్టుకుంటే పక్షపాతంతో ఉండవద్దు. ఏం జరిగితే అదే సరి అనే అభిప్రాయంలో ఉండాలి.

**ప్రశ్నకర్త :** అయినప్పటికీ దురభిప్రాయం కలిగినట్లయితే ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ:** అలా కలిగితే క్షమాపణ కోరుకోవాలి. ఎవరి పట్లయితే దురభిప్రాయం కలిగిందో వారిని క్షమాపణ కోరాలి.

**ప్రశ్నకర్త :** మంచి అభిప్రాయాన్ని పెట్టుకోవాలా వద్దా?

**దాదాశ్రీ:** ఏ అభిప్రాయమూ పెట్టుకోవద్దు. ఒకవేళ పెట్టుకుంటే దాన్ని తుడిచేయండి. దాన్ని తుడిచేసే సాధనం ఉంది మీ దగ్గర. ఆలోచన-ప్రతిక్రమణ-ప్రత్యాఖ్యానం అనే 'అమోఘమైన శస్త్రం'.

**ప్రశ్నకర్త :** లోతుగా పడ్డ అభిప్రాయాన్ని ఎలా తుడిచేయాలి?

**దాదాశ్రీ:** దాన్ని తుడిచేయాలి అనే నిర్ణయం తీసుకున్న తర్వాతనుంచే తుడిచేయటం ప్రారంభమౌతుంది. బాగా లోతుగా ఉన్నవాటిని ప్రతి రోజూ రెండు రెండు గంటలసేపు పీకేస్తూవుంటే అవి తుడిచిపెట్టుకునిపోతాయి. ఆత్మ ప్రాప్తి తర్వాత పురుషార్థ ధర్మం ప్రాప్తిస్తుంది అనవచ్చు. పురుషార్థ ధర్మం పరాక్రమం వరకు చేరుకోవాలీ అంటే, ఎటువంటి అడ్డంకులను (ముందుకు పోకుండా అడ్డుకునేవి) పీకి పారేస్తారు. కానీ, ఒక్కసారి అర్థం చేసుకోవాలి, ఈ కారణంతో అది ఉత్పన్నమైంది అని. తర్వాత దానికి ప్రతిక్రమణ చేయాలి.

అభిప్రాయం ఏర్పడకుండా ఉండాలంటే, కాస్త ఇంతే చూడవలసింది. చాల జాగ్రత్తగా ఉండాలి అభిప్రాయం విషయంలో. వేరే ఏ నష్టం లేదు. ఎవరినైనా చూసే ముందే అభిప్రాయం ఏర్పడితే, అది ప్రపంచంలో జాగృతి ఎంత ఎక్కువంటే అభిప్రాయం ఏర్పడిపోతుంది. కనుక, అభిప్రాయం ఏర్పడుతూనే దాన్ని తుడిచేయాలి. అభిప్రాయం విషయంలో జాగరూకత అవసరం. అంటే, అభిప్రాయాలనేవి ఏర్పడుతాయి కాని వాటిని వెంటనే మీరు తుడిచేసుకోవాలి. ప్రకృతి అభిప్రాయాన్ని కలుగజేస్తుంది కాని, ప్రజ్ఞాశక్తి అభిప్రాయం నుంచి విడుదల చేస్తుంటుంది. ప్రకృతి అభిప్రాయాన్ని కలుగజేస్తుంటుంది, కాసేపటి వరకూ కలుగజేస్తూనేవుంటుంది కాని మీరు దాన్ని తుడిచేస్తూవుండాలి. అభిప్రాయం ఏర్పడింది అందుకే ఈ గొడవంతా.

**ప్రశ్నకర్త :** అభిప్రాయం ఏర్పడితే దాన్ని ఎలా తుడిచేయాలి?

**దాదాశ్రీ:** అభిప్రాయం తుడచిపెట్టుకునిపోవాలంటే మీరు చేయవలసింది, 'ఈ వ్యక్తి గురించి ఇలాంటి అభిప్రాయం ఏర్పడింది. అది తప్పు. నేను అలా ఎలా

అనుకుంటాను?' ఇలా అనుకుంటే అభిప్రాయం పోతుంది. మీరు నిర్ధారణ చేసుకోండి 'అలాంటి అభిప్రాయం తప్పు' అని. ఈ వ్యక్తి గురించి అలాంటి అభిప్రాయం పెట్టుకోవటం సరైన పనేనా? ఆలా నువ్వెలా చేస్తావు? అంటూ ఆ అభిప్రాయం తప్పు అని నిర్ణయిస్తే అది పోతుంది.

ప్రతిక్రమణ చేయకపోతే ఆ అభిప్రాయం ఎప్పటికీ అలాగే ఉండిపోతుంది. దానివలన మీకు బంధం కలుగుతుంది. జరిగిన తప్పులో మీ అభిప్రాయం ఉంది. ఇలా ప్రతిక్రమణ చేసినందువలన మీ అభిప్రాయం వీడిపోయింది. అభిప్రాయాలతోనే మనసు అనేది ఉత్పన్నమైంది. చూడండి, నాకు ఏ మనిషి మీదా ఎటువంటి అభిప్రాయమూ లేదు. ఎందుకంటే, ఒక్కసారి చూడగానే నేను నా అభిప్రాయాన్ని మార్చుకోను. ఏ మనిషైనా సంయోగానుసారం దొంగతనం చేస్తే, దాన్ని నేను స్వయంగా చూసినా సరే నేను అతన్ని దొంగ అని అనను. ఎందుకంటే అది సంయోగానుసారం జరిగింది కనుక. లోకంలో, అందరూ పట్టుబడిన మనిషిని దొంగ అంటారు. సంయోగానుసారమా లేక ఎప్పటికీ దొంగేనా అన్నది మనుషులు పట్టించుకోరు. నేనైతే ఎప్పుడూ దొంగతనం చేసే మనిషినే దొంగ అంటాను. సంయోగానుసారం చేసినవాడిని దొంగ అనను. అంటే నేను, ఒక అభిప్రాయం ఏర్పడిందంటే దాన్ని మళ్ళీ మార్చుకోను. ఏ వ్యక్తి గురించైనా నేను ఈ రోజు వరకు, నా అభిప్రాయాన్ని మార్చుకోలేదు.

మీరు శుద్ధులయ్యారు, చందూభాయ్ కూడా శుద్ధమవాలి. అది మీ బాధ్యత. ఈ పుద్గల్ ఏమంటుందంటే, 'భాయ్ నువ్వు పరిశుద్ధుడివే. మీరు ఒక భావాన్ని పెట్టుకుని నన్ను పాడుచేసారు, ఈ స్థితికి పాడుచేసారు. లేకపోతే ఇందులో రక్తమాంసాలు, ఎముకలు ఏమీ లేవు. నేను శుద్ధంగానే ఉన్నాను. మీరే నన్ను పాడుచేసారు. అందువలన మీరు మోక్షానికి పోవాలంటే కేవలం మీరు మాత్రమే శుద్ధులైతే చాలదు. మమ్మల్ని శుద్ధులను చేస్తేనే మీకు విముక్తి.

## 18. విషయాన్ని జయించినవాడు రాజులకు రాజు

**ప్రశ్నకర్త :** ఒకసారి విషయ బీజం పడిన తర్వాత, అది రూపందాల్చుతుంది కదా?

**దాదాశ్రీ:** బీజం పడుతుంటుంది. అది రూపందాల్చుతుంది కూడా. కానీ వాటి వేళ్ళుని స్థిరపడనంత వరకు దానిలో తేడా రాగలుగుతుంది. అంటే చనిపోయే లోపులోనే శుద్ధమవగలుగుతుంది.

అందుకే విషయపరంగా దోషులకు నేను ఇలా చెప్తాను, విషయదోషాలు కాని అన్య దోషాలు కాని జరిగితే, ఆదివారంనాడు ఉపవాసం చెయ్యి. రోజంతా ఆలోచనలలో వాటిని కడిగేసుకుంటూవుండు. అలా ఆజ్ఞ ప్రకారం చేస్తే తగ్గిపోతాయి.

ఇప్పుడిక కళ్ళను జాగ్రత్తగా చూసుకో. ఇంతకు ముందువాళ్ళు చాల కఠినంగా ప్రవర్తించేవారు. కళ్ళను పొడిచేసేవారు. మీ కళ్ళను పొడిపించుకోవద్దు. అది మూర్ఖత్వం అవుతుంది. మీరు కళ్ళను పక్కకు తీసేయాలి. అయినా చూసినట్లయితే దానికి ప్రతిక్రమణ చేయాలి. ఒక నిమిషం సేపైనా ప్రతిక్రమణను జారిపోకుండా చూసుకోండి. తినేతాగే పదార్థాలలో వ్యతిరేకంగా చేసినా పర్వాలేదు. ప్రపంచంలో పెద్ద రోగం ఇదే. దీనివలనే ప్రపంచం నిలిచింది. దీని మూలాలలో ప్రపంచం నిలిచింది. ఇదే దాని మూలం.

హక్కు ఉన్నదాన్ని తింటే మనుషులలోకి వస్తారు. *అణ్‌హక్క్* తింటే జంతువులలోకి వస్తారు.

**ప్రశ్నకర్త :** నేను *అణ్‌హక్క్* ని తిన్నాను.

**దాదాశ్రీ:** తిన్నావు కనుక ఇప్పుడు ప్రతిక్రమణ చెయ్యి, ఇప్పుడైనా భగవాన్ కాపాడుతారు. ఇప్పటికైనా *దెరాసర్* (మందిరం) లోకి వెళ్ళి పశ్చాత్తాపపడు. *అణ్‌హక్క్* ని తిన్నట్లయితే పశ్చాత్తాపపడు, ఇంకా జీవించేవున్నావు కదా! ఈ దేహంలో ఉన్నంతవరకు పశ్చాత్తాపపడు.

**ప్రశ్నకర్త :** ఒక భయం ఉంది. ఇందాక మీరు చెప్పారు, డెబ్బై శాతం మంది నాలుగు కాళ్ళ జీవులుగా తిరిగి పుట్టబోతున్నారని. ఇప్పటికైనా నాకు అవకాశం ఉందా లేదా?

**దాదాశ్రీ:** లేదు లేదు అవకాశమేమీ మిగలలేదు. అందుకే ఇప్పటికైనా జాగ్రత్తగా ఉండు కాస్త.....

**ప్రశ్నకర్త :** మహాత్ముల మాట చెప్తున్నారు.

**దాదాశ్రీ:** మహాత్మ, ఒకవేళ నా ఆజ్ఞలో ఉంటే, వాళ్ళకి పేరు పెట్టేవాళ్ళు లేరు ఈ ప్రపంచంలో.

అందుకే అందరికీ ఏం చెప్తుంటానంటే, ఇప్పటికైనా జాగ్రత్తపడగలిగితే పడు. ఇప్పటికైనా క్షమాపణ కోరుకోవాలంటే, క్షమాపణ కోరుకునే మార్గం ఉంది.

ఎవరైనా బంధువుకి ఒక పెద్ద జాబితాలో బాగా తిట్టుకుంటూ రాస్తే, జాబితా అంతా తిట్లతోనే నిండిపోయివుంటే, ఆ కింద చివరగా, ఈ రోజు నా వైఫ్‌తో తగవులాడాను అందుకే అలా రాసాను. కానీ నన్ను క్షమించండి అని రాస్తే? ఆ తిట్లన్నీ పోయినట్లేనా కాదా? అంటే, చదివేవాడు అన్ని తిట్లనూ చదువుతాడు, ఆ తిట్లనన్నిటినీ స్వీకరిస్తాడు, తిరిగి క్షమిస్తాడు కూడా! అంటే ఈ ప్రపంచమే అలాంటిది. అందువలన నేను చెప్పేదేమిటంటే, క్షమాపణ కోరుకోండి, మీ ఇష్టం దైవాన్ని క్షమించమని కోరండి. లేకపోతే నాకు క్షమాపణ చెప్పండి. నేను మిమ్మల్ని క్షమింపజేస్తాను. అయితే చాలా విచిత్రమైన కాలం రాబోతోంది. అందులో చందూభాయ్ కూడా తన ఇష్టప్రకారం నడుచుకుంటాడు. దానికి అర్థమే లేదు కదా! బాధ్యతలతో నిండివున్న జీవితం! అందుకే నేను డెబ్బై శాతం అని కూడా భయంభయంగానే చెప్తాను. ఇప్పటికైనా జాగ్రత్త పడదలచుకుంటే పడండి. మీకు ఆఖరి భరోసా ఇస్తున్నాను. భయంకరమైన బాధలు! ఇప్పటికీ ప్రతిక్రమణ రూపంలోని ఆయుధాన్ని అందిస్తున్నాను. ప్రతిక్రమణ చేస్తే ఇప్పటికైనా తప్పించుకునే అవకాశం ఉంటుంది, మా ఆజ్ఞతో చేస్తే వెంటనే మంగళం జరుగుతుంది. పాపాలను అనుభవించవలసివస్తుంది కాని ఇన్నిటికి కాదు.

వేలాది మంది మధ్యలో ఎవరైనా, 'చందూభాయ్‌కి తెలివి లేదు' అని అంటే, మీకు ఆశీర్వదించే మనసుంటే, 'ఓహెూహెూ, నాకు తెలుసు చందూభాయ్‌కి తెలివి లేదని కానీ, వీళ్ళకి కూడా తెలిసింది' అని తలిస్తే, మీరు వేరుగా ఉంటారు.

ఈ చందూభాయ్‌ని నేను రోజూ పిలుస్తాను, 'రండి చందూభాయ్ రండి' అంటూ. మరి ఒక రోజు పిలవలేదంటే అందుకు కారణం ఏమయ్యుంటుంది? అతనికి ఏమనిపిస్తుంది, నన్ను ముందు పిలవలేదు అని. నేను అతన్ని పైకి లేపుతాను, కింద పడేస్తాను, పైకి లేపుతాను, కిందకి పడేస్తాను. అలా చెయ్యగా చెయ్యగా అతనికి జ్ఞానప్రాప్తి కలుగుతుంది. నా ప్రతి ఒక్క క్రియ, జ్ఞాన ప్రాప్తి కోసమే ఉంది. ప్రతి ఒక్కరితోను వేరు వేరుగా ఉంటుంది. వాళ్ళ నిజ ప్రకృతి బయటకు రావాలి కదా! ప్రకృతి పూర్తిగా పోవాలి. ఇతరుల వస్తువు మన దగ్గర ఎన్నాళ్ళు ఉంటుంది?

**ప్రశ్నకర్త :** నిజమే, ప్రకృతి పోకపోతే విముక్తే లేదు.

**దాదాశ్రీ:** ఔను. నాదైతే సహజంగానే పోయింది. జ్ఞానంతోనే పోయింది. మీది నేను పోగొట్టుతాను, అప్పుడే కదా నిమిత్తులౌతాం!

## 19. అబద్ధం మొదలైనవి

**ప్రశ్నకర్త :** నేను అబద్ధమాడితే అది కూడా కర్మబంధం అవుతుందా?

**దాదాశ్రీ:** తప్పకుండా. అబద్ధమాడటం కంటే, అబద్ధపు భావన పెట్టుకుంటే అది ఇంకా భారీ కర్మ అవుతుంది. అబద్ధమాడటమైతే కర్మ ఫలం. అబద్ధమాడే భావన, అబద్ధమాడాలని మనం చేసుకునే నిశ్చయం, ఇవి కర్మ బంధాన్ని కలిగిస్తాయి. అర్థమైందా మీకు? ఈ మాట మీకు ఏమైనా హెల్ప్ చేస్తుందా? ఏం హెల్ప్ చేస్తుంది?

**ప్రశ్నకర్త :** అబద్ధమాడటం మానేయాలి.

**దాదాశ్రీ:** లేదు, అబద్ధమాడాలనే అభిప్రాయాన్ని కూడా వదిలేయాలి. ఒకవేళ అబద్ధం చెప్తే అందుకు పశ్చాత్తాపపడాలి, 'ఏం చెయ్యను? అలా అబద్ధమాడకుండా వుండాల్సింది' అని. కానీ అబద్ధమాడటమైతే ఆగకపోయినా, ఆ

అభిప్రాయమైతే ఉండకుండా పోతుంది. 'ఈ రోజు నుండి అబద్ధమాడను, అబద్ధం మహా పాపం, దుఖదాయిని అవుతుంది, అబద్ధమాడటం బంధం కలిగిస్తుంది' అనే అభిప్రాయం మీకు కలిగినట్లయితే, మీకు అబద్ధమాడినందువలన కలిగే పాపమంతా పోతుంది.

రిలేటివ్ ధర్మం ఎలా ఉండాలి? అబద్ధమాడితే ఆడావు కాని, ప్రతిక్రమణ చెయ్యి.

## 20. మాట్లాడే సమయంలో జాగృతి....

మనసుతో పెద్దగా ఇబ్బందేమీ లేదు కానీ, మాట్లాడే మాటతోనే ఇబ్బంది కలుగుతుంది. ఎందుకంటే మనసులో జరిగేదంతా గోప్యంగా ఉంటుంది. కానీ, మాట్లాడే మాట ఎదుటి మనిషి ఛాతీలోకి దిగి గాయం చేస్తుంది. కాబట్టి ఈ మాటల వలన ఎవరెవరికి బాధ కలిగిందో వాళ్ళందరినీ క్షమాపణ కోరుకుంటాను. ఈ విధంగా ప్రతిక్రమణ చెయ్యవచ్చు.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణతో మాట్లాడినదాని వలన కలిగిన దోషమంతా పోతుంది కదా!

**దాదాశ్రీ:** దోషాల అస్తిత్వం ఉంటుంది కానీ కాలిన తాడులా. అంటే తర్వాత జన్మలో ఇలా అంటే చాలు అంతా నుసి అయిపోతుంది, ప్రతిక్రమణతో. అందులోంచి జవసత్వాలన్నీ పోతాయి.

కర్త ఆధారంగా ఉంటే కర్మబంధం ఏర్పడుతుంది. మీరు కర్త కాకపోతే, పూర్వజన్మలో ఏ కర్మలైతే ఉన్నాయో అవి, ఫలమైతే ఇచ్చిపోతాయి. కొత్తగా కర్మలబంధం ఏర్పడదు.

**ప్రశ్నకర్త :** మనిషి తన ఆందోళన కారణంగా అలా మాట్లాడితే అతిక్రమణ అవదు కదా?

**దాదాశ్రీ:** అతిక్రమణే అవుతుంది.

**ప్రశ్నకర్త :** ఇతరులను బాధించే విధంగా మాటలు వెలువడి, అందుకు ప్రతిక్రమణ చెయ్యకపోతే ఏమౌతుంది?

**దాదాశ్రీ:** అటువంటి మాటలు వెలువడినట్లయితే ఎదుటి మనిషికి నొప్పి కలుగుతుంది, దానివలన బాధ కలుగుతుంది. ఎదుటి మనిషికి బాధ కలిగినట్లయితే మీకు అది మంచి ఎలా ఔతుంది?

**ప్రశ్నకర్త :** దానివలన బంధం పడుతుందా?

**దాదాశ్రీ:** అది నియమానికి విరుద్ధమే కదా? నియమానికి విరుద్ధం కాదా? నియమానికి విరుద్ధంగా చెయ్యనేగూడదు కదా? నా ఆజ్ఞను పాలిస్తే అది ధర్మం అనబడుతుంది. ప్రతిక్రమణ చెయ్యటం వలన మీకు నష్టమేమిటి? క్షమాపణ కోరి, తిరిగి అలా చెయ్యను అనే భావంలో ఉండాలి. ఇంతే సరిపోతుంది. సంక్షిప్తంగా చెయ్యాలి. అందులో భగవాన్ ఏం చేస్తాడు? అందులో న్యాయం చూడాల్సిందేముంది? వ్యవహారాన్ని వ్యవహారంగా అర్థం చేసుకుంటే, న్యాయం అర్థమౌతుంది! పక్కవాడు తప్పుగా ఎందుకు మాట్లాడుతాడు? ఎందుకంటే మీ వ్యవహారం అలా ఉంది కనుక. మీరు తప్పుగా మాట్లాడినట్లయితే అది ఎదుటివారి వ్యవహారం మీద ఆధారపడి ఉంటుంది. కానీ, మనకు మోక్షం కావాలి కనుక అందుకు ప్రతిక్రమణ చేయాలి.

**ప్రశ్నకర్త :** ఎదుటి మనిషి తప్పుగా మాట్లాడితే మీరిచ్చిన జ్ఞానం వలన సమాధానం లభిస్తుంది. కాని, ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే, మన మాటలు చేదుగా వెలువడితే ఆ సమయంలో మనం ఆ 'మాటలనుబట్టి, పరాధీనంగా' అలా చేసాము అనుకుంటే మనకి ఇంకా లైసెన్స్ దొరికినట్లవుతుంది.

**దాదాశ్రీ:** ఈ వాక్యాన్ని ఆధారంగా తీసుకోనేగూడదు. ఆ సమయంలో మీకు ప్రతిక్రమణే ఆధారంగా తీసుకోమని చెప్పటం జరిగింది. ఎదుటివారికి బాధ కలిగించేటట్లుగా మాట్లాడితే అందుకు ప్రతిక్రమణ చెయ్యాలి.

అప్పుడు ఎదుటి మనిషి ఏమైనా అంటే అది మీ మాటల మీద ఆధారపడి వుంటుంది, పరాధీనమైయ్యుంటుంది. దాన్ని మీరు స్వీకరిస్తే ఎదుటి వారు చెప్పిన బాధే ఉండదు కదా?

**ప్రశ్నకర్త :** పరమార్థం దృష్ట్యా ఏమైనా అబద్ధం చెప్తే అందుకు దోషం అంటుకుంటుందా?

**దాదాశ్రీ:** పరమార్థం అంటే, ఆత్మ కోసం ఏం చేసినా అందుకు దోషం అంటదు. శరీరం కోసం ఏం చేసినా అందులో తప్పు ఉంటే పాపం, మంచి చేస్తే పుణ్యం. ఆత్మ కోసం ఏం చేసినా దానివలన ఏ నష్టమూ జరగదు. ఆ, ఆత్మ కోసం, దానికి సంబంధించిన ఏయే కార్యక్రమాలు చేసినా అందులో దోషం ఉండదు. ఎదుటి మనిషికి మీ వలన బాధ కలిగితే, దోషం అంటుకుంటుంది.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ ప్రభావం పడకపోవటానికి కారణం ఏమిటి? మనం పూర్తి మనసుతో చెయ్యకపోవటమా లేక ఎదుటి మనిషికి ఆవరించివున్నదా?

**దాదాశ్రీ:** మీరు ఎదుటి వ్యక్తిని గురించి చూడనే వద్దు. అతను ఒక పిచ్చివాడే కానీ, మీ వలన అతనికి బాధ కలుగకూడదు అంతే!

**ప్రశ్నకర్త :** అంటే, అతనికి ఏ విధంగా బాధ కలిగించినా దానిని సమాధానపరచే ప్రయత్నం మనం చేయాలి.

**దాదాశ్రీ:** అతనికి బాధ కలిగినట్లయితే సమాధానపరచటం ఆవశ్యకం. అది మన రెస్పాన్సిబిలిటీ. ఔను, బాధ కలిగించకుండా ఉండటమే మన లైఫ్.

**ప్రశ్నకర్త :** కాని, ఒకవేళ అలా చేసినా ఎదుటి వ్యక్తి బాధ పోలేదే అనుకోండి, అప్పుడు మన బాధ్యత ఎంత వుంటుంది?

**దాదాశ్రీ:** వీలైతే ఎదురుగా వెళ్ళి మీ కళ్ళల్లో సానుభూతి చూపించండి. అలా క్షమాపణ కోరినప్పటికీ చెంపమీంచి ఒక్కటేసినట్లయితే, ఆ వ్యక్తి తక్కువ స్థాయివాడని తెలుసుకోండి. అప్పటికీ దాన్ని వదిలేయాలి. క్షమాపణ కోరినా చెంపదెబ్బ కొట్టినట్లయితే, అతని పట్ల తప్పయితే జరిగింది అని అర్థం చేసుకోండి కాని, ఆ మనిషి తక్కువ స్థాయివాడు కనుక వంగివుండాల్సిన అవసరం లేదు.

**ప్రశ్నకర్త :** హేతువు సరైనదైనప్పుడు ప్రతిక్రమణ చేయటం ఎందుకు?

**దాదాశ్రీ:** ప్రతిక్రమణయితే చెయ్యాలి, అతనికి బాధ కలిగించినందుకు. వ్యావహారికంగా అందరూ, 'చూడండి, ఈవిడ తన భర్తని ఎలా బెదిరిస్తున్నదో' అంటారు. అప్పుడు ప్రతిక్రమణ చేయవలసివుంటుంది. కళ్ళకి కనిపించేదానికి

ప్రతిక్రమణ చేయాలి. లోపల మీది బంగారంలాంటి ఉద్దేశ్యమే కావొచ్చు కానీ, ఎందుకు పనికొస్తుంది? ఆ హేతువు పనిచేయదు అక్కడ. హేతువు మేలిమి బంగారమైనప్పటికీ మనం ప్రతిక్రమణ చేయవలసిందే. తప్పు జరుగుతూనే ప్రతిక్రమణ చేయాలి. ఇదంతా మహాత్ములు కోరుకునేది. లోకకళ్యాణం జరగాలనే భావన. హేతువు సరైనదే అయినా అది పనికిరాదు. ముందుగా ప్రతిక్రమణ చెయ్యవలసిందే. బట్టల మీద మరక పడితే ఉతుకుతావు కదా? అలాగే, ఇవి కూడా బట్టల మీద పడ్డ మరకలలాంటివే.

**ప్రశ్నకర్త :** వ్యావహారికంగా ఎవరైనా తప్పు చేస్తుంటే వాళ్ళని అడ్డుకోవలసి వుంటుంది. దానివలన ఆ వ్యక్తికి బాధ కలుగుతుంది. అలాంటప్పుడు దాన్ని తొలగించటం ఎలా?

**దాదాశ్రీ:** వ్యవహారంలో అడ్డుకోవలసివస్తుంది కాని, అందులో అహంకార సహితంగా ఉంటుంది. అందువలన దానికి ప్రతిక్రమణ చేయాలి.

**ప్రశ్నకర్త :** అడ్డుకోకపోతే వాళ్ళు నెత్తినెక్కి కూర్చుంటారు.

**దాదాశ్రీ:** అడ్డుకోవచ్చు కానీ, అది చెప్పటం రావాలి. చెప్పటం చేతకాకపోతే, వ్యవహారం తెలియకపోతే, అందువలన అహంకారంతో చేస్తారు ఆ పనిని. అందువలనే దానికోసం తర్వాత ప్రతిక్రమణ చేయాలి. మీరు ఎదుటి మనిషికి అడ్డుచెప్పినపుడు ఆ మనిషికి తప్పుగా అనిపిస్తుంది మరి. కాని, మళ్ళీమళ్ళీ ప్రతిక్రమణ చేస్తూపోతుంటే, ఆరు నెలలలో, పన్నెండు నెలలలో మీ మాట ఎంత బాగా వస్తుందంటే, ఎదుటి మనిషికి మీ మాటలు మధురంగా ఉంటాయి.

నేను కూడా ఎవరినైనా ఆటపట్టిస్తుంటాను. అప్పుడు దానికి కూడా నేను ప్రతిక్రమణ చెయ్యవలసివుంటుంది.

**ప్రశ్నకర్త :** అది మనోరంజనం కోసం కదా. అది నడుస్తుంది.

**దాదాశ్రీ:** లేదు కానీ, నేను ప్రతిక్రమణ చెయ్యవలసివుంటుంది. మీరు చెయ్యకపోతే నడుస్తుంది కాని నేనైతే చెయ్యాలి. లేకపోతే నా జ్ఞానం టేప్‌రికార్డర్ మోగుతుంటుందే (వచ్చే వాణి) మసకబారిపోతుంది.

ఇకపోతే నేను అన్ని రకాలుగా ఆటపట్టించటం చేసాను. ఎప్పుడూ అన్నిరకాలుగా ఎవరు ఆటపట్టిస్తారు? చాల ట్రైట్ బ్రెయిన్ (చురుకైన మెదడు) ఉంటే, అతనే చెయ్యగలడు. నేనైతే సరదాగా అందరినీ ఆటపట్టిస్తుండేవాడిని. పెద్ద పెద్దవాళ్ళని, పెద్దపెద్ద వకీళ్ళను, డాక్టర్లతో హాస్యమాడేవాడిని. కానీ ఆ అహంకారమంతా తప్పే కదా! అదంతా నా బుద్ధిని దురుపయోగం చెయ్యటమే అయింది కదా! హాస్యమాడటం బుద్ధికి సంకేతం.

**ప్రశ్నకర్త :** ఆటపట్టించటం వలన ఏమేమి అపాయాలు కలుగుతాయి? ఎలాంటి అపాయాలు కలుగుతాయి.

**దాదాశ్రీ:** అది ఎలాంటిదంటే, ఎవరినైనా చెంపమీద కొడితే వచ్చే ప్రమాదానికి అనేక రెట్లు ఆటపట్టించటం వలన కలుగుతుంది. అతని బుద్ధి అందుకోలేకపోవటం వలన, మీరు మీ బుద్ధి అనే లైటుతో స్వయంగా కబ్జా చేసారు.

**ప్రశ్నకర్త :** కొత్తగా టేపు చెయ్యగూడదనుకుంటే, అతనికి మార్గమేమిటి?

**దాదాశ్రీ:** ఎటువంటి స్పందనా కలుగనీయకండి. జరిగేదంతా చూస్తూవుండండి. కానీ అలా జరగదు కదా. ఇది కూడా మెషీనే, పరాధీనంలో ఉన్నదే. అందుకే మనం రెండవ మార్గాన్ని చూపిస్తాం, టేప్ అయినట్లయితే వెంటనే దాన్ని చెరిపేస్తే సరిపోతుంది. ఈ ప్రతిక్రమణే చెరిపేసే సాధనం. దీనితో ఒకటో అరో జన్మల తర్వాత పరివర్తన జరిగిన తర్వాత, ఈ విధంగా మాట్లాడటమంతా ఆగిపోతుంది.

**ప్రశ్నకర్త :** శుద్ధాత్మ లక్ష్యం జరిగిన తర్వాత నిరంతరం ప్రతిక్రమణ జరుగుతూనే వుంటుంది.

**దాదాశ్రీ:** అందువలన మీ బాధ్యతేమీ ఉండదు. అనేదానికి ప్రతిక్రమణ చేస్తూవుంటే బాధ్యత ఇక ఉండదు. కరకుగా మాట్లాడినా రాగద్వేష రహితంగా చెప్పాలి. కరకుగా మాట్లాడితే వెంటనే ప్రతిక్రమణ చేయాలి.

మనోవాక్కాయకర్మల యోగం, భావకర్మ-ద్రవ్యకర్మ-నోకర్మ, చందూభాయ్, చందూభాయ్ పేరుతో జరిగే సర్వ మాయలకూ భిన్నంగా ఉండే శుద్ధాత్మను జ్ఞాపకం

చేసుకుని, 'హే శుద్ధాత్మా భగవాన్! నేను స్వరం పెంచి మాట్లాడాను. అది తప్పయింది. అందువలన దానికి క్షమాపణ కోరుతున్నాను. అలాంటి తప్పు మరెన్నడూ చేయనని నిశ్చయించుకుంటున్నాను. అటువంటి తప్పు మళ్ళీ చెయ్యకుండా ఉండేందుకు నాకు శక్తినివ్వండి' అనండి. శుద్ధాత్మను గుర్తుచేసుకోండి, లేదా దాదాని గుర్తుచేసుకుని, ఈ తప్పు జరిగింది, ఈ ఆలోచన, తప్పులను కడిగివేయండి అని ప్రతిక్రమణ చెయ్యండి, ఇలాంటి తప్పు మళ్ళీ చేయను అని నిశ్చయం చేసుకునే ప్రత్యాఖ్యానం చెయ్యండి.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ చేసిన తర్వాత మన వాణి చాల బాగా వస్తుందా ఈ జన్మలోనే?

**దాదాశ్రీ:** దాని తర్వాతనైతే ఇక వేరే విధంగా తయారౌతుంది. మన వాణి చాల ఉచ్ఛ స్థితిలో వెలువడుతుంది. అందుకు కారణం ప్రతిక్రమణే. నిర్వివాది అవటం కూడా ప్రతిక్రమణ వలనే జరుగుతుంది. లేకపోతే వివాదాలు జరుగుతూనేవుంటాయి. సర్వత్రా వివాదం వాణి వలనే జరుగుతుంటుంది. వ్యవహారశుద్ధి లేకపోతే స్వచ్ఛమైన వాణి వెలువడనే వెలువడదు. ముందుగా వ్యవహారశుద్ధి జరగాలి.

## 21. ప్రాకృతిక దోషం ఈ విధంగా వదిలిపోతుంది...

ఈ సత్సంగం పాయిజన్ తాగటం మంచిదే కానీ, బయటి అమృతం తాగటం మంచిది కాదు. ఎందుకంటే ఆ పాయిజన్ ప్రతిక్రమణది. మనం కప్పులోని విషాన్నంతా తాగి మహాదేవులమయ్యాము.

**ప్రశ్నకర్త :** మీ దగ్గరికి రావాలని చాల అనుకుంటాను కాని రాలేకపోతాను.

**దాదాశ్రీ:** మీ చేతిలో అధికారం ఏం ఉంది? రావాలనుకుంటారు, రాలేకపోతారు అంటే మనసులో బాధ కలుగుతుండవచ్చు. మీరు అతనితో, 'చందూభాయ్, ప్రతిక్రమణ చెయ్యి' అని చెప్పండి. త్వరలోనే సమాధానం లభిస్తుంది. వెళ్ళలేకపోతే అందుకు ప్రతిక్రమణ చెయ్యండి. ప్రత్యాఖ్యానం చేయండి అలాంటి తప్పులేవో జరిగాయని, మళ్ళీ అలాంటి తప్పిదాలను చెయ్యను అని.

మరి ఇప్పుడు మీకు వచ్చే భావాలేవైతే ఉన్నాయో, అవి ఎక్కువగా ఎందుకు వస్తున్నాయి? పనేమో జరగదు. భావం కలగటానికి కారణం ఏమిటంటే, కమింగ్ ఈవెంట్స్ కాస్ట్ దెయిర్ షాడోస్ బిఫోర్. అవన్నీ జరిగేవే.

**ప్రశ్నకర్త :** చింత కలుగుతుంటుంది. దానికి ప్రతిక్రమణ ఎలా చెయ్యాలి?

**దాదాశ్రీ:** 'నా అహంకారం వలన నాకు చింత కలుగుతున్నది. నేను దానికి కర్తను కాను. అందువలన దాదా భగవాన్! నన్ను క్షమించండి' అలా ఏదైనా చెయ్యాలి కదా! లేకపోతే పని ఎలా జరుగుతుంది?

**ప్రశ్నకర్త :** 'బాగా చలి వేస్తున్నది, బాగా చలి వేస్తున్నది' అని అనుకుంటే, అది ప్రకృతికి విరుద్ధంగా మాట్లాడటం అవుతుంది కదా, అందుకు ప్రతిక్రమణ చేయాలా?

**దాదాశ్రీ:** లేదు. రాగద్వేషాలున్న చోట, ఫైల్ ఉన్నచోట, అక్కడ చేయాలి ప్రతిక్రమణ. కఢి (పులుసు) లో ఉప్పు ఎక్కువగా ఉంటే, దానికి ప్రతిక్రమణ అవసరం లేదు. కానీ దాన్ని ఉప్పగా చేసినవారి పేరు మీద ప్రతిక్రమణ చేయాలి. ప్రతిక్రమణతో ఎదుటి మనిషి మీద పడే ప్రభావంలో తేడా వస్తుంది.

మూత్ర విసర్జనకి పోయినప్పుడు అక్కడ ఒక చీమ కొట్టుకుపోతే నేను ప్రతిక్రమణ చేస్తాను. ఉపయోగించకుండా ఉండను నేను. కొట్టుకునిపోవటం 'డిశ్చార్జ్' రూపం. కాని ఆ సమయంలో అతిక్రమణ దోషం ఎందుకు వచ్చింది? జాగృతి ఎందుకు మందగించింది? దాని దోషం వస్తుంది.

చదివేటప్పుడు పుస్తకానికి నమస్కరించి చెప్పండి, 'దాదాజీ, నాకు చదివే శక్తినివ్వండి' అని. ఎప్పుడైనా మర్చిపోతే దానికి ఉపాయం ఉంది. రెండుసార్లు నమస్కరించి, 'దాదా భగవాన్, నేను అలా అనుకోలేదు కాని తప్పు జరిగింది. అందుకు నేను క్షమాపణ కోరుకుంటున్నాను. మళ్ళీ అలా జరగదు' అని చెప్పండి.

సమయంలో విధి చెయ్యటం మర్చిపోతే, తర్వాత గుర్తుకి వచ్చిన తర్వాత ముందు ప్రతిక్రమణ చేసి తర్వాత విధి చెయ్యండి.

'డిశ్చార్జ్' లో జరిగిన అతిక్రమణకి నేను ప్రతిక్రమణ చేస్తాను. ఎదుటి మనిషికి బాధ కలిగిస్తే ఆ 'డిశ్చార్జ్' కి ప్రతిక్రమణ చేస్తాను. ఇక్కడ మహాత్ములకు, దాదాజీకి ఏమైనా మంచి చేస్తే దానికి ప్రతిక్రమణ చెయ్యనక్కర్లేదు. కానీ, బయట ఎవరికైనా మంచి చేస్తే దానికి ప్రతిక్రమణ చెయ్యవలసివుంటుంది. ఎందుకంటే ఉపయోగం తప్పిపోయింది. దానికి ప్రతిక్రమణ చెయ్యాలి.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ చేస్తే అది ఎదుటి మనిషికి చేరుతుందా?

**దాదాశ్రీ:** ఎదుటి మనిషికి చేరుతుంది, అతనికి సాధుతత్త్వం వస్తుంది. అతనికి ఆ విషయం తెలియకపోవచ్చునేమో కాని, మన పట్ల అతనిది సాధు స్వభావం అవుతూ వుంటుంది. మన ప్రతిక్రమణ వలన చాల ప్రభావం పడుతుంది. ఒక గంట సేపు సరైన పద్ధతిలో జరిగితే, ఎదుటి మనిషిలో పరివర్తన వస్తుంది. ఎవరికోసమైతే ప్రతిక్రమణ చేస్తామో, అతను తన తప్పులను చూసుకోలేడు కాని, మన మీద గౌరవం ఉత్పన్నమౌతుంది.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ చేసినప్పుడు కొత్త 'ఛార్జ్' చేసుకోము కదా?

**దాదాశ్రీ:** ఆత్మ కర్త అయినట్లయితే కర్మ బంధం ఏర్పడుతుంది. ఆత్మ ప్రతిక్రమణ చెయ్యదు. చందూభాయ్ చేస్తాడు. మీరు అతనికి జ్ఞాత ద్రష్టగా వ్యవహరించండి.

నిజస్వరూప దర్శనం అయిన తర్వాత ప్రతిక్రమణ బాగా జరుగుతుంది. ప్రతిక్రమణ చేసేవాడు ఉండాలి, ప్రతిక్రమణ చేయించేవాడు ఉండాలి.

మన ప్రతిక్రమణ అంటే ఏమిటి? మూట విప్పినపుడు ఎన్ని ముక్కలు బయటపడతాయో, వాటిని ఏరి శుభ్రం చేయటమే ప్రతిక్రమణ.

**ప్రశ్నకర్త :** నిద్రనుంచి లేవగానే ప్రతిక్రమణ మొదలౌతుంది.

**దాదాశ్రీ:** 'ప్రతిక్రమణ ఆత్మ' అయింది. శుద్ధాత్మ ఉంది కాని, ఇది ప్రతిష్ఠిత ఆత్మ 'ప్రతిక్రమణ ఆత్మ' అయింది. లోకులకు కలుషిత ఆత్మ ఉంటుంది. ఈ వర్ల్డ్‌లో ఎవరొక్కరైనా ప్రతిక్రమణ చెయ్యగలిగేవారు లేరు.

నగదు ప్రతిక్రమణ జరుగుతూవుంటే, దానికి అనుగుణంగా శుద్ధమౌతూ వుంటారు. అతిక్రమణకి ప్రతిగా మీరు నగదు ప్రతిక్రమణ చేస్తే, మనస్సు వాక్కు కూడా శుద్ధమౌతూ వుంటాయి.

ప్రతిక్రమణ అంటే విత్తనాన్ని కాల్చి నాటటం.

ఆలోచన-ప్రతిక్రమణ-ప్రత్యాఖ్యానం చేయటమంటే ప్రతి రోజు లెక్కలు సరిచేసుకోవటం.

ఎన్ని దోషాలు కనిపిస్తే అంత సంపాదించినట్లు. అంత ప్రతిక్రమణ చేయాలి.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ చేయలేకపోతే అది ప్రకృతి దోషమా లేక అంతరాయ కర్మా?

**దాదాశ్రీ:** అది ప్రకృతి దోషం. ప్రకృతి దోషం అన్నిచోట్లా జరగదు. కొన్ని చోట్ల తప్పు జరుగుతుంది, కొన్ని చోట్ల జరగదు. ప్రకృతి దోషంలో ప్రతిక్రమణ జరగకపోయినా ఏం పర్వాలేదు. మీరు చూడవలసిందంతా మీ భావం ఎలా ఉందన్నదే. మీరింకేమీ చూడవద్దు. ప్రతిక్రమణ చెయ్యాలని మీకు ఉందా లేదా?

**ప్రశ్నకర్త :** ఆ. పూర్తిగా ఉంది.

**దాదాశ్రీ:** అయినా ప్రతిక్రమణ జరగకపోతే, అది ప్రకృతి దోషమే. ప్రకృతి దోషానికి మీరు బాధ్యులు కారు. ఎప్పుడైనా ప్రకృతి చెప్తుంది, చెప్పకపోవచ్చు కూడా. ఇది బాజాలలాంటివి. మోగుతే మోగుతాయి, లేకపోతే లేదు. వీటిని అంతరాయ దోషం అనరు.

**ప్రశ్నకర్త :** సమభావంతో తొలగించుకోవాలి అనే ధృఢ నిశ్చయం చేసుకున్న తర్వాత కూడా జగడాలు జరుగుతుంటాయి. ఎందుకని?

**దాదాశ్రీ:** ఎన్ని చోట్ల అలా జరుగుతుంది? ఒక వంద చోట్లా?

**ప్రశ్నకర్త :** ఒకే చోట జరుగుతుంది

**దాదాశ్రీ:** అది నికాచిత కర్మ. నికాచిత కర్మ ఎలా శుభ్రమౌతుంది? ఆలోచన– ప్రతిక్రమణ– ప్రత్యాఖ్యానంతో. దానితో కర్మ పల్చబడుతుంది. దాని తర్వాత జ్ఞాతాదృష్టిని పెట్టుకోగలుగుతారు. దానికోసం నిరంతరం ప్రతిక్రమణ చేస్తుండాలి. ఎంత ఫోర్స్‌గా నికాచిత్‌గా తయారైందో, అంతే ఫోర్స్‌తో ప్రతిక్రమణ జరిగితే అది శుభ్రమౌతుంది.

**ప్రశ్నకర్త :** భవిష్యత్తులో మళ్ళీ అలా చెయ్యకూడదు అని మనం నిశ్చయించుకుంటే, అలాంటి తప్పు మళ్ళీ చెయ్యకూడదు అని నూరు శాతం భావంతో నిశ్చయించుకున్న తర్వాత కూడా అదేవిధమైన తప్పు జరగటం, జరగకపోవటం అనేది మన చేతిలో ఉంటుందా?

**దాదాశ్రీ:** అది మళ్ళీ జరగవచ్చు కదా! అలా జరిగితే, మీరు ఒక బంతిని తీసుకుని వచ్చి నాకు ఇచ్చారు, నేను దాన్ని విసిరేసాను. నేను చేసింది ఒకటే పని. నేను బంతిని విసిరింది ఒక్కసారే. ఇక నేను, నాకు అలాంటి ఉద్దేశ్యం లేదు, ఇక ఆగిపో అంటే ఆగిపోతుందా?

**ప్రశ్నకర్త :** ఆగదు.

**దాదాశ్రీ:** అప్పుడేమౌతుంది?

**ప్రశ్నకర్త :** అది మూడు, నాలుగు, ఐదుసార్లు ఎగురుతుంది.

**దాదాశ్రీ:** అంటే మన చేతిలోంచి అది నేచర్ చేతిలోకి పోయింది. ఇక నేచర్ ఎప్పుడు ఆపితే అప్పుడు. అలాగే ఉంటుంది అంతా. మన తప్పులేవైతే ఉన్నాయో, అవి నేచర్ చేతిలోకి వెళ్ళిపోతాయి.

**ప్రశ్నకర్త :** నేచర్ చేతిలోకి పోయిన తర్వాత ప్రతిక్రమణ చేసి లాభమేముంటుంది?

**దాదాశ్రీ:** చాల తేడా వస్తుంది. ప్రతిక్రమణతో ఎదుటి మనిషి మీద చాల ప్రభావం పడుతుంది. ఒకవేళ ఒక గంట సేపు ఒక మనిషి గురించి ప్రతిక్రమణ చేస్తే ఆ మనిషిలో ఒక కొత్త రకమైన, గొప్ప పరివర్తన కలుగుతుంది. ప్రతిక్రమణ

చేసేవారు ఈ జ్ఞానం తీసుకునివుండాలి. శుద్ధమైనపుడు 'శుద్ధాత్మను' అనే అవగాహన కలిగితే, వాళ్ళు చేసే ప్రతిక్రమణకి చాల ఎక్కువ ప్రభావం ఉంటుంది. ప్రతిక్రమణ అనేది మనకున్న పెద్ద ఆయుధం.

జ్ఞానం తీసుకునివుండకపోతే, రోజంతా ప్రకృతి వ్యతిరేకంగా పనిచేస్తుంటుంది. ఇప్పుడు సరైన రీతిలో పనిచేస్తోంది. నీవనేది ఎదుటి మనిషికి చేరుతుంది. కానీ, లోపల, 'లేదు లేదు అలా అవగూడదు. వినిపించినట్లుగా అనిపిస్తే దానికి ప్రతిక్రమణ చెయ్యి'. జ్ఞానం తీసుకోవటానికి ముందు నువ్వు వినిపిస్తావు కాని పైకి, 'ఇంకా వినిపించాలి' అనుకుంటావు.

మనుషుల స్వభావం, ప్రకృతి ఎలా ఉంటే అలా తయారౌతుంది. ప్రకృతి బాగుపడకపోతే, 'వదిలెయ్యరాదు' అంటారు. బయటి నుంచి బాగుపడకపోతే పరవాలేదు. నువ్వు లోపలి నుంచి బాగుపడు! ఇక నా బాధ్యత లేదు!! ఇంతే ఈ సైన్స్!!! బయట ఎంత ఉన్నా దాని బాధ్యత ఉండదు. ఈ మాత్రం తెలుసుకుంటే చాలు తేలికౌతుంది.

## 22. తొలగించాలి, జిడ్డు ఫైళ్ళను

చాలమంది అంటూవుంటారు, 'దాదాజీ, సమభావంతో తొలగించటానికి పోతే, అవటం లేదు' అని. అప్పుడు నేను, 'అరె భాయ్, తొలగించే పని పెట్టుకోవద్దు. సమభావంతో తొలగించాలి అనే భావాన్ని పెట్టుకోవాలి అంతే. సమభావంతో తొలగనీ, తొలగకపోనీ, అది నీ ఆధీనంలో లేదు. నువ్వు నా ఆజ్ఞలో ఉండరాదా! దానివలన నీ పనులు చాలవరకు మంచిగా జరిగిపోతాయి. ఒకవేళ అలా జరగకపోతే అది నేచర్ ఆధీనంలో ఉన్నట్లు.

ఎదుటివారిలో దోషాలు కనపడటం మానేసినట్లయితే ప్రపంచం నుండి విముక్తి లభిస్తుంది. మిమ్మల్ని తిట్టినా, నష్టం కలిగించినా, కొట్టినా కూడా దోషం కనపడకపోతే, మీరు ప్రపంచం నుండి విముక్తులౌతారు. లేకపోతే ఈ ప్రపంచం వదిలిపెట్టదు.

ఇప్పుడు అందరి తప్పులూ కనపడటం మానేసాయా?

**ప్రశ్నకర్త :** ఔను దాదా. ఎప్పుడైనా కనిపిస్తే ప్రతిక్రమణ చేస్తాను.

**దాదాశ్రీ:** దాదా ఆజ్ఞలో ఉండటమే మార్గం. అలా నిశ్చయం చేసుకుని రెండవ రోజు నుంచి మొదలుపెట్టండి. ఆజ్ఞలో ఎంతవరకు ఉండలేకపోయారో, దానికి ప్రతిక్రమణ చేయండి. ఇంటిలోని ప్రతి ఒక్క సభ్యుడినీ సంతృప్తిపరచండి, సమభావంతో తొలగించుకుంటు వుండండి. అయినా ఇంట్లోవాళ్ళు ఎగిరిపడుతుంటే మీరు చూస్తూ ఉండండి. మీ పూర్వజన్మ నిల్వ అది. అందుకే అలా ఎగిరిపడుతుంటారు. అది ఈ రోజే నిర్ణయం జరిగింది. కనుక, ఇంట్లో వాళ్ళందరినీ ప్రేమతో గెలుచుకో. మీకు మీకే అర్థమైపోతుంది అంతా అనుకూలంగా అవుతున్నదని. అయినా, ఎప్పుడైనా ఇంటివాళ్ళు అభిప్రాయాలను పంచుకుంటే వాటిని సమ్మతించటమే కావలసింది. చివరకు ఇంటివాళ్ళంతా అతని పక్షానికే వస్తారు.

**ప్రశ్నకర్త :** మనం చేసే ప్రతిక్రమణకి వచ్చే పరిణామానికి మూల సిద్ధాంతం, మనం ఎదుటి వ్యక్తిని శుద్ధాత్మగా చూస్తాం, కనుక అతని పట్ల కలిగే భావం చెడుదైతే అది తగ్గిపోతుంది కదా?

**దాదాశ్రీ:** మనకుండే చెడు భావన తగ్గిపోతుంది. మన మంచి కోసమే ఇదంతా. ఎదుటి వ్యక్తితో ఇచ్చిపుచ్చుకునేదేమీ ఉండదు. ఎదుటివారిని శుద్ధాత్మగా చూడటానికి కారణం కేవలం, మనం శుద్ధ, జాగృతి దశలో ఉండగలగటానికి.

**ప్రశ్నకర్త :** అయితే, అతనికి మన పట్ల చెడు భావన ఉంటే అది తగ్గుతుందా?

**దాదాశ్రీ:** లేదు. తగ్గదు. మీరు ప్రతిక్రమణ చేస్తే తగ్గుతుంది. శుద్ధాత్మగా చూసినంత మాత్రాన పోదు కానీ, ప్రతిక్రమణ చేస్తే తగ్గుతుంది.

**ప్రశ్నకర్త :** మనం ప్రతిక్రమణ చేసినందువలన అతని ఆత్మ మీద ప్రభావం పడుతుందా లేదా?

**దాదాశ్రీ:** పడుతుంది. ప్రభావం పడుతుంది. శుద్ధాత్మగా చూసినా ప్రభావం పడుతుంది కాని, వెంటనే ప్రయోజనం కలుగదు. తర్వాత నెమ్మది నెమ్మదిగా! ఎందుకంటే శుద్ధాత్మగా ఎవరూ చూడనే చూడలేదు. మంచి మనిషి, చెడ్డ మనిషి అని మాత్రమే చూసారు.  కానీ శుద్ధాత్మగా ఎవరూ చూడలేదు.

పులి కోసం ప్రతిక్రమణ చేసినా, పులి కూడా మనం చెప్పినట్లుగా వినాలి. పులికి మనిషికీ తేడా ఏమీ లేదు. తేడా కేవలం, వారి మీద ప్రభావం చూపించే వారి స్పందనలలోనే ఉంటుంది. పులి హింసాత్మకమైనదనే భావన మీలో ఉన్నంత వరకు, మీరు హింసాత్మకంగానే ఉంటారు, పులి శుద్ధాత్మ అనే భావనలో ఉంటే అది శుద్ధాత్మగానే, అహింసాత్మకంగానే ఉంటుంది. అన్నీ అలాగే జరుగుతాయి. అలా ఉంది.

ఒకసారి మామిడి చెట్టు మీదకు కోతి ఎక్కి, మామిడి కాయలను తెంచి పడేస్తుంటే దాని పరిణామం ఎంతవరకు పోతుంది? ఈ మామిడి చెట్టుని కొట్టేస్తే బాగుండు అనిపించేంత వరకు. అలాంటి ఆలోచన వస్తుంది. ఇక భగవాన్ సాక్షిగా అన్న మాటలు వ్యర్థంగా పోవు కదా? పరిణామం చెడిపోదు, ఏమీ జరగదు. అంతా శాంతమవుతుంది, ఆగిపోతుంది. అదంతా మన పరిణామమే. ఈ రోజు నుంచి ఎవరి గురించైనా స్పందనను విసరటమైనా, ఏ మాత్రమైనా ఆలోచించటమైనా నిలిపివేయండి. ఆలోచన వస్తే ప్రతిక్రమణ చేసి కడిగివేస్తే, రోజంతా ఎటువంటి స్పందనా లేకుండా గడిచిపోతుంది. అలా రోజులు గడిపితే అదే ఎక్కువ. అదే పురుషార్థం.

ఈ జ్ఞాన ప్రాప్తి జరిగిన తర్వాత కొత్తగా మళ్ళీ పర్యాయ అశుద్ధిచెందరు. పాత పర్యాయాలను శుద్ధిచేసి, సమతాభావాన్ని పెట్టుకోవాలి. సమత అంటే వీతరాగం. కొత్త పర్యాయాలు చెడిపోవు, కొత్త పర్యాయాలు శుద్ధంగానే ఉంటాయి. పాత చెడిపోయిన పర్యాయాల శుద్ధీకరణ చేయాలి. నా ఆజ్ఞలో ఉంటే వాటి శుద్ధీకరణ జరుగుతుంది. సమత లో ఉండండి.

**ప్రశ్నకర్త :** దాదా, జ్ఞానప్రాప్తికి ముందు ఈ జీవితంలో తయారైన పర్యాయాల నిరాకరణ ఎలా చెయ్యాలి?

**దాదాశ్రీ:** జీవిస్తున్నంత కాలం పశ్చాత్తాప పడుతూ వాటిని కడిగేసుకుంటూ వుండాలి, కానీ అవి కొద్దిగానే. మొత్తంగా నిరాకరణ జరగవు కానీ, ఢీలా

అయిపోతుంటాయి. డీలా పడినట్లయితే తర్వాత జన్మలో చెయితాకగానే ముడి విడిపోతుంది.

**ప్రశ్నకర్త :** మీ జ్ఞానప్రాప్తికి ముందు నరక బంధంపడివుంటే నరకంలోకి పోవలసి వుంటుందా?

**దాదాశ్రీ:** ఈ జ్ఞానం ఎలాంటిదంటే, పాపాలన్నీ భస్మీభూతమైపోతాయి. బంధాలన్నీ తెగిపోతాయి. ఎవరైనా నరకానికి పోవలసినవారున్నా, వాళ్ళు జీవించిన కాలంలో ప్రతిక్రమణ చేస్తే అదంతా పోతుంది. ఉత్తరం పోస్ట్ చెయ్యటానికి ముందే మీరు అందులో, పై మాటలను, మనసు సరిగ్గా లేని సమయంలో రాయటం జరిగింది అని రాస్తే పైవన్నీ చెరిగిపోయినట్లే అవుతుంది.

**ప్రశ్నకర్త :** ప్రాయశ్చిత్తంతో బంధాలు తెగిపోతాయా?

**దాదాశ్రీ:** ఆ. తెగిపోతాయి. కొన్ని రకాల బంధాలు, ప్రాయశ్చిత్తం చేయటం వలన, పడుతున్న ముళ్ళు వదులౌతాయి. మన ప్రతిక్రమణలో చాల శక్తి వుంది. దాదాని సాక్షిగా పెట్టుకుని చేస్తే ప్రయోజనం ఉంటుంది.

కర్మల తోపిడి కారణంగా ఎన్ని జన్మలెత్తాలో అన్ని జన్మలెత్తిన తర్వాత ఒకటి రెండు జన్మలలోనే సీమంధర స్వామి దగ్గరకు వెళ్తారు. ఇక్కడ కలిగిన తోపిడి, పడ్డ బంధాలకు అనుగుణంగా కాస్త మృదువుగా అయ్యుంటాయి. అవి పూర్తయిపోతాయి. వేరే దారే లేదు. ఇది రఘూ స్వర్ణకారుని తరాజు. న్యాయం, ఘనమైన న్యాయం! శుద్ధమైన న్యాయం! ప్యూర్ న్యాయం! ఇందులో ఉండవు ఎలాంటి హెచ్చుతగ్గులు.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణతో కర్మ తోపిడి తగ్గిపోతుందా?

**దాదాశ్రీ:** తగ్గిపోతుందికదా, అంతేకాక త్వరగా పరిష్కారం దొరుకుతుంది.

**ప్రశ్నకర్త :** ఎవరి క్షమాపణయితే కోరాలో అతను దేహాన్ని వదిలేసివుంటే ఎలా చెయ్యాలి?

**దాదాశ్రీ:** దేహాన్ని చాలించినా, మీ దగ్గర అతని ఫొటో ఏమైనా ఉంటే, అతని ముఖం మీకు గుర్తుంటే, అప్పుడు చేయవచ్చు. ముఖం ఏమాత్రమూ

గుర్తులేకపోతే, పేరు తెలిసినా సరే, పేరుతో కూడా చెయ్యవచ్చు. అవన్నీ అతనికి చేరుతాయి.

## 23. మనసు రోదిస్తుంటే....

మహాత్ముల భావం-అభావం అవుతుంది కానీ అది తొలగించే కర్మ. భావకర్మ కాదు. క్రోధం, మానం, మాయ, లోభం, రాగం, ద్వేషం, భావాభావం, ఇవన్నీ బయటకు తీసిన కర్మలు. వాటిని సమభావంతో తుడిచివేయాలి. ఈ కర్మలను తుడిచివేయటం ప్రతిక్రమణతో పాటు జరుగుతుంది కాని, వట్టిగా అలా జరిగిపోదు.

**ప్రశ్నకర్త :** ఎవరైనా ఎప్పుడైనా అవమానిస్తే, మనసులో ప్రతీకార భావన చెలరేగుతుంది కాని, మాటలలో ప్రతీకారం ఉండకపోవచ్చు.

**దాదాశ్రీ:** ఆ సమయంలో ఏం జరిగింది అన్నదానితో నాకు పని లేదు. అరె, దేహంతో కూడా ప్రతీకారం జరగవచ్చు. అయినా ఎంత శక్తి వుంటుందో, దానికి అనుగుణంగానే వ్యవహరిస్తారు. సంపూర్ణంగా శక్తి ఉత్పన్నమైనట్లయితే, అతని మనసులో ప్రతీకారం కూడా పోతుంది. అయితే నేనేమంటానంటే, మనసులో ప్రతీకారం కొనసాగుతుంటే, వాక్కు ద్వారా కూడా ప్రతీకారం జరుగుతుంది. అరె, శరీరంతో కూడా ప్రతికారం జరుగుతుంది. అలా మూడు రకాల బలహీనతలు ఉత్పన్నమైతే, అక్కడ మూడు రకాల ప్రతిక్రమణలు చెయ్యాలి.

**ప్రశ్నకర్త :** వచ్చిన ఆలోచనకు కూడా ప్రతిక్రమణ చెయ్యాలా?

**దాదాశ్రీ:** ఆలోచనలను పరిశీలించాలి. దానికి ప్రతిక్రమణ ఉండదు. ఎవరి గురించైనా చాల చెడ్డ ఆలోచనలుంటే వాటికి ప్రతిక్రమణ చెయ్యాలి. కాని, అది ఎవరికైనా నష్టం కలిగించేదైతేనే. ఏదో ఆలోచన ఆవు గురించో, గేదె గురించో, అన్ని రకాల ఆలోచనలకు, జ్ఞానాన్ని ఉపయోగించి చూస్తే అవి ఎగిరిపోతాయి. వాటిని చూడాలి అంతే. వాటికి ప్రతిక్రమణ జరగదు. ప్రతిక్రమణైతే మనం వదిలిన బాణం ఎవరికైనా గుచ్చుకుంటే అప్పుడు చెయ్యవలసివుంటుంది.

మీరు సత్సంగానికి వచ్చారు, ఇక్కడ కొందరు నిలబడితే, మీకు మనసులో వీళ్ళంతా ఎందుకు నిల్చున్నారు అని వస్తే? ఈ విధంగా మనసులో భావం చెడిపోయినపుడు, ఆ తప్పుకి వెంటనే ప్రతిక్రమణ చేయవలసివుంటుంది.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ కర్మఫలానికి చెయ్యాలా లేక సూక్ష్మానికా?

**దాదాశ్రీ:** సూక్ష్మానికే జరుగుతుంది.

**ప్రశ్నకర్త :** ఆలోచనకా, లేక భావానికా?

**దాదాశ్రీ:** భావానికి. ఆలోచనకి వెనక భావం ఎలాగూ ఉంటుంది. అతిక్రమణ జరిగితే దానికి ప్రతిక్రమణ తప్పనిసరి. అతిక్రమణ ఏమిటంటే మనసులో చెడు ఆలోచన వచ్చింది. ఈ బెహన్ గురించి చెడు ఆలోచన వచ్చిందంటే, 'ఆలోచన మంచిగా ఉండాలి' అనుకుని దాన్ని మార్చుకోవాలి. మనసులో, ఇతను పనికిరానివాడు అనే ఆలోచన వస్తే, ఆ ఆలోచన ఎందుకు వచ్చింది? మీకు అతని యోగ్యతాయోగ్యతలను చూసే రైట్ (అధికారం) లేదు. అస్పష్టంగా అనాలంటే, 'అందరూ మంచివాళ్ళే, మంచివాళ్ళే' అనుకుంటే కర్మదోషం అంటదు. కానీ, పనికిరానివాడు అనుకుంటే అది అతిక్రమణ అవుతుంది. అందువలన దానికి ప్రతిక్రమణ తప్పక చేయవలసివుంటుంది.

ఇష్టంలేనిదైనా స్వచ్ఛమైన మనసుతో సహించగలుగుతారు. అప్పుడు వీతరాగులౌతారు.

**ప్రశ్నకర్త :** స్వచ్ఛమైన మనసంటే ఏమిటి?

**దాదాశ్రీ:** స్వచ్ఛమైన మనసంటే, ఎదుటి మనిషి గురించి తప్పు ఆలోచన రాకపోవటం, అది! అంటే నిమిత్తుడిని తొలగించకండి. ఎదుటి మనిషి గురించి చెడు ఆలోచన వస్తే, వెంటనే ప్రతిక్రమణ చేసి కడిగివేయండి.

**ప్రశ్నకర్త :** మనసు స్వచ్ఛమవటమంటే అది అంతిమ స్టేజ్ కదా? సంపూర్ణంగా స్వచ్ఛమయంత వరకు ప్రతిక్రమణ చేస్తుండవలసిందే కదా?

**దాదాశ్రీ:** ఔను. అదీ నిజమే. కానీ, కొన్ని విషయాలలో స్వచ్ఛమవటం, కొన్నిటిలో అవకపోవటమనేది స్టెప్పింగ్. ఎక్కడైతే స్వచ్ఛమవలేదో అక్కడ ప్రతిక్రమణ చెయ్యటం అవసరం.

మనం శుద్ధాత్మ బైఖాతాని స్వచ్ఛంగా ఉంచుకోవాలి. కనుక, చందూభాయ్‌తో రాత్రిపూట ఏం చెప్తారంటే, ఏయే దోషాలైతే చూసావో, దానికి సంబంధించిన బైఖాతాని స్వచ్ఛంగా చేసుకో అని. మనసులోని భావాలు చెడుగా ఉన్నాయంటే, ప్రతిక్రమణతో వాటిని స్వచ్ఛంగా చేసుకోవాలి తప్ప వేరే ఉపాయమేమీ లేదు. ఇన్‌కమ్‌టాక్స్ వాళ్ళకి కూడా దోషులుగా కనపడనంతగా ప్రతిక్రమణ చేసిన తర్వాతనే రాత్రి నిద్రపోవాలి. లోకమంతా నిర్దోషులుగా చూసిన తర్వాతనే చందూభాయ్ నిద్రలోకి పోవాలని చెప్పండి.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ ప్రత్యక్షంగా చెయ్యాలి కదా?

**దాదాశ్రీ:** ప్రతిక్రమణ తర్వాత చేసినా పరవాలేదు.

**ప్రశ్నకర్త :** నేను మిమ్మల్ని అవహేళన చేసినట్లయితే, అశాతనా చేస్తే (మనసుని కల్లోలపరిస్తే) మీ సముఖంలో ప్రతిక్రమణ చెయ్యాలి కదా?

**దాదాశ్రీ:** సముఖంలో ప్రతిక్రమణ చేస్తే చాల మంచిది. అది వీలు కాక, ఆ తర్వాత చేసినా అంతే ఫలితం వస్తుంది.

నేను చెప్పేదేమిటంటే, మీకు దాదా గురించి చెడు ఆలోచనలు వస్తుంటాయి కనుక మీరు ఆయనకు ప్రతిక్రమణ చేస్తూవుండండి. ఎందుకంటే పాపం ఆయనదేం దోషం? విరాధక స్వభావం. ఈ కాలంలో మనుషులందరిదీ అదే విరాధక స్వభావం. కలుషిత కాలంలో ఉండేది విరాధక స్వభావమే. ఆరాధక జీవులంతా వెళ్ళిపోయారు. ఇక ఈ మిగిలినవారైనా బాగుపడితే, అలా ఎన్నో జీవాలున్నాయి. వీరిలో ఇప్పటికీ మంచి ఉచ్ఛ స్థితిలో ఉన్న ఆత్మలున్నాయి.

నా గురించి ఏమైనా ఆలోచనలు తప్పుగా వస్తే ప్రతిక్రమణ చెయ్యండి. జ్ఞాని పురుష్ గురించి కూడా మనస్సు చెడుగా ఆలోచించగలదు. మనసు చెయ్యంది ఏముంది? కాలిపోయిన మనసు ఎదుటివారిని కూడా కాల్చేస్తుంది. కాలిన మనసు భగవాన్ మహావీర్‌ని కూడా కాల్చివేస్తుంది.

**ప్రశ్నకర్త :** 'వెళ్ళిపోయినవారు ఏ మంచీ చేయలేరు' కనుక మహావీర్ ఆవర్ణవాదం వాళ్ళ వరకు వెళ్ళగలుగుతుందా?

**దాదాశ్రీ:** లేదు వారు స్వీకరించరు. అందువలన రిటర్న్ విత్ థ్యాంక్స్ డబల్ అయ్యి తిరిగివస్తుంది. అందువలన మీరు మీకోసమే మళ్ళీ మళ్ళీ క్షమాపణ కోరుతూ వుండండి. మీకు ఆ పదం గుర్తుకి రానంత వరకు, మళ్ళీ మళ్ళీ క్షమాపణ కోరుతూవుండండి. మహావీర్ ఆవర్ణవాదం చేసినట్లయితే మళ్ళీ మళ్ళీ క్షమాపణ కోరుతూవుండండి. అప్పుడంతా పోతుంది. ఆయన వరకు తప్పక పోతుంది కాని ఆయన స్వీకరించరు. వదిలిన బాణం తప్పక చేరుతుంది కాని, ఆయన స్వీకరించరు.

## 24. జీవితాంతం మునిగిపోతూవుండేవారిని జ్ఞానం గట్టెక్కిస్తుంది

**ప్రశ్నకర్త :** గుర్తుచేసుకుంటే పూర్వపు దోషాలను చూడగలుగుతామా?

**దాదాశ్రీ:** వాస్తవానికి పూర్వపు దోషాలు జరుగుతున్న వాటి ఉపయోగం ద్వారానే చూడగలుగుతాము, గుర్తు తెచ్చుకుని కాదు. గుర్తు తెచ్చుకోవాలంటే బుర్ర గోక్కోవలసివస్తుంది. ఆవరణ వస్తుంది కనుక గుర్తు తెచ్చుకోవలసివస్తుందికదా? ఎవరితోనైనా గొడవ జరిగితే అందుకు ప్రతిక్రమణ చేస్తే, ఆ వ్యక్తి (చిత్తంలో) మన ముందు హాజరవాల్సిందే కదా. కేవలం అలాంటి ఉపయోగమే పెట్టుకోండి. నా మార్గంలో గుర్తు తెచ్చుకోవటమనేదే ఉండదు. ఒకవేళ చేసినట్లయితే మెమరీ ఆధీనంలో ఉంటాము. మనకి గుర్తుకొచ్చేవన్నీ, మనతో ప్రతిక్రమణ చేయించటానికే వస్తాయి, కడిగివేయటానికి.

'ఈ ప్రపంచంలోని వినాశకరమైన వస్తువేదీ నాకు వద్దు' అని మీరు నిర్ణయం తీసుకున్నారు కదా? అయినా గుర్తుకెందుకు వస్తోంది? అందుకే ప్రతిక్రమణ చెయ్యి. ప్రతిక్రమణ చేసినా కూడా గుర్తుకొస్తుంటే అర్థం చేసుకోండి, ఆ ఆరోపణ ఇంకా మిగిలేవుందని. కాబట్టి మళ్ళీ కూడా ప్రతిక్రమణే చెయ్యాలి.

రాగద్వేషాల కారణంగానే జ్ఞాపకాలు వస్తుంటాయి. జ్ఞాపకమే రాకపోతే చిక్కుకుపోయిన ముడి జ్ఞాపకమే రాదు. మీకు ఫారినర్స్ ఎందుకు గుర్తురారు? చనిపోయినవారు ఎందుకు గుర్తుకి వస్తారు? ఇది ఒక లెక్క. అది రాగద్వేషాల కారణంగా జరుగుతుంది. అందుకు ప్రతిక్రమణ చేస్తే ఆసక్తి పోతుంది. ఇచ్ఛలు కలగటానికి కారణం వాటికి ప్రత్యాఖ్యానం చెయ్యకపోవటం వలనే. ప్రతిక్రమణ చెయ్యకపోవటం వలనే గుర్తుకొస్తుంటాయి.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ వలన యాజమాన్య భావనతో జరుగుతుంది కదా?

**దాదాశ్రీ:** యాజమాన్య భావనకి ప్రత్యాఖ్యానం జరుగుతుంది, దోషాలకు ప్రతిక్రమణ జరుగుతుంది.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ చేసినప్పటికీ మళ్ళీ మళ్ళీ అదే తప్పు గుర్తుకొస్తుందంటే దాని అర్థం ఇప్పటికీ వాటి నుంచి ముక్తులమవలేదని కదా?

**దాదాశ్రీ:** ఉల్లి పాయ పొర ఒకటి ఊడిపోతే, రెండవ పొర దానంతటదే అక్కడ పుడుతుంది. అలాగే ఈ తప్పు అనేది అనేక పొరలతో కూడుకున్నది. అందువలన ఒక ప్రతిక్రమణతో ఒక పొర పోతుంది కనుక అలా వందసార్లు చేస్తే ఆ తప్పు మాసిపోతుంది. కొన్ని దోషాలకు ఐదు ప్రతిక్రమణలు చేస్తే, కొన్నిటికి పది, మరి కొన్నిటికి వంద చెయ్యవలసి వుంటుంది. దానికి ఎన్ని పొరలుంటే అన్ని ప్రతిక్రమణలు ఉంటాయి. చాల కాలం వరకు అది కొనసాగితే దాని అర్థం తప్పు కూడా అంత పెద్దది అని.

**ప్రశ్నకర్త :** జ్ఞాపకం వచ్చినదానికి ప్రతిక్రమణ చేయాలి, దేని కోసం ఇచ్ఛ కలిగిందో దానికి ప్రత్యాఖ్యానం చేయాలి. దీన్ని కాస్త వివరించండి.

**దాదాశ్రీ:** జ్ఞాపకం వచ్చినట్లయితే అర్థం చేసుకోండి, అది అక్కడ ఎక్కువ గాఢంగా ఉందని. అక్కడ ప్రతిక్రమణ చేసినట్లయితే అంతా వదిలిపోతుంది.

**ప్రశ్నకర్త :** అది ఎన్నిసార్లు జ్ఞాపకం వస్తే అన్నిసార్లు చెయ్యాలా?

**దాదాశ్రీ:** ఔను, అన్నిసార్లు చేయాలి. అలా చెయ్యాలనే భావాన్ని పెట్టుకోండి. అదేమిటంటే, గుర్తురావటానికైనా సమయం కావాలి కదా. కనుక, దానికి సమయం దొరికినప్పుడు, రాత్రి పూట ఏది గుర్తుకి రాదు?

**ప్రశ్నకర్త :** అది, అలాంటి సంయోగం వచ్చినపుడు.

**దాదాశ్రీ:** ఔను సంయోగాల కారణంగానే.

**ప్రశ్నకర్త :** ఒకవేళ అలాంటి ఇచ్ఛలే ఉంటే?

**దాదాశ్రీ:** ఇచ్ఛ ఉండటమంటే స్థూల వృత్తులు కలగటం. అంతకు ముందు పెట్టుకున్న భావం తిరిగి కలిగినట్లయితే, అక్కడ ప్రత్యాఖ్యానం చేయాలి.

**ప్రశ్నకర్త :** ఆ సమయంలో, ప్రతిసారీ ఇప్పుడు నాకు ఇది వద్దు అని అనుకోవాలని మీరు చెప్పారు,

**దాదాశ్రీ:** ఇది నాది కాదు. దీన్ని సమర్పిస్తున్నాను. అజ్ఞానం వలన నేను వీటన్నిటినీ పిలిచాను. కానీ ఈ రోజు ఇవి నావి కావు. అందువలన సమర్పిస్తున్నాను. మనోవాక్కాయకర్మలతో సమర్పించుకుంటున్నాను. ఇప్పుడు నాకు ఏమీ వద్దు. ఈ సుఖాన్ని నేను అజ్ఞాన దశలో కోరుకున్నాను. కాని, ఈ రోజు ఈ సుఖం నాది కాదు, కనుక సమర్పించుకుంటున్నాను.

ఈ అక్రమ విజ్ఞాన ఉద్దేశ్యమే పూర్తిగా షూట్ ఆన్ సైట్ ప్రతిక్రమణ. దాని బేస్‌మెంట్ (పునాది) మీదనే ఆధారపడివుంది. తప్పు ఎవరిదీ కాదు. ఎదుటివారికి మీ వలన ఏమైన నష్టం జరిగితే, ద్రవ్యకర్మ-భావకర్మ-నోకర్మ ముక్త శుద్ధాత్మని గుర్తుచేసుకుని ప్రతిక్రమణ చేయాలి.

**ప్రశ్నకర్త :** కాని, ప్రతిసారీ అంత పొడవు చెప్పాలా?

**దాదాశ్రీ:** కాదు. అలా కాదు. షార్ట్‌లో చేసేయండి. ఎదుటివారి శుద్ధాత్మను పిలిచి అతనికి ఫోన్ చేయండి, 'ఈ తప్పు జరిగింది. నన్ను క్షమించు' అని.

రెండవది, కుటుంబ సభ్యుల గురించి కూడా రోజూ ప్రతిక్రమణ చేయండి. మీ మదర్, ఫాదర్, సోదరుడు, సోదరి, అందరికీ. ప్రతిక్రమణను రోజూ చేయాలి.

కుటుంబ సభ్యులందరికీ. ఎందుకంటే వాళ్ళతో చాల చీకణీ ఫైల్ (గాఢమైన ఋణానుబంధం) ఉంటుంది.

ప్రతిక్రమణ చేసినట్లయితే, ఒక గంట సేపు కుటుంబ సభ్యుల కోసం ప్రతిక్రమణ చేసినట్లయితే, మీ కుటుంబంలోని వారినందరినీ గుర్తుచేసుకుని, సన్నిహితుల దగ్గరి నుంచి దూరపు బంధువులు, వాళ్ళ సోదరులు, భార్యలు, పెదనాన, చిన్నానల పిల్లలు, వాళ్ళంతా ఒక ఫ్యామిలీ కదా, రెండు మూడు తరాల వరకు వాళ్ళందరినీ గుర్తుచేసుకుని, ప్రతి ఒక్కరి కోసం ఒక్కో గంటసేపు ప్రతిక్రమణ చేస్తే, లోపల ఉన్న భయంకరమైన పాపాలన్నీ భస్మీభూతమైపోతాయి. మీ పట్ల వారి మనసులో కూడా నిర్మలమౌతుంది. అందుకే మీరు మీ దగ్గరి బంధువులనందరినీ గుర్తు తెచ్చుకుంటూ ప్రతిక్రమణ చేయాలి. రాత్రిపూట నిద్రపట్టని పక్షంలో దీన్ని సెట్ చేస్తే సరిపోతుంది. అలాంటి సెటింగ్ చేయరా? ఇలాంటి ఒక వ్యవస్థ, ఒక ఫిల్మ్ మొదలైనట్లయితే చాల ఆనందంగా ఉంటుంది. ఆ ఆనందం స్థిరంగా ఉంటుంది కదా!

ఎందుకంటే, ప్రతిక్రమణ చేస్తారు కదా, అప్పుడు ఆత్మ ఉపయోగం సంపూర్ణంగా శుద్ధంగా జరుగుతుంది. అంటే మధ్యలో ఎవరి ప్రమేయమూ ఉండదు.

ప్రతిక్రమణ ఎవరు చేస్తారు? చందూభాయ్ చేస్తాడు. ఎవరికి చేస్తాడు? అని అంటే ఈ కుటుంబ సభ్యులందరినీ ఒక్కొక్కరినీ గుర్తుచేసుకుని చేస్తాడు. ఆత్మ సాక్షీభూతంగా ఉంటుంది. అది అలా చూస్తూనే ఉంటుంది. మరి ఎవరిదీ ఏ విధమైన ప్రమేయమూ ఉండదు కనుక శుద్ధ ఉపయోగం జరుగుతుంది.

ప్రతిక్రమణ ఒకసారి చేయించాను. నా సమక్షంలో నేనే స్వయంగా చేయించాను. చాల సంవత్సరాల క్రితం సంగతి చెప్తున్నాను. అది విషయ సంబంధంగా చేయించాను. అప్పుడతను చేస్తూ చేస్తూ ఎంత లోతుగా వెళ్ళాడంటే, తర్వాత ఇంటికి పోయిన తర్వాత కూడా అది ఆగలేదు. నిద్రపోతున్నా ఆగలేదు, తిండి తింటున్న సమయంలోను అగలేదు ఇక నేనే దాన్ని నిలిపివేయవలసివచ్చింది. స్టాప్ చేయవలసివచ్చింది. ఇరుక్కుపోయారు అందరూ కదా! రాత్రింబవళ్ళు నిరంతరం ప్రతిక్రమణ జరుగుతూనేవుంది. ప్రతిక్రమణ పూర్తయిన తర్వాత 'ఇక నిలిపివేయి. రెండు

గంటలయింది' అని అన్నా కూడా ప్రతిక్రమణ నడుస్తూనేవుంది. ఆగిపోమని చెప్పినా అది ఆగలేదు. మెషినరీ మొత్తం నడవటం ప్రారంభించింది కనుక లోపల నడుస్తూనేవుంది.

'చందూభాయ్' తో 'మీరు' ఇంత చెప్తే చాలు, 'ప్రతిక్రమణ చెస్తూవుండు' అని. మీ కుటుంబంలోని వారితో అంతకు ముందు మీకు ఏదో ఒక రకంగా బాధ కలిగివుండవచ్చు. దానికి మీరు ప్రతిక్రమణ చేయాలి. 'సంఖ్యాకంగా, అసంఖ్యాకంగా ఎన్నో జన్మల నుంచి ఉన్న రాగ, ద్వేష, విషయ, కషాయ కారణంగా తప్పులు చేసివుంటే వాటికి క్షమాపణ కోరుతున్నాను. ఈ విధంగా ప్రతి రోజు, ఒక్కో వ్యక్తి గురించి, అలా ప్రతి ఒక్క వ్యక్తి గురించి ప్రతిక్రమణ చేయండి. ఆ తర్వాత మీకు జీవితంలో తారసపడ్డవారు, పొరుగువారి గురించి కూడా అలా చేస్తూవుండాలి. మీరు చేసినట్లయితే మీ భారం తగ్గి తేలికౌతుంది. అదంతా వట్టిగా తేలికైపోదు. ప్రపంచంలో అందరితోను నేను ఈ విధంగా నివారణ చేసాను. ముందు అలా నివారణ చేసాను కనుకనే వదిలించుకోగలిగాను. మీ మనసులో నా గురించి దోషం ఉంటుందో అప్పటి వరకు నాకు మనశ్శాంతి ఉండదు. అంటే, మనం ఈ రకంగా ప్రతిక్రమణ చేస్తేనే, అక్కడ అంతా చెరిగిపోతుంది.

ప్రతిక్రమణ చాల ఎక్కువగా చేయాలి మీరు. మీ సర్కిల్‌లో ఎంతమంది ఉన్నా, యాభై వందమంది ఉన్నా, ఎవరెవరినైతే మీరు బాధించారో, మీకు ఖాళీ సమయం చిక్కినప్పుడు, కూర్చొని, వాళ్ళందరి కోసం ఒక్కో గంటసేపు, ఒక్కొక్కరినీ గుర్తుచేసుకుని ప్రతిక్రమణ చేయాలి. ఎంతమందిని కష్టపెట్టారో, అదంతా కడిగేసుకోవటం అవసరం కదా! అప్పుడే జ్ఞానం ఉదయిస్తుంది.

తర్వాత ఈ జన్మ, పూర్వ జన్మ, పూర్వ సంఖ్యాక, పూర్వ అసంఖ్యాక జన్మలలో, గత అనంత జన్మలలో, దాదా భగవాన్ సాక్షిగా, ఏ ధర్మం, సాధు–ఆచార్యులకు ఏమైనా కష్టాలను నేనుగా కలిగించినా, అశాతనా (విరోధించినా), లేక ఇతరులచేత కలిగించినా, వాటన్నిటికీ నేను క్షమాపణ కోరుకుంటున్నాను. దాదా భగవాన్ సాక్షిగా క్షమాపణ కోరుకుంటున్నాను. నాచేత కించిత్తు కూడా అపరాధం జరగుండా వుండేందుకు నాకు శక్తిని ప్రసాదించండి.' ఇలాగే అన్ని ధర్మాలకూ చేయండి.

అరె, ఆ సమయంలో అజ్ఞానంతో భారీ అహంకారంతో , 'వీళ్ళు ఇలా వాళ్ళు అలా' అంటూ, తిరస్కారం, తిరస్కారం, తిరస్కారమే తిరస్కారం... కొందరిని కీర్తించాను కూడా. ఇటువైపు ఒకే ఒక్క కీర్తించటం, మరో పక్క తిరస్కారం చేస్తూవచ్చాను. ఇక, 1958 లో జ్ఞానం లభించిన తర్వాత 'ఎ.ఎమ్.పటేల్' చెప్పేసాను,'ఈ తిరస్కారాలు ఏవైతే జరిగాయో వాటికి సబ్బు రుద్ది కడిగివేయి' అని. తర్వాత ప్రతి ఒక్కరినీ పేరుపేరునా గర్తు చేసుకుని, మళ్ళీమళ్ళీ కడిగివేయసాగాను. ఇటువైపు పొరుగువారు, అటువైపు పొరుగువారు, ఇటువైపు కుటుంబీకులు, మామ, బాబాయి, అందరి పట్ల జరిగిన తిరస్కారాన్ని కడివేసుకున్నాను.

**ప్రశ్నకర్త :** మనసులో ప్రతిక్రమణ చేసుకున్నారా, ఎదురుగా కాదా?

**దాదాశ్రీ:** నేను అంబాలాల్ పటేల్‌తో ఇలా అన్నాను, 'నువ్వు చేసిన తప్పు పనులన్నీ నాకు కనిపిస్తున్నాయి. ఇప్పుడ ఆ తప్పులన్నిటినీ కడిగివేయి' అని. దానితో అతనేం అనటం మొదలుపెట్టాడు, 'ఎలా కడగాలి?' అని. అప్పుడు నేను వివరించాను, వాళ్ళని గుర్తుచేసుకో. నగీన్ దాస్‌ని తిట్టావు. జీవితాంతం తిడుతూనేవున్నావు. తిరస్కరిస్తూనేవున్నావు. వాటన్నిటినీ పూర్తిగా వివరంగా చెప్పుకుంటూ, 'హే నగీన్‌దాస్ మనోవాక్కాయకర్మల యోగమా, ద్రవ్యకర్మ- భావకర్మ- నోకర్మలకు భిన్నంగా ప్రకటితమైన శుద్ధాత్మా భగవాన్! నగీన్ దాస్ శుద్ధాత్మా భగవాన్! నగీన్‌దాస్‌ని మళ్ళీమళ్ళీ క్షమాపణ కోరుకుంటున్నాను, దాదా భగవాన్ సాక్షిగా క్షమాపణ కోరుకుంటున్నాను. మళ్ళీ అటువంటి తప్పులను చేయను'. అంటే మీరు అలా చేయండి. ఇక ఎదుటివారిలో కలిగే పరివర్తనను చూడవచ్చు. ఆ మనిషి ముఖంలో మార్పు కనిపిస్తుంది. మీరు ప్రతిక్రమణ ఇక్కడ చేస్తే పరివర్తన అక్కడ కలుగుతుంది.

నేను ఎంతో కడిగివేస్తేనే ఖైఖాతాలోని బాకీలన్నీ తీరిపోయాయి. ఎంతకాలంగా కడుగుతూవస్తేనో ఖైఖాతాలోని బాకీలన్నీ తీరిపోయాయి. నేను మీకు దారి చూపించాను. కనుక త్వరగానే అన్నీ వదిలిపోతాయి. నేనైతే ఎంతో కాలంగా కడుగుతూవచ్చాను.

మనమైతే ప్రతిక్రమణ చేస్తుంటేనే బాధ్యతల నుంచి విముక్తులమౌతాము. నన్ను మొదట్లో అందరూ అటాక్ చేసేవారు. కానీ తర్వాత అందరూ అలసిపోయారు. మీ తరఫు నుంచి ప్రతీకారం జరుగుతున్నంత కాలం ఎదుటి మనిషి అలసిపోడు. ఈ జగత్తు ఎవరినీ మోక్షం లోకి పోనివ్వదు. ఎంత తెలివైనదో ఈ జగత్తు! ఇందులో జాగరూకతతో ముందుకెళ్ళాలి, కూడదీసుకుని వెళ్తే మోక్షానికి వెళ్ళగలుగుతాం.

ఈ ప్రతిక్రమణ చేసి చూడు, మీ ఇంట్లో వాళ్ళందరిలోను మార్పు వస్తుంది. అద్భుతమైన మార్పు వస్తుంది! అద్భుతమైన ప్రభావం పడుతుంది!!

అదేమిటంటే, ఎదుటి మనిషి దోషం మీ మనసులో ఉన్నంత కాలం, ప్రశాంతత ఉండదు. ప్రతిక్రమణ చేస్తే అది సమసిపోతుంది. రాగద్వేషాలతో కూడిన ప్రతి *చీకణీ ఫైల్* (గాఢమైన ఋణానుబంధం కలిగిన వ్యక్తి లేక సంయోగం) ని ఉపయోగించి ప్రతిక్రమణ చేసి పరిశుద్ధపరచాలి. రాగానికి చెందిన ఫైలైతే ముఖ్యంగా దానికి ప్రతిక్రమణ చేయాలి.

మీరు పక్క మీద పడుకున్నప్పుడు ఎక్కడెక్కడ రాళ్ళు గుచ్చుకుంటాయో, అక్కడి నుండి వాటిని తొలగించేస్తారా లేదా? ఈ ప్రతిక్రమణ కూడా ఎక్కడెక్కడ గుచ్చుకుంటున్నాయో అక్కడ చెయ్యాలి. మీకు ఎక్కడ గుచ్చుకుంటున్నదో అక్కడి నుండి తీసివేస్తే, ఎక్కడ వాళ్ళకి గుచ్చుకుంటున్నదో అక్కడి నుండి వాళ్ళు తీసేసుకుంటారు. ప్రతివాళ్ళకీ వేరు వేరు ప్రతిక్రమణ ఉంటుంది.

ఏ వ్యక్తి పట్లనైనా అతిక్రమణ జరిగితే, రోజంతా ఆ వ్యక్తి పేరుతో ప్రతిక్రమణ చేయవలసివుంటుంది. అప్పుడే మీరు ముక్తులౌతారు. ఒకవేళ ఇద్దరూ ఎదురెదురుగా ప్రతిక్రమణ చేస్తే ఇంకా త్వరగా ముక్తులౌతారు. ఐదువేల సార్లు ప్రతిక్రమణ చేయండి, ఎదుటి మనిషి కూడా ఐదు వేల సార్లు ప్రతిక్రమణ చేసినట్లయితే త్వరగా ముక్తులౌతారు. ఎదుటి మనిషి ప్రతిక్రమణ చేయనప్పుడు, మీరు ముక్తులవాలనుకుంటే, మీరు పదివేల సార్లు ప్రతిక్రమణ చేయాలి.

**ప్రశ్నకర్త :** అలా ఏమైనా మిగిలిపోతే మనసులో అది మిగిలిపోయిందే అని బాగా అనిపిస్తుంది.

**దాదాశ్రీ:** అలాంటి క్లేశమేమీ పెట్టుకోవద్దు మళ్ళీ. తర్వాత ఒక రోజు కూర్చుని అన్నిటికీ కలిపి ప్రతిక్రమణ చేయండి. ఎవరెవరైతే ఉన్నారో, తెలిసిన వాళ్ళు, ఎవరిపట్ల అతిక్రమణ జరిగిందో వాళ్ళ పేరుతో ఒక గంట సేపు ప్రతిక్రమణ చేసినట్లయితే అన్నీ పోతాయి. కానీ మీరు అలాంటి భారాన్ని పెట్టుకోవద్దు.

ఇది ఒక అపూర్వమైన సంగతి. ఇంతకు ముందు ఎప్పుడూ వినివుండరు, చదివివుండరు, తెలుసుకునివుండరు, ఈ శ్రమంతా అది తెలుసుకోవటం కోసమే.

నా దగ్గర ప్రతిక్రమణ చేయించటానికి కూర్చోబెట్టుకుంటాను. అ తర్వాత ఏమౌతుంది? లోపల రెండు గంటలసేపు ప్రతిక్రమణ చేయిస్తాం కదా, అందులో బాల్యం నుంచి ఆ రోజు వరకు ఏయే తప్పులు చేసారో, వాటన్నిటినీ గుర్తుచేసుకుని, ప్రతిక్రమణ చెయ్యాలి ఎదుటి మనిషి శుద్ధాత్మను చూస్తూ, అని చెప్తాను. ఇక చిన్న ప్రాయం నుంచి, ఎరుక అనేది మొదలైన దగ్గరి నుంచి ప్రతిక్రమణ చేయటం మొదలుపెట్టి ఆ రోజు వరకు ప్రతిక్రమణ చేస్తారు. అలా ప్రతిక్రమణ చేసినప్పుడు ఆ వ్యక్తి చేసిన తప్పులలో పెద్ద పెద్దవన్నీ ముందుకు వచ్చేస్తాయి. మళ్ళీ ప్రతిక్రమణ చేసినప్పుడు మిగతా చిన్న చిన్న తప్పులన్నీ బయటపడతాయి. మళ్ళీ ప్రతిక్రమణ చేసినప్పుడు వాటికంటే చిన్న తప్పులు దృష్టికి వస్తాయి. ఆ విధంగా మొత్తమంతా తుడిచిపెట్టుకునిపోతాయి.

రెండు గంటలలో పూర్వ కాలం నుంచి అంటుకునివున్న దోషాలను కడిగివేసుకోవటం, ఆ తర్వాత అటువంటి తప్పులను మళ్ళీ చేయను అనే నిర్ణయం తీసుకోవటం, ప్రత్యాఖ్యానం జరిగిపోయింది.

మీరు ప్రతిక్రమణ చేయటానికి కూర్చున్నప్పుడు ఒక పక్క అమృత బిందువులు పడుతుంటాయి, తేలికైన అనుభూతి కలుగుతుంటుంది. బాబూ, మీరు ప్రతిక్రమణ చెయ్యగలుగుతున్నారా? అప్పుడు తేలికైన అనుభూతి కలుగుతున్నదా? నీది ప్రతిక్రమణ చేసే పని మొదలైందా? పూర్తి జోరుగా సాగుతోందా? చేసిన తప్పులన్నిటినీ వెతికివెతికీ ప్రతిక్రమణ చేయండి. వెతకటం మొదలుపెట్టినప్పుడు అన్నీ గుర్తుకి రావటం

జరుగుతుంది. ఎనిమిది సంవత్సరాల క్రితం ఎవరైనా కాలితో తన్నావనుకో, అది కూడా కనిపిస్తుంది. మార్గమూ కనిపిస్తుంది, కాలితో కొట్టటమూ కనిపిస్తుంది. అవన్నీ ఎలా గుర్తుకొచ్చాయి? మామూలుగా గుర్తుతెచ్చుకుందామంటే ఏమీ గుర్తుకి రాదు. కాని ప్రతిక్రమణ చెయ్యటం ప్రారంభించగానే వెంటనే లింక్‌లో (క్రమానుసారం) గుర్తుకివస్తాయి. ఒకటి రెండు సార్లు పూర్తి జీవితానికే చేసారు కదా మీరు?

**ప్రశ్నకర్త :** చేసాను.

**దాదాశ్రీ:** ఇక ఇప్పుడు మౌలికమైన తప్పు మీకు అర్థమైతే, ఆనందం కలుగుతుంది. ప్రతిక్రమణతో ఆనందం లభించకపోయినట్లయితే దాని అర్థం, మీకు ప్రతిక్రమణ చేయటం రానట్లే. అతిక్రమణతో దు:ఖం కలుగకపోతే ఆ మనిషి మనిషే కాడు.

**ప్రశ్నకర్త :** మౌలికమైన తప్పు అంటే ఏమిటి దాదాజీ?

**దాదాశ్రీ:** ముందు తప్పులే కనపడవు కదా? ఇప్పుడు కనిపిస్తున్నాయి. అవి స్థూలంగా కనిపిస్తాయి. ఇప్పుడిక ఇంకా ముందు కనిపిస్తాయి.

**ప్రశ్నకర్త :** సూక్ష్మ, సూక్ష్మతరం...

**దాదాశ్రీ:** తప్పులు కనిపిస్తాయి.

జీవితం మొత్తానికి ప్రతిక్రమణ చేసినప్పుడు, అప్పుడు మోక్షంలోనూ ఉండరు, ప్రాపంచికంలోను ఉండరు. ప్రతిక్రమణ సమయంలో మీరు పూర్వపు దోషాల పూర్తి వివరణనిస్తారు. మనసు, చిత్తం, బుద్ధి, అహంకారాల ఫోన్లుగీన్లు అన్నీ మూగబోతాయి. అంత:కరణ మూసుకుపోతుంది. ఆ సమయంలో ప్రజ్ఞ ఒక్కటే పనిచేస్తుంటుంది. ఆత్మ కూడా అందులో ఏమీ చెయ్యదు. తప్పు జరుగుతుంది, అది మూసుకుపోతుంది. తర్వాత మరో లేయర్ (పొర) వస్తుంది. అలా లేయర్ మీద లేయర్ వస్తూవుంటుంది. చివరకు మృత్యు సమయంలో, చివరి గంట సమయంలో వీటన్నిటి పక్కా లెక్కలు బయటకు వస్తాయి.

భూతకాలంలోని తప్పులన్నీ వర్తమానంలో కనిపిస్తే, అది 'జ్ఞానప్రకాశం'. అది మెమొరీ (స్మృతి) కాదు.

**ప్రశ్నకర్త :** ప్రతిక్రమణ వలన ఆత్మ మీద ఎఫెక్ట్ పడుతుందా?

**దాదాశ్రీ:** ఆత్మనైతే ఏ ఎఫెక్ట్ స్పర్శించదు. ఎఫెక్ట్ పడితే దాన్ని సంజ్ఞీ అంటారు. ఆత్మ అనేది ఉంది అన్నది హండ్రెడ్ పర్సెంట్ డిసైడెడే. మెమొరీ ఎక్కడికైతే చేరుకో లేకపోతుందో, అక్కడ ఆత్మ ప్రభావంతోనే జరుగుతుంది. ఆత్మకి అనంతమైన శక్తి ఉంది. దానికున్న ప్రజ్ఞాశక్తి పాతాళాన్ని చీల్చి మరీ చూపిస్తుంది. ఈ ప్రతిక్రమణతో ఎవరికివారికి అంతా తేలికైనట్లుగా, వైరాలు వదిలిపోతున్నట్లుగా తెలుస్తుంది. నియమంతో వదిలేపోతుంది. ప్రతిక్రమణ చెయ్యటానికి, ఆ మనిషి ఎదురుగా లేకపోయినా పరవాలేదు. ఇందులో, ఎదురుగా ఉండి సంతకం పెట్టవలసిన అవసరమేమీ లేదు. కోర్టులలో ప్రత్యక్షంగా వచ్చి సంతకం పెట్టవలసిన అవసరం ఉన్నట్లుగా, అటువంటి అవసరమేమీ లేదు. ఎందుకంటే తప్పు కూడా ఎదురుగా జరగలేదు. ఆ తప్పులు ఆ మనుషులు లేనప్పుడు జరిగాయి. అలా మనుషుల ఎదురుగా జరిగినా, ఎదురుగా సంతకమేమీ పెట్టలేదు. సంతకం లోపల జరిగింది. రాగద్వేషాల సంతకం అది.

ఎప్పుడైనా ఒంటరిగా కూర్చున్నప్పుడు ప్రతిక్రమణ వంటిదేమైనా చేస్తున్నప్పుడు లోపల ఆత్మ అనుభవంలోకి వచ్చి, దాని రుచి తెలిస్తే, దాన్ని అనుభవం అంటారు.

ఇంట్లోవాళ్ళంతా నిర్దోషులుగా కనిపించినప్పుడు మీ ప్రతిక్రమణ సరిగ్గా జరిగిందని అర్థం చేసుకోండి. నిజంగా వాళ్ళు నిర్దోషులే. జగత్తంతా నిర్దోషిగానే ఉంది. మీరు మీ దోషంతో బంధితులయ్యారు కాని, వారి దోషాలతో కాదు. మీ సొంత తప్పుల వలనే బంధం ఏర్పడింది. ఇక అలా అర్థమైనప్పుడు కాస్త మార్గం కనిపిస్తుంది.

**ప్రశ్నకర్త :** జగత్తంతా నిర్దోషి అనే విశ్వాసమైతే నిశ్చయంగా కలిగింది.

**దాదాశ్రీ:** దాన్ని ప్రతీతిలోకి వచ్చింది అని అంటారు. అనుభవంలోకి ఎంత వచ్చింది? ఇది అంత సులభమైనది కాదు. ఇదెలాంటిదంటే, నల్లులు కుట్టటానికి

వచ్చినా, దోమలు కుట్టుటానికి వచ్చినా, పాములు కాటువేయటానికి వచ్చినా, ఆ సమయంలో కూడా అవి నిర్దోషులలాగానే అనిపించాలి. కానీ మీరు ప్రతీతిలో ఉండాలి నిర్దోషిగా భావిస్తూ. మీకు దోషులుగా కనిపిస్తే అది మీ తప్పు. దానికి ప్రతిక్రమణ చేయాలి. నా ప్రతీతిలోను నిర్దోషులే, నా వర్తనంలోను నిర్దోషులే. ఇప్పుడు నీకు ప్రతీతిలో కూడా నిర్దోషులుగా అనిపించటం లేదు, మీకు దోషులలాగానే కనపడుతున్నారు. ఎవరైనా ఏమైనా చేస్తే తర్వాత దానికి ప్రతిక్రమణ చేస్తారు అంటే, మొదట్లో వాళ్ళు దోషులుగా కనిపిస్తారు.

**ప్రశ్నకర్త :** శుద్ధ ఉపయోగం ఉంటే అతిక్రమణ జరుగుతుందా?

**దాదాశ్రీ:** జరగవచ్చు. అతిక్రమణా జరగవచ్చు, ప్రతిక్రమణా జరగవచ్చు.

మీకు ఒకవేళ ఉపయోగం చేయిజారి వ్యతిరేక దిశలో వెళ్తున్నాను అని అనిపిస్తే, అప్పుడు చెయిజారిన ఉపయోగం కోసం ప్రతిక్రమణ చేయవలసివుంటుంది. వ్యతిరేక దిశలో పోవటమంటే, వేస్ట్ ఆఫ్ టైమ్ అండ్ ఎనర్జీ అవుతుంది. అయినా దానికి ప్రతిక్రమణ చేయకపోయినా పరవాలేదు. అందులో ఎక్కువ నష్టం లేదు. ఒక జన్మ ఇంకా మిగిలివుంది కనుక లెట్ గో చేసారు. కానీ ఉపయోగంలో ఎక్కువగా ఉండవలసినవారే ఉపయోగాన్ని వదిలేస్తే, వారు ప్రతిక్రమణ చేయాలి. ప్రతిక్రమణ అంటే వెనక్కి తిరిగిరావటం. ఎప్పుడూ వెనక్కే తిరిగిరాలేదు కదా?

నేను అన్నిచోట్లా విధిని ఏర్పాటు చేయను. ఔరంగాబాద్‌లో మేము ఏర్పాటు చేసిన విధి వలన అనంత జన్మల దోషాలు వదిలి పోతాయి. ఒక గంటసేపు చేసిన ప్రతిక్రమణ విధిలోనైతే అందరి అహంకారాలు భస్మీభూతమైపోతాయి. నేను అక్కడ ఔరంగాబాద్‌లో పన్నెండు నెలలకు ఒకసారి ప్రతిక్రమణ చేయిస్తుంటాను. రెండు మూడు వందల మంది ఏడుస్తూ చేసేవారు, వారి రోగాలన్నీ పోయేవి. ఎందుకంటే భర్త అక్కడ తన భార్య కాళ్ళు పట్టుకుని క్షమాపణ కోరుకునేవాడు. ఎన్ని జన్మల బంధమో, అందుకోసం క్షమాపణ కోరుతారు. ఎంత తేలిగ్గా అవుతుంది అప్పుడు!

అక్కడ ప్రతి సంవత్సరం దాని కోసం నేను చాల పెద్ద విధిని నిర్వహించవలసి వస్తుంది. అందరి మనసులను శుద్ధి చేయటం కోసం, ఆత్మ (వ్యవహార ఆత్మ) ని

శుద్ధి చేసేందుకు, పెద్ద విధి కార్యక్రమం చేసి అప్పుడు వదిలేస్తాం. అప్పుడు అందరి మనసులు ఆ క్షణంలో శుభ్రమైపోతాయి. కంప్లీట్ క్లియర్. ఎవరికీ వాళ్ళకి వాళ్ళకే తెలియదు ఏం రాస్తున్నారో కానీ, అందరూ స్పష్టంగా రాసి తీసుకునివస్తారు. ఇక క్లియర్ అయిపోతుంది. అభేదభావం ఉత్పన్నమైతే ఒక్క నిమిషానికైనా సరే, నాకు సమర్పిస్తారు, 'నేను ఇలా చేసాను సర్' అంటూ. ఇక ఆ అభేదభావం పోతుంది, వాళ్ళ శక్తి పెరుగుతుంది.

ఇక నేను మీ దోషాలను తెలుసుకుంటాను, ఆ దోషాల మీద విధి పెడుతుంటాను. ఈ కలియుగంలో, కలియుగంలో ఏయే తప్పులు జరగవు? ఎవరి తప్పయినా చూడటమే తప్పు. కలియుగంలో ఇతరుల తప్పులెన్నటమే పెద్ద తప్పు. ఎవరిలోను దోషాన్ని చూడవద్దు. గుణాలేమిటి అన్నది చూడవలసిన అవసరం ఉంది. ఏం మిగిలింది అతని దగ్గర? ఎంత మిగిలింది అన్నది చూసుకోవటం అవసరం. ఈ కాలంలో పెట్టుబడి కోసమే మిగలలేదు కదా! ఎవరి దగ్గరైనా పెట్టుబడి కోసం మిగిలితే, వాళ్ళే కదా ముందుండే మహాత్ములు!

నాకు తోడుగా ఉన్నవారు, అంతకు ముందు ఉన్నవారు, ఈ రోజూ ఉన్నవారు నాకు ధర్మబంధువులు అనబడతారు. తన సొంత ధర్మబంధువులతోనే జన్మజన్మల వైర బంధం కలుగుతుంటుంది. ఎవరితోనైనా వైరబంధం ఏర్పడితే ఎదురెదురుగా కూర్చుని ప్రతిక్రమణ చేస్తే లెక్క అంతా తేలిపోతుంది. ఏ వ్యక్తితోనూ ఎదురెదురుగా కూర్చుని ప్రతిక్రమణ చేయటం మర్చిపోవద్దు. చాలవరకు సహాధ్యాయులతోనే వైరం ఏర్పడుతుంది. వారితో ప్రత్యక్ష ప్రతిక్రమణ చేస్తే అది వదిలిపోతుంది. ఔరంగాబాద్‌లో చేయించిన ప్రతిక్రమణ వంటిది వర్ల్డ్‌లో ఎక్కడా జరిగివుండకపోవచ్చు.

**ప్రశ్నకర్త :** అక్కడ అందరూ రోదించారు కదా, పెద్ద పెద్ద సేఠ్‌లు కూడా ఏడ్చారు.

**దాదాశ్రీ:** ఔను. ఔరంగాబాద్‌లో జరిగింది చూడు అందరూ ఎంతగా విలపించారో! అటువంటి ప్రతిక్రమణ జీవితం మొత్తంలో ఒకసారి చేస్తే అది ఎక్కువే.

**ప్రశ్నకర్త :** పెద్దపెద్దవాళ్ళకి ఏడవటానికి జాగా ఎక్కడుంటుంది? అటువంటి చోటే ఉండదు కదా.

**దాదాశ్రీ:** ఔను నిజమే. అక్కడ బాగా ఏడ్చారు అందరూ.

**ప్రశ్నకర్త :** నేను మొదటిసారి చూసాను, సమాజంలో ప్రతిష్ఠాత్మకమైన స్థితిలో ఉన్నవాళ్ళంతా అక్కడ బహిరంగంగా ఏడ్చారు.

**దాదాశ్రీ:** బహిరంగంగా ఏడవసాగారు, భార్య కాళ్ళమీద పడి క్షమాపణ కోరుకున్నారు. ఔరంగాబాదుకి వచ్చివుంటారు మీరు. అలా మరెక్కడైనా జరగటం చూసారా?

**ప్రశ్నకర్త :** ఔను. అటువంటి దృశ్యాన్ని మరెక్కడా చూడలేదు.

**దాదాశ్రీ:** అలా జరగనే జరగదు కదా. ఇటువంటి అక్రమ విజ్ఞానం ఉండదు, అటువంటి ప్రతిక్రమణ జరగదు, అలా ఏమీ జరగదు.

**ప్రశ్నకర్త :** అటువంటి దాదాజీ కూడా ఉండరు.

**దాదాశ్రీ:** ఔను. అటువంటి దాదాజీ కూడా ఉండరు.

అటువంటి ఆలోచన చేసుకునివుండరు ఎవరూ. మోక్షమార్గంలో అడ్డుకునేది అదే. తప్పు జరిగింది సరే. సరైన ఆలోచన జరిగితే పరవాలేదు. అటువంటి ఆలోచనను ఒక గొప్ప వ్యక్తి ముందు చేయాలి. జీవితంలో ఎప్పుడైన నీ సొంత తప్పులను ఆలోచనాత్మకంగా చూసావా? ఎవరి దగ్గరైనా ఆలోచన చేసుకుంటావా? ఆలోచన చేసుకోక వేరే దారే లేదు. నీ ఆలోచన నీవు చేసుకోకపోతే దాన్ని ఎవరైనా ఎలా శుభ్రం చేయగలరు? జ్ఞాని పురుష్ తాను అనుకున్న విధంగా చేయగలడు. ఎందుకంటే వాళ్ళు కర్త కాదు కనుక! కర్తలైనట్లయితే వాళ్ళకీ కర్మబంధం ఏర్పడుతుంది. కానీ కర్తలు కారు కనుక, కోరుకున్నట్లుగా చేస్తారు.

కనుక, మీ గురు సమక్షంలో ఆలోచన చేసుకోవాలి. కాని ఆఖరి గురువు 'దాదా భగవాన్' అంటారు. నేను మీకో దారి చూపించాను. ఇక ఆఖరి గురువు

చూపించాడు. ఆయన మీకు సమాధానాలను ఇస్తుంటారు కనుకనే ఆయన 'దాదా భగవాన్'. ఆయన మీకు ప్రత్యక్షమవనంత వరకు, 'ఈ దాదా భగవాన్' ని భజించాలి. ఆయన ప్రత్యక్షమైన తర్వాత తనంతట తానుగానే ఆ మెషీన్ వచ్చి పనిచేయటం ప్రారంభమౌతుంది. ఇక అప్పుడు తనకు తానుగా 'దాదా భగవాన్' అయిపోతారు.

జ్ఞానీ పురుష్ దగ్గర మీ తప్పులను దాచిపెట్టినట్లయితే అంతా పోతుంది. గుట్టు అంతా విప్పటం కోసమే ప్రతిక్రమణ చేస్తారు. ఆ వ్యక్తి అన్నీ మోసుకునివచ్చాడు కదా! కానీ జ్ఞాని సమక్షంలో అదంతా బహిర్గతం చేసాడు. అక్కడ ఎవరైనా మూసిపెట్టుకుంటే ఏమౌతుంది? తప్పుని కప్పి పెడితే అది డబల్ అవుతుంది.

భార్యతో ఎంత సన్నిహిత సంబంధముంటుందో, ప్రతిక్రమణ కూడా అంత ఉండాలి. భార్యని ఎలా మర్చిపోలేరో, ప్రతిక్రమణ చెయ్యటాన్ని కూడా అలాగే మర్చిపోగూడదు. రోజంతా క్షమాపణ కోరుతూనేవుండాలి. క్షమాపణ కోరే అలవాటవాలి. కానీ ఏమిటంటే, ఇతరుల దోషాలను చూసే దృష్టే అలవాటయింది.

ఎవరి విషయంలోనైతే విశేషమైన అతిక్రమణ జరిగిందో, ఆ వ్యక్తి పట్ల ప్రతిక్రమణా యజ్ఞం ఆరంభమవాలి. అతిక్రమణ చాలా జరిగింది. ప్రతిక్రమణ చెయ్యనేలేదు. దానివలనే ఇదంతా.

ప్రతిక్రమణ మన సూక్ష్మాతిసూక్ష్మమైన పరిశోధన. ఈ పరిశోధనను అర్థం చేసుకుంటే, ఎవరితోనూ ఎటువంటి జగడాలూ ఉండవు.

**ప్రశ్నకర్త :** తప్పుల లిస్టయితే చాల పెద్దది

**దాదాశ్రీ:** అది పెద్దదైతే ఇలా చెయ్యి. ఒక వ్యక్తి పట్ల వంద రకాలు తప్పులు జరిగాయనుకో, అన్నిటికీ కలిపి, ఈ అన్ని తప్పులకూ మిమ్మల్ని క్షమాపణ కోరుతున్నాను అని ప్రతిక్రమణ చెయ్యి.

**ప్రశ్నకర్త :** ఇక ఈ జీవన నాటకం త్వరగా పూర్తయితే మంచిది.

**దాదాశ్రీ:** అలా ఎందుకు అంటున్నారు?

**ప్రశ్నకర్త :** మీరు ఇరవై రోజులు ఇక్కడున్నారు కానీ ఒక్క చోటికీ రాలేకపోయాను.

**దాదాశ్రీ:** అందుకని దేహాన్ని చాలించాలా ఏమిటి?

ఈ దేహంతోనే 'దాదా భగవాన్' ని గుర్తించారు. ఈ దేహానికి ఎంత ఋణపడివుంటారంటే, దీనికి ఎటువంటి వైద్య చికిత్స చేయించవలసివచ్చినా చేయించండి. ఈ దేహం తోనే 'దాదా భగవాన్' ని గుర్తించారు. అనంతమైన దేహాలను పోగొట్టుకున్నారు పూర్తిగా, వ్యర్థం చేసుకున్నారు. ఈ దేహం ద్వారా గుర్తించారు. కాబట్టి ఈ దేహం మీకు మిత్రుడితో సమానం. ఇది మీకు సెకండ్ మిత్రుడు, అర్థమైందా? ఇప్పుడు ఈ దేహాన్ని జాగ్రత్తగా చూసుకోండి. ఈ రోజు ప్రతిక్రమణ చెయ్యండి, 'దేహం త్వరగా సమాప్తమవాలని అన్నాను, అందుకు నేను క్షమాపణ కోరుతున్నాను' అని.

## 25. ప్రతిక్రమణ సైద్ధాంతిక అవగాహన

**ప్రశ్నకర్త :** తన్మయాకారులమైపోతాము కనుక జాగృతితో పూర్తిగా తొలగి పోవటం లేదు. తన్మయాకారులమైన తర్వాత తెలిసినట్లయితే అప్పుడు ప్రతిక్రమణ చేసి దాన్ని తొలగించుకునేందుకు ఏమైనా మార్గం ఉందా?

**దాదాశ్రీ:** ప్రతిక్రమణతో తేలికైపోతుంది. మరోసారి వచ్చినప్పుడు తేలికై వస్తారు. లేదంటే మరోసారి ఎక్కడి భారం అక్కడే ఉండిపోయి వస్తారు. తిరిగి దులుపుతుంది లోపల ఛార్జ్ అవకుండానే. అందువలన ప్రతిక్రమణతో తేలిక చేసుకుంటూ తొలగించు కోవటం జరుగుతుంది.

**ప్రశ్నకర్త :** అతిక్రమణ న్యూట్రల్ అని మీరు చెప్తుంటారు కదా మరి, ప్రతిక్రమణ చెయ్యటానికి ఏం మిగిలింది ఇక?

**దాదాశ్రీ:** అతిక్రమణ న్యూట్రలే. కానీ, అందులో తన్మయాకారం చెందుతావు కదా, అందుకే బీజం పడుతుంది. ఒకవేళ అతిక్రమణలో తన్మయాకారం చెందకపోతే

బీజం పడదు. అతిక్రమణ ఏమీ చెయ్యలేదు. ప్రతిక్రమణతో తన్మయాకారులం అవము. కానీ చేస్తాము. చందూభాయ్ తన్మయాకారుడైతే అతను నీకు తెలుసు, అవకపోయినా నీకు తెలుసు. మీరు ఎప్పుడూ తన్మయాకారులవరు. మనసు-బుద్ధి-చిత్తం మరియు అహంకారం, తన్మయాకారం చెందుతాయి, మీరు వాటి ఎరుకలో ఉంటారు.

**ప్రశ్నకర్త :** చందూభాయ్ తన్మయాకారుడైనపుడు చందూభాయ్‌నే ప్రతిక్రమణ చేయమని చెప్పాలి కదా?

**దాదాశ్రీ:** ఔను. చందూభాయ్‌కే చెప్పాలి.

**ప్రశ్నకర్త :** కలలో ప్రతిక్రమణ జరుగుతుందా?

**దాదాశ్రీ:** ఆ. చాలా బాగా జరుగుతుంది. కలలో జరిగే ప్రతిక్రమణ, ఇప్పుడు జరుగుతుందే, దానికంటే మంచిది. ఇప్పుడు మీరు వేగంగా చేసేస్తారు. కలలో జరిగే పని అంతా పద్ధతి ప్రకారం జరుగుతుంది. కలలో కనిపించే 'దాదా' మీరు ఎప్పుడూ చూడని దాదా. అటువంటి 'దాదా' కనిపిస్తారు. జాగృతిలో అలాంటి దాదా కనిపించరు. కలలో చాల బాగా కనిపిస్తారు. ఎందుకంటే స్వప్నావస్థ చాల సహజమైన అవస్థ, జాగృతి అసహజమైన అవస్థ.

క్రమిక మార్గంలో ఆత్మప్రాప్తి జరిగిన తర్వాత ప్రతిక్రమణ చేసే అవసరం పడదు. ప్రతిక్రమణను పాయిజన్ అనుకుంటారు. ఇక్కడ కూడా ప్రతిక్రమణ లేదు. ప్రతిక్రమణను 'చందూభాయ్' తో చేయిస్తాము. ఎందుకంటే ఇది, అక్రమము. ఇక్కడంతా సరుకు నిండివుంది.

మనం ఎదుటివారి ఏ ఆత్మ గురించి మాట్లాడుతాం? ప్రతిక్రమణ ఎవరితో చేయిస్తాం? ఇది తెలుసా మీకు? ప్రతిష్ఠత ఆత్మతో చేయించం. మనం దాని మూల శుద్ధాత్మతో చేయిస్తాం. శుద్ధాత్మ సమక్షంలో దానితో జరిగింది, దానికోసం మనం ప్రతిక్రమణ చేస్తాం. ఆ శుద్ధాత్మని మనం క్షమాపణ కోరుతాం. కానీ దాని ప్రతిష్ఠిత ఆత్మతో మనకేం పనిలేదు.

ప్రతిక్రమణ కూడా అహంకారే చెయ్యాలి కాని, హెచ్చరిక ఎవరికి? ప్రజ్ఞకి. ప్రజ్ఞ అంటుంది, 'అతిక్రమణ ఎందుకు చేసావు? అందుకు ప్రతిక్రమణ చెయ్యి' అని.

సూక్ష్మాతిసూక్ష్మమైన తప్పు కూడా మన దృష్టిని దాటి పోదు. సూక్ష్మాతిసూక్ష్మం, అతి, అతి సూక్ష్మమైన దోషమైనా మనకి వెంటనే తెలిసిపోతుంది. నా వలన తప్పు జరిగిందే అని మీలో ఎవరికీ తెలియదు. ఎందుకంటే దోషం స్థూలం కాదు కనుక.

**ప్రశ్నకర్త :** మీకు మా దోషాలు కూడా కనిపిస్తాయా?

**దాదాశ్రీ:** దోషాలన్నీ కనిపిస్తాయి. కానీ నా దృష్టి దోషం వైపు మరలదు. నాకు వెంటనే అది అర్థమైపోతుంది. కానీ నా దృష్టంతా మీ శుద్ధాత్మ మీదనే ఉంటుంది. మీ కర్మోదయం మీదకు నా దృష్టి పోదు. నాకు అర్థమైపోతాయి, అందరి దోషాలు నాకు అర్థమైపోతాయి. దోషాలు కనిపిస్తాయి కానీ లోపల నాకు వాటి ప్రభావం పడదు.

నా దగ్గరకి వచ్చినవారిలో ఎందరు శిక్షార్హులైనా, వారందరికీ క్షమ లభిస్తుంది. ఆ క్షమ కూడా సహజంగా జరిగిపోతుంది. ఎదుటివారు అందుకు క్షమాపణ కోరే అవసరం పడదు. సహజ క్షమాపణ జరిగే చోట మనుషులు స్వచ్ఛంగా తయారౌతారు. ఎక్కడైతే, 'అయ్యా నన్ను క్షమించండి' అని అనాల్సివుంటుందో, అక్కడ మలినమౌతారు. సహజమైన క్షమ లభించిన చోట, చాల స్వచ్ఛంగా తయారౌతారు.

సాహజికతలో ఉన్నంత వరకు, నాకు ప్రతిక్రమణ జరగదు. సాహజికతలో మీకు కూడా ప్రతిక్రమణ చెయ్యవలసిన అవసరం ఉండదు. సాహజికతలో తేడా వస్తే ప్రతిక్రమణ చేయవలసివుంటుంది. మీరు నన్ను ఎప్పుడు చూసినా, సాహజికతలోనే చూస్తారు. నన్ను ఎప్పుడు చూసినా నేను అదే స్వభావంలో కనపడుతాను. నా సాహజికతలో తేడా రాదు.

నేను మీకు పంచ ఆజ్ఞలనిస్తాను. ఎందుకంటే జ్ఞానం ఇచ్చాను కాని దాన్ని మీరు పోగొట్టుకుంటారు. కనుక, ఈ పంచ ఆజ్ఞలకు బద్ధులైవుంటే, మోక్షానికి వెళ్తారు. ఇక ఆరవది ఏమిటి? అది, అతిక్రమణ ఎక్కడ జరుగుతుందో అక్కడ ప్రతికమణ చెయ్యాలి అన్నది. ఆజ్ఞాపాలనను మర్చిపోతే ప్రతిక్రమణ చెయ్యండి. మర్చిపోవటం జరుగుతుంటుంది, మనుషులం కదా! కానీ మర్చిపోయిన దానికి ప్రతిక్రమణ చేయండి, 'హే దాదా భగవాన్! ఈ రెండు గంటలు మర్చిపోయాను. మీ ఆజ్ఞలను మర్చిపోయాను. కానీ నేను మీ ఆజ్ఞా పాలన చెయ్యాలి. నన్ను క్షమించండి!' అని. ఇక పాతదంతా పాస్. పూర్తిగా నూటికి నూరు మార్కులు.

ఇది 'అక్రమ విజ్ఞానం'. విజ్ఞానం అంటే వెంటనే ఫలితాన్నిచ్చేది. కర్తృత్వం లేనిచోట అది 'విజ్ఞానం', కర్తృత్వం ఉన్నచోట అది 'జ్ఞానం'!

ఆలోచనాపరుడు ఎవరైతే ఉంటాడో అతనికి అనిపిస్తుంది కదా, నేను ఏమీ చెయ్యలేదు అని, అయినా ఏమిటిది? ఇది అక్రమ విజ్ఞాన అర్పణ. 'అక్రమం' క్రమం-గ్రిమం ఏమీ కాదు.

**-జై సచ్చిదానంద**

# నవకలమ్

(తొమ్మిది ప్రగాఢ అంతరంగ భావనలు)

1. ప్రియాతి ప్రియమైన దాదా భగవాన్ ! దేహధారియైన ఏ జీవాత్మయొక్క అహంకారము కించిత్ మాత్రము కూడా

గాయపడుటకు నేను కర్తను, కారయితను, ప్రేరకుడను, అనుమోదకుడను కాకుండునట్లు నాకు పరమ శక్తిని ప్రసాదించు.

ఏ దేహదారి జీవాత్మ యొక్క అహంకారమును ఏ మాత్రమూ గాయపరచకుండు నట్టి సాత్విక వాణి, వర్తన, విచారము కల్గియుండునట్లు నాకు ఆనంతమైన అంతరంగిక శక్తిని అనుగ్రహించు.

2. ప్రియాతి ప్రియమైన దాదాభగవాన& ! ఎవరి ధర్మ ప్రమాణములు కించిత్ మాత్రము కూడా కించపడుటకు నేను కర్తను, కారయితను, ప్రేరకుడను, అనుమోదకుడను కాకుండునట్లు నాకు పరమశక్తిని ప్రసాదించు.

ఎవరి ధర్మము యొక్క ప్రమాణమును అణుమాత్రమైన కించపరచ కుండుటకు తగిన, అందరికి ఆమోదయోగ్యమైన సాత్త్విక వాణి, వర్తన, భావన కల్గి యుండునట్లు నాకు అనంతమైన అంతశక్తిని ప్రసాదించు.

3. ప్రియాతి ప్రియమైన దాదా భగవాన్ ! ఉపదేశకులైన ఏ దేహధారి సన్యాసిని గాని, సన్యాసినిని గాని లేక ఆచార్యుని గాని విమర్శించకుండనట్లు, వారికి అపరాధము చేయకుండనట్లు, వారి పట్ల ఆవినయముగా ప్రవర్తించకుండునట్లు నాకు పరమశక్తిని అనుగ్రహించు.

4. ప్రియాతి ప్రియమైన దాదా భగవాన్ ! ఏ దేహదారి జీవాత్మపట్లకూడా నేను ద్వేషము, తిరస్కారము కలిగియుండకుండునట్లు; ఇతరులు అట్లు ద్వేషించుటకు, తిరస్కరించుటకు నేను కారణము కాకుండునట్లు; ద్వేషించుటను, తిరస్కరించుటను నేను ఆమోదించకుండునట్లు నాకు ఆనంతమైన శక్తిని అనుగ్రహించు.

5. ప్రియాతి ప్రియమైన దాదాభగవాన్ ! నీ దేహధారి జీవాత్మ విషయంలో కూడా ఎప్పుడు గాని పరుషవాక్యాలను, హృదయాన్ని గాయపరిచే మాటలను నేను పలుకకుండునట్లు, ఎవరైన అట్లు పలుకుటకు నేను

కారణము కాకుండునట్లు, ఎవరుగాని అట్లు పలుకుటను నేను ఆమోదించకుండునట్లు నాకు పరమశక్తిని ప్రసాదించు.

ఎవరైనా పరుషవాక్యాలను గాయపరిచే విధంగా పలికినప్పటికీ నేను మృదుభాషను, సరళమైన భాషను పలుకుటకు నాకు శక్తినిమ్ము.

6. ప్రియాతి ప్రియమైన దాదాభగవాన్ ! స్త్రీ, పురుషుడు, నపుంసకుడు ఏ లింగధారియైనప్పటికి, ఏ దేహధారి జీవాత్మపట్ల కూడా నాకు కించిత్ మాత్రమైన విషయవికార సంబంధమైన దోషములు, వాంఛలు, చేష్టలు, విచారములు కలుగకుండునట్లు; ఇతరులకు అవి కల్గుటకు నేను కారణము కాకుండునట్లు, ఎవరుగాని వాటిని కలిగియుండుటను నేను ఆమోదించకుండునట్లు నాకు పరమశక్తిని అనుగ్రహించు.

నిరంతరము నిర్వికారిగా ఉండుటకు నాకు ఆనంతమైన శక్తినిమ్ము.

7. ప్రియాతి ప్రియమైన దాదా భగవాన్ ! ఆహార విషయంలో నాకు జిహ్వాచాపల్యము లేకుండునట్లు శక్తినిమ్ము. సాత్వికమైన సమతులాహారము తీసికొనుటకు నాకు పరమశక్తినిమ్ము.

8. ప్రియాతి ప్రియమైన దాదా భగవాన్ ! ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని, జీవించి ఉన్న లేక మృతుడైన ఏ దేహధారి జీవాత్మనుగాని నేను విమర్శించకుండునట్లు, వారి పట్ల అపరాధము చేయకుండుటకు, అవినయముగా ప్రవర్తించకుండునట్లు, ఇంకొకరు ఆవిధముగా ప్రవర్తించుటకు నేను కారణము కాకుండునట్లు, వారిని నేను ఆమోదించకుండునట్లు నాకు పరమశక్తినిమ్ము.

9. ప్రియాతి ప్రియమైన దాదా భగవాన్ ! జగత్ కళ్యాణ్ కార్యములో సాధనముగ మారుటకు నాకు పరమశక్తినిమ్ము, శక్తినిమ్ము, శక్తినిమ్ము.

(దాదా భగవాన& జీవులందరిలో విరాజమానుడైన పరమాత్మ, పై విధంగా భగవంతుని అర్థించాలి. ఇది ప్రతి దినముయాంత్రికంగా చదువుటకు కాదు, హృదయంలో నిలుపుకోవాలి. దైనందిన జీవితంలో వీటిని అమలుపరచాలన్న దృఢ నిశ్చయంకలిగి దీనిని ప్రతిరోజూ చదవాలి. ఈ అమూల్య నవరత్నాలలో సమస్త శాస్త్రాల సారము ఇమిడి ఉన్నది.)

# తెలుగులో దాదా భగవాన్ పుస్తకాలు

| | |
|---|---|
| 1. | అన్ని చోట్లా సర్దుబాటు |
| 2. | విభేదాలను తొలగించడానికి |
| 3. | ఎలాగైనా జస్టిస్ జరిగింది |
| 4. | బాధితుడు తప్పిదము |
| 5. | క్రోధం |
| 6. | చింత |
| 7. | నేను ఎవరు? |
| 8. | భావనతో మెరుగుపడతాయి జన్మ-జన్మలు |
| 9. | మృత్యు సమయం దానికి ముందు, దాని తర్వాత... |
| 10. | ఆత్మ సాక్షాత్కారం |
| 11. | మానవ ధర్మం |
| 12. | సేవ, పరోపకారం |
| 13. | ప్రతిక్రమణ |
| 14. | భార్యాభర్తల దివ్య వ్యవహారం |
| 15. | అంతఃకరణ స్వరూపం |


❖ తెలుగులో మరిన్ని పుస్తకాలు జోడించబడుతున్నాయి మరియు త్వరలో అందుబాటులోకి వస్తాయి.

❖ Dada Bhagwan books are available in different languages: Gujarati, Hindi, English, Marathi, Telugu, Kannada, Oriya, Malayalam, Bengali, Punjabi, Assamese, Tamil, German, Spanish, Russian, etc.

❖ 'Dadavani' Magazine is published every month in three languages: Gujarati, Hindi & English.

❖ All Dada Bhagwan books and magazines are also available on online book store : https://store.dadabhagwan.org

# దాదా భగవాన్ ఫౌండేషన్ తెలుగు యూట్యూబ్ ఛానల్




❖ ఇది అడాలజ్ దాదా భగవాన్ ఫౌండేషన్ యొక్క అధికారిక తెలుగు యూట్యూబ్ ఛానెల్.

❖ దిగువ లింక్ నుండి తెలుగు భాషలో సత్సంగ వీడియోలను చూడండి.

**'Dada Bhagwan Foundation Telugu' Channel:**

https://dbf.adalaj.org/yttelugu

*Open Link OR*

*Scan QR*

YouTube

---

*Dada Bhagwan Foundation Youtube video channels are available in other regional languages: Gujarati, Hindi, Marathi, Bengali, Tamil, Telugu, Kannada, Malayalam, Spanish, Portuguese, etc.*

# Persons to Contact

## Dada Bhagwan Foundation

**Adalaj** : **Trimandir**, Simandhar City, Ahmedabad-Kalol Highway
P/O: Adalaj, Dist. Gandhinagar - 382421, Gujarat, India.
Tel: +91-9328661166 / 9328661177
E-mail : info@dadabhagwan.org

**Mumbai** : **Trimandir**, Rushivan, Kajupada, Borivali (E)
Tel: +91-9323528901

| | | | |
|---|---|---|---|
| **Kolkata:** | 9830093230 | **Delhi:** | 9810098564 |
| **Jaipur:** | 9351408285 | **Chennai:** | 7200740000 |
| **Bhopal:** | 9425024405 | **Patna:** | 7352723132 |
| **Indore:** | 9039936173 | **Amravati:** | 9422915064 |
| **Raipur:** | 9329644433 | **Bangalore:** | 9590979099 |
| **Chandigarh:** | 9780732237 | **Hyderabad:** | 9885058771 |
| **Kanpur:** | 9452525981 | **Pune:** | 9422660497 |
| **Bhubaneswar:** | 8763073111 | **Jalandhar**: | 9814063043 |
| **Varanasi:** | 9795228541 | **Sangli:** | 9423870798 |

| | |
|---|---|
| **USA: Dada Bhagwan Vignan Institute**<br>Tel: + 1-877-505-DADA (3232)<br>Email: info@us.dadabhagwan.org | **U.K: Dada Darshan (UK)**<br>Tel: +44 330-111-DADA (3232)<br>Email: info@uk.dadabhagwan.org |
| **Germany** : +49 700 32327474<br>**UAE** : +97 1557316937<br>**Kenya** : +25 4722722063<br>**Dubai** : +971 501364530 | **Australia** : +61 421127947<br>**Singapore** : +65 81129229<br>**New Zealand** : +64 210376434 |

Website : www.dadabhagwan.org

## ప్రతిక్రమణ చేసే విధానం

ప్రత్యక్ష దాదా భగవాన్ సాక్షిగా దేహధారి * మనోవాక్కాయకర్మల యోగం, భావ కర్మ, ద్రవ్య కర్మ, నోకర్మ నుండి భిన్నంగా ఉన్న ఓ శుద్ధాత్మ భగవాన్, మీ సాక్షిగా ఈ రోజు వరకు ఏయే ** తప్పులు జరిగాయో, వాటికి క్షమాపణ కోరుకుంటున్నాను. హృదయపూర్వకంగా పశ్చాత్తాప పడుతున్నాను. ఆలోచన, ప్రతిక్రమణ, ప్రత్యాఖ్యానం చేస్తున్నాను. మరోసారి అటువంటి తప్పులను చేయనని ధృఢ నిశ్చయం చేసుకుంటున్నాను. నన్ను క్షమించండి, క్షమించండి, క్షమించండి.

హే దాదా భగవాన్, నేను ఎటువంటి తప్పిదాలను చేయకుండా ఉండేటట్టుగా నాకు పరమ శక్తినివ్వండి, శక్తినివ్వండి, శక్తినివ్వండి.

*ఎవరి పట్లయితే తప్పు చేయటం జరిగిందో ఆ వ్యక్తి పేరును చెప్పుకోండి.

**ఏయే తప్పులు జరిగాయో, ఆ తప్పులన్నిటినీ మనసులోకి తెచ్చుకోండి.

[మీరు శుద్ధాత్మ, ఎవరైతే తప్పు చేసారో, వారితో ప్రతిక్రమణ చేయించండి.
చందూభాయ్‌తో అయా తప్పులకు ప్రతిక్రమణ చేయించండి.
(గమనిక- చందూభాయ్ జాగాలో మీరు అని అనుకోండి)]

-దాదాశ్రీ

dadabhagwan.org

9 789391 375966

Printed in India

Price ₹80